Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

21-3-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 50 పేజీలు: 10+4 వెల: 6.50


# అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా

## కోడ్ కారణంగా కొత్త ప్రాజెక్టులు, వాగ్దానాలు, శంకుస్థాపనలపై నిషేధం

## టీజర్లలో ఎన్నికల గుర్తు ప్రచారానికి ఓకే, అనుమతి తప్పనిసరి

## 46 మంది గ్రామ వలంటీర్లు, ఒప్పంద ఉద్యోగుల తొలగింపు


## రాష్ట్రమంతా 144 సెక్షన్ అమలు: సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



బుధవారం అధికారులతో జరిపిన సమావేశంలో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మార్చి20, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా చేసే ఎటువంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించ కూడదని అన్ని జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్లను ఎపి ఇసి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి మద్యం,ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాపై చెక్‌పోస్టులు ఉన్న చోట వెబ్ క్యాస్టింగ్ ద్వారా పటిష్ట నిఘా పెట్టాలని సూచించారు. ఉద్యోగులు, ఓటర్లుకు బహుమతులు పంచకుండా నియంత్రించాలన్నారు. గ్రామ వాలంటీర్లు ఎన్నికల ప్రచారం, ఓటరు ప్రభావితం అంశాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేసారు. ప్రధాన మంత్రి భద్రతాంశం మా పరిధిలోని కాదు, కేంద్ర హోంశాఖకు ఈ విషయమై వచ్చిన ఫిర్యాదు పంపామన్నారు. పవన్ కల్యాణ్ సినిమా టీజరులో ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చునన్నారు. అయితే ఈ అంశంలో ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ లేకుండా టీజర్లులు, సినిమాల్లో ప్రచారంపై చర్యలుంటాయని స్పష్టం చేసారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన క్రమంలో బుధవారం ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా కీలక సమీక్షను అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులతో సమీక్షించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిలతో కలిసి ఆయన కీలకంగా సైబర్ సెక్యూటిరిటీ, ఐటి,స్వీప్, శాంతి భద్రతలు, సెక్యూరిటి, కమ్యూనికేషన్ ప్లాన్, కంప్లెయింట్ రిడ్రసల్, ఓటరు హెల్ప్‌లైన్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీకి లేదా అభ్యర్ధికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేసినా, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతి పొందటం ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించటమేనన్నారు. అటువంటి ఉద్యోగులపై ఐపీసీ సెక్షన్ 171,123,129 ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని 134,134ఏ సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలతో పాటు సర్వీసు నియామావళిని అనుసరించి క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం >>2



# జగన్ ప్రభుత్వం ప్రజల నమ్మకం కోల్పోయింది..

### - మాజీ సిఎం చంద్రబాబు

## వైఎస్సార్సీ కుట్రలను అడ్డుకోండి

## ఏప్రిల్ 15 దాకా ఓటర్ల నమోదు

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త:** సిఎం జగన్‌కు తన అయిదేళ్ల పాలనపై నమ్మకం లేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ప్రజల నమ్మకం, మద్దతు కోల్పోయిన జగన్ రానున్న ఎన్నికల్లో అక్రమాలను చివరి అస్త్రంగా ఎంచుకున్నారని అన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైఎస్సార్సీని ఇంటికి పంపించేందుకు ఇపుడు రాష్ట్ర పౌరులు బాధ్యత తీసుకుని ముందడుగు వేయాలని కోరారు.. ఎన్నికల నిబంధనలు సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టటం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘనలపై సి-విజిల్ అనే యాప్ ద్వారా ప్రజలే నేరుగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును సి-విజిల్ యాప్ ద్వారా అత్యంత సులభంగా ఇసి దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు.. తద్వారా ప్రజలుకూడా పారదర్శక, ఎన్నికల నిర్వహణకు తమవంతుగా కృషిచేసినట్టు అవుతుందని అన్నారు.పౌరులు నేరుగా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఇసి వెంటనే తగు >>2



# వడివడిగా నీటి ప్రాజెక్టులు..

## ● పోలవరం హెడ్‌వర్క్‌ల పురోగతి 70 శాతం ● సంగం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్‌లు ప్రారంభం ● కావలి కాలువ, కనుపూర్ కెనాల్ కింద 2.85 లక్షల ఎకరాలు, పెన్నా డెల్టా కింద ఆయకట్టు స్థిరీకరణ: సిఎం జగన్

**విజయవాడ, మార్చి20,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జలవనరుల రంగంలో గత అయిదేళ్లలో అద్భుత విజయా లను ప్రభుత్వం సాధించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.గత ప్రభుత్వం పట్టించుకోని అనేక సాగునీటి ప్రాజెక్టులను వ్యవసాయ రంగానికి అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రాయలసీమ కరువు నివారణలో భాగంగా సేద్యపు,మంచినీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన పథకాలు, పూర్తిగా ప్రజలకు అంకితమిచ్చిన ప్రాజెక్టులు తదితర అంశాలను ప్రజలకు వివరించాలని సిఎం జగన్ పార్టీ శ్రేణులను ఆదేశించారు.వైకాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు, అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులతోను సిఎం జగన్ చర్చలు జరిపారు.ఆయా నియోజకవర్గాల్లో పార్టీ ప్రచార విధానం తదితర అంశాలపై ఆయన వారికి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రాధాన్యతా రంగాల్లో చేసిన కృషిని ప్రాంతాల వారిగా అమలులోకి తెచ్చిన ప్రాజెక్టుల గురించి వివరించాలన్నారు. ప్రాధాన్య ప్రాజెక్టులన్నింటిని సకాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రభుత్వం కీలక అడుగులు వేసిందన్నారు. వాటిని పూర్తి చేసే దిశలో అంకిత భావంతో కృషిచేసిందన్నారు.

ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టు, తారక రామ తీర్ధసాగర్, వంశధార, నాగావళి లింక్, హీరమండలం రిజర్వాయర్, గొట్టా ఎల్ఐఎస్, తోటపల్లి రిజర్వాయర్, మహేంద్ర తన ఆఫ్‌షోర్ రిజర్వాయర్, తాండవ ఎల్ఐఎస్, రాయల సీమ కరువు నివారణ పథకాలకు సంబంధించిన పనులన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. అత్యవసర ప్రాజెక్టులను చరిత్ర సృష్టించే రీతిలో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆంధ్రుల జీవనాడైన పోలవరం జాతీయ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు మన ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిర్మాణ కార్యకలపాలను వేగవంతం చేయడంతో పాటుగా ప్రాజెక్టుకు సవరించిన సవరించిన వ్యయ అంచనాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు.మే 2019లో 42 శాతం ఉన్న హెడ్‌వర్క్‌ల పురోగతి ఇప్పుడు 70శాతంగా ఉందన్నారు. గోదావరి నది చరిత్రలో తొలిసారిగా రేడియల్ గేట్లను సక్రమంగా ఏర్పాటు చేసి స్పిల్‌వే ద్వారా వరద నీటిని మళ్లించడం జరిగిందన్నారు. ఢయాఫ్రమ్ వాల్ విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలను గుర్తించి,శాస్త్రీయంగా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పూర్తి చేసే కృషి జరుగుతుందన్నారు. రెండవ అవుకు టన్నెల్‌ను ప్రారంభించామన్నారు.అందుబాటులోకి వచ్చిన ఈ ప్రాజెక్టు ద్వారా 10వేల క్యూసెక్కుల నీటిని గండికోట రిజర్వాయర్‌కు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. మూడవ టన్నెల్‌ను రూ.1,079 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించడం >>2

# ఏప్రిల్ 27నే పాలిసెట్-2024

## ఎలాంటి మార్పులేదు: సాంకేతిక విద్యా కమిషనర్



**విజయవాడ, మార్చి20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాలిటెక్నికల్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్దేశించిన పరీక్ష ముందు ప్రకటించినట్లుగానే ఏప్రిల్ 27న జరుగుతుందని రాష్ట్ర సాంకేతిక విద్యాకమిషనర్ చదలవాడ నాగరాణి స్పష్టంచేసారు. ఎపి పాలిసెట్-2024లో నిర్వహణ తేదిలో మార్పుఉంటుందనే ప్రచారంలో నిజం లేదన్నారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం నిర్దేశిత వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.ఆమె మీడియా విడుదల చేసిన ప్రకటనలో పాలిటెక్నికల్ కోర్సుల సెమిస్టర్లు ముందే నిర్దేశించిన తేదిల్లో జరుగుతాయన్నారు. పాలిటెక్నిక్ (సి20) 4.5 సెమిష్టరుల సాధారణ పరీక్షలు ఏప్రిల్ 18 నుండి ప్రారంభం >>2

# తొలి విడతకు నామినేషన్లు

## 102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న పోలింగ్

## విడుదలైన నోటిఫికేషన్




**న్యూఢిల్లీ, మార్చి 20:** సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి విడతలో భాగంగా 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించేందుకు మార్చి 27 గడువు. 28న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈనెల 30వ తేదీలోగా ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 19న ఈ నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. ఎన్నికలు జరగనున్న వాటిలో తమిళనాడులోని 39, రాజస్థాన్‌లోని 12, ఉత్తరప్రదేశ్‌లోని 8, మధ్యప్రదేశ్‌లోని 6, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అసోంలలోని అయిదేసి, బీహార్‌లోని 4, పశ్చిమబెంగాల్‌లోని 3, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయాల్లో రెండేసి, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కో లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడత పూర్తి అయినా మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ ఆరవ తేదీతోనే ముగుస్తుంది.

# విభిన్న రూపాల్లో ఎన్నికల ప్రచారం

## 27 నుంచి జగన్ బస్సుయాత్ర ఆరంభం

## మొదట ప్రొద్దుటూరు, 28న నంద్యాల, 29న ఎమ్మిగనూరు: మంత్రి పెద్దిరెడ్డి



బుధవారం కర్నూలులో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

**కర్నూలుకలెక్టరేట్,మార్చి20,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది.సిద్ధం సభలకు ధీటుగా మేమంతా సిద్ధమంటూ ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి బసు స్సయాత్ర ప్రారంభిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.బుధవారం కర్నూలులో విలేకరుల సమావేశం జిల్లా నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కర్నూలు,నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మె >>2

# లోకేష్ కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి నారా లోకేష్ కాన్వాయ్‌ని ఉండవల్లి కరకట్టపై పోలీసులు నిలిపివేసి,తనిఖీలు చేపట్టారు.కరకట్ట మీద ఉన్న తన నివాసగృహం నుంచి ఆయన ఎన్నికల ప్రచారానికి బుధవారం బయలుదేరిన కొద్దిసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది.ఈ అంశంపై తొలుత లోకేష్ అసహనం వ్యక్తం చోయబోయారు. తాము ఎన్నికల విధుల్లో భాగంగా తనిఖీలు చేస్తున్నామని పోలీసులు లోకేష్ వివరించారు.దాంతో లోకేష్ ఈ విషయంలో తప్పకుండా సహకరిస్తానంటూ,తనిఖీలు చేసుకోమని వారిని అనుమతించారు.

కాన్వాయ్‌లోని కార్లు అన్నింటిని పోలీసులు తనిఖీ చేసారు.ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగానే లోకేష్ కాన్వాయ్‌లోని కార్లు అన్ని ఉన్నాయని తనిఖీలు అనంతరం పోలీసులు స్పష్టం చేసారు. తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్ వాసులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖాముఖి కార్యక్రమానికి నారా లోకేష్ వెళ్తుండగా పోలీసు >>2






బుధవారం న్యూఢిల్లీలో మహాకుంభ్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించడానికి వచ్చిన ప్రధాని మోడీ తదితరులు

# నీటి ప్రాజెక్టులు..

>> జరిగిందన్నారు. దీని వలన కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని 2.06లక్షల ఎకరాలకు సాగునీరు,640 గ్రామాల పరిధిలోని 20లక్షల మందికి మంచినీరు అందుతుందన్నారు.77 చెరువుల అనుసంధాన ప్రాజెక్టును 2023 సెప్టెంబర్‌లో ప్రారంభించామన్నారు.సాగు నీరు అందించడంతో పాటుగా, ఆ చుట్టు పక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి స్థిరీకరణ చేసామన్నారు.ఐందువలన స్థానిక కరువు పీడిత ప్రాంతాల్లో కేవలం వర్షాలపైనే ఆధారపడిన రైతులకు మంచి జరుగుతుందన్నారు.మేకపాటి గౌతమరెడ్డి సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీని 2022 సెప్టెంబరు6న ప్రారంభించుకున్నాం.వీటి వలన కావలి కాలువ,కనుపూరు కాలువ కింద 2.85లక్షల ఎకరాలు, పెన్నార్ డెల్టా వ్యవస్థ కింద రూ.99,525 ఆయకట్టు స్థిరీకరణ జరుగు తుందన్నారు. ప్రకాశం,నెల్లూరు,కడప జిల్లాలలోని 30 కరువు పీడిత,ఫ్లోరైడ్ ప్రభావిత మండలాల్లోని 15.25లక్షల మందికి మంచినీటి సౌకర్యాన్ని అందించడానికి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అమలు చేయబడుతుందన్నారు. హెచ్‌ఎన్ ఎస్‌ఎస్ రెండవ దశలో భాగంగా కుప్పం బ్రాంచ్ కాల్వను నిర్మాణం చేసామన్నారు.ఇటీవలే ఈ కాల్వను ప్రారంభించామన్నారు.దీని వలన 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నీరు లభ్యమవుతుం దన్నారు. తొమ్మిది జిల్లాలలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో రూ.10,137 కోట్ల వ్యయంతో 9 మంచినీటి పథకాలు పథకాలు మంజూరు చెయ్యబడ్డాయి. దశాబ్దాల తరబడి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న ఉద్దానం ప్రాంతంలోని 7 మండలాల్లోని 807 గ్రామాల సమస్యను పరిష్కరిస్తూ 1.12 టిఎంసిల శుద్ధి చేసిన సురక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించా మన్నారు, గత ప్రభుత్వం సాగు,మంచినీరు పథకాలను నిర్లక్ష్యం చేసిందన్నారు.ఏమీ చేయ కుండానే చంద్రబాబు ప్రజలను వంచించారన్నారు. మనం ఎంతో చేసామన్నారు.వాటిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలను తప్పుత్రోవ పట్టించే దిశలో విపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టా లన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలు మన పక్షాన ఉన్నారు. మనం మంచి విజయం సాధిస్తా మన్నారు. మన లక్ష్యాలకనుగుణంగానే మన గెలుపు ఉంటుందన్నారు.మేమంతా సిద్ధం పేరిట తాను ప్రజల్లోకివస్తున్నానన్నారు,వారితో మాట్లాడి, వారు మన నుంచి ఇంకా ఏమి ఆశిస్తున్నారో అవి చేస్తామన్నారు.

# అన్ని ప్రాంతాల్లో గట్టి నిఘా

>> దున కొత్త పథకాలు ప్రకటించడానికి వీల్లేద న్నారు. బడ్జెట్ ప్రొవిజన్ ఉన్నప్పటికీ కొత్త ప్రాజెక్టులు, పథకాలు, రాయితీలు, గ్రాంట్లు మంజూరు, వాగ్దానాలు, శంకుస్థాపనలు పూర్తిగా నిషేధమన్నారు.పూర్తయిన పనులకు సంబంధించి నిధుల విడుదలకు ఎటువంటి అడ్డంకి లేదు.వివిధ రకాల పింఛన్లు పంపిణీకి అభ్యంతరం లేదు,వర్క్ ఆర్డరు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రారంభం కాని పనులేవీ ఇప్పుడు చేపట్టకూడదన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందు ఏమైనా పనులకు టెండర్లు పిలిచి ఉంటే ఆ ప్రక్రియ కొనసాగించవచ్చు. వాటిని ఖరారు చేయ టానికి వీల్లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న గోడరాతలు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగ్‌లు, బ్యానర్లు, జెండాలు తొలగించాల న్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రజాప్రతినిధుల ఫోటోలు, ఆడియో,వీడియోలు వంటివి వెంటనే తీసేయాలన్నారు. ప్రైవేటు భవనాల గోడలపై ఉన్న రాతలను సైతం చెరిపేయాలన్నారు. ప్రభుత్వ, వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు,బ్యానర్లను అనుమతించ వద్దన్నారు. సీ-విజిల్ ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్ మెంట్ వ్యవస్థను ఓటర్లు పెద్ద ఎత్తున వినియో గించుకునేలా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలపై ఒత్తిడి పెంచాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే లోపే సిబ్బందికి మరో రెండుసార్లు శిక్షణ ఇవ్వా లన్నారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.ఇక డీఎస్పీపై వచ్చిన ఫిర్యాదు వచ్చాయన్నారు.వీటిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామన్నారు.అక్కడ నుంచి అనుమతి వస్తే డీఎస్పీ నిర్ధారిస్తారన్నారు.

# ప్రజల నమ్మకం కోల్పోయింది..

>> చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ కారణంగా వెంటనే ఈ యాప్‌ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు.. నిబం ధనల అమలు విషయంలో టెక్నాలజీని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.. అధికార పార్టీ అక్రమాలకు అడ్డుకట్ట వేయటానికి ఇప్పటికే టిడిపి, జనసేన పోరాటం కలిసి పోరాటం చేస్తున్నాయని, ఈ పోరాటంలో ప్రజలుకూడా భాగస్వాములు కావాలన్నదే తన అభిమతమని చంద్రబాబు పేర్కొ న్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటే ఎన్నికల్లో అక్రమాలను మరింత సమర్థవంతంగా అరికట్ట వచ్చని చంద్రబాబు పేర్కొన్నారు.

**యువతకు చంద్రబాబు పిలుపు:** జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో రాష్ట్రంలో ఎక్కువ నష్టపోయింది యువతే అని అన్నారు.. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయక త్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కూడా కొత్తగా ఓటర్ల నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొని వచ్చని అన్నారు.. ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఓటు హక్కు పొందాలని యువతకు చంద్రబాబు సూచించారు. రాక్షస పాలన అంతంలో ప్రతి ఓటూ.. ప్రతి సీటూ కీలకమని, యువత తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఓటు నమోదు చేసుకుని మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈమేరకు బుధవారం చంద్రబాబు ప్రకటన విడుదల చేశారు.

## బిజెపితో దినకరన్ పొత్తు: రెండు స్థానాల్లోపోటీ

**చెన్నై,మార్చి 20:** తమిళనాడుకు చెందిన అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం బీజేపీతో పొత్తు పెట్టుకున్నది. లోక్‌సభ ఎన్నికల్లో రెండుస్థానాల నుంచి పోటీ చేయనున్నది. శశికళ మేనల్లుడైన టీటీవీ దినకరన్ ఈ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. 2017లో అన్నాడీఎంకే నుంచి విడిపోయిన ఆయన ఏఎంఎంకే పార్టీని ఏర్పాటు చేశారు.కాగా, బీజేపీ తమ పార్టీకి ఎన్ని సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని దినకరన్ తెలిపారు. అయితే తమ పార్టీకి రెండు సీట్లు చాలని చెప్పామన్నారు. తమకు సీట్ల సంఖ్య పట్టింపు లేదన్న దినకరన్,ఎన్డీయే గెలుపే ప్రధానమని అన్నారు. కుక్కర్ ఎన్నికల ఎన్నికల గుర్తు కోరామని, ఈసీ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తున్నారా లేదా అన్నది స్పష్టం చేయలేదు. మరోవైపు అన్నాడీ ఎంకేపై దినకరన్ మండి పడ్డారు.కొంతమంది స్వార్థ ప్రయోజనాల వల్ల ఆ పార్టీ రోజురోజుకు బలహీనపడుతోందని విమర్శించారు. ఎడప్పాడికే పళనిస్వామి పై పరోక్షంగా ఆరోపణలు చేశారు.



బుధవారం సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్ మాకినీడి శేషుకుమారి

# వైఎస్సార్సీపీలోకి పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** జనసేన పార్టీ కీలకనేత మాకినీడి శేషుకుమారి సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. 2019లో శేషుకుమారి పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేసారు.ఆ ఎన్నికల్లో పరాజితురాలైన మాకినీడు అప్పటి నుంచి జనసేన పిఠాపురం నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్నారు.ఇటీవల పిఠాపురం అసెంబ్లీ పరిధిలో చోటు చేసుకున్న పరిణామాలు,సొంత పార్టీ కార్యకర్తల చులకన చేసే రీతిలో పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారని,కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యతను ఇవ్వడంలేదని ఆరోపిస్తూ ఆమె జనసేనకు రాజీనామా చేశారు.బుధవారం ఆమెను తన క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి వైఎస్సార్సీపీలో వైఎస్సార్సీపీ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రాంతీయ సమన్వయకర్త పి.వి.మిథున్‌రెడ్డి, పిఠాపురం వైఎస్సార్సీపీ అసెంబ్లీ సమన్వయకర్త వంగా గీతా పాల్గొన్నారు.పార్టీలో చేరిన అనంతరం మాకినీడు శేషుకుమారి మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ చంచల మన స్తత్వం అన్నారు. రాజకీయకుడికి లక్షణాలు, సామాజిక అవగాహన లేవన్నారు. ఆయన మాట్లాడుతున్న దాంట్లో అర్థం లేదన్నారు. ఆయన మనోభావాలకు అనుగుణంగా ఇష్టంలేని రీతిలో కార్యకర్తలు,పార్టీ కార్యకర్తలు ఎలా నడుస్తారన్నారు.తాను ఈ ఎన్నికల్లో వంగా గీతకు అండగా నిలుస్తానన్నారు.ఆయనకు ఒక నిబద్ధత లేదన్నారు.సీఎం జగన్‌తో పవన్ అసలు పోల్చుకోలేరన్నారు. సీఎం జగన్ స్థాయి వేరు, పవన్ చెప్పే సిద్ధాంతాలు మైకులకే పరిమితం అన్నారు.ఆయన కార్యాచరణ మరో విధంగా ఉంటుందన్నారు.

**జనసేనలోకి నన్ను రమ్మని పవన్ పిలవడం ఆయన అవివేకం**

డబ్బులతో రాజకీయం చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని ఎంపీ,పిఠాపురం అసెంబ్లీ వైఎస్సార్సీపీ అభ్యర్థి వంగా గీత అన్నారు.గత ఐదుయేళ్లు తాము చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి ఓట్లేయమని ప్రజలను అడుగుతామని అన్నారు.నేను కాపు కుల మహిళా నేతగా ఉన్నాను, పిఠాపురంలో తనకు మంచి ఇమేజ్ ఉందన్నారు.తనకు బంధువులు, స్నేహితులు పిఠాపురంలో ఎక్కువన్నారు. ఐదుగు, బలహీన వర్గాల కుటుంబాలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు.చిరంజీవిగారు పిలిచి టికెట్టు ఇస్తే పిఠాపురం ఎంఎల్ఏగా పోటీ చేసి గెలిచానన్నారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనమంద న్నారు.తనను సిఎం జగన్ ఎంపీ చేసారన్నారు. నా రాజకీయ నేపథ్యం, స్థానిక ఇతరంశాలపై పవన్‌కు తగిన అవగాహన లేదన్నారు.ఆయన తనను జనసేనలోకి రమ్మనడం ఆయన అవివేకం,ఆయన పార్టీలోకి రమ్మనడం బాగుం టుందా అన్నారు. ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు సరికాదు, సుదీర్ఘకాలం నుంచి రాజకీయాల్లో, ప్రజాసేవలో ఉన్నాను. మాట్లాడే ముందు పవన్ ఆలోచించు కుని మాట్లాడాలన్నారు. సిఎం జగన్‌పై ప్రజలపై నమ్మకం ఉందన్నారు. పవన్ ఆ నమ్మకం ఎదన్నారు.ప్రజలు డబ్బులకు అమ్ముడుపోతారని ఆయన వ్యాఖ్యానించడం చూస్తే ఆయనకు వారి పట్ల ఎంతటి చులకన భావన ఉందో అర్థమవు తుందన్నారు.

| | | |
|---|---|---|
| **SINGAM KUIL RED WEDNESDAY**<br>DrawDate on:20/03/24 | | |
| DAY - SINGAM SERIES Dr No:231 | DAY - KUIL SERIES Dr No:231 | |

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 172590
2nd Prize Rs.7000/- 81050
3rd Prize Rs.3500/-
24284 28398 38318 39209 39478
47376 57855 65721 80496 96327
4th Prize Rs.200/-
0062 1067 2828 2901 6507 7794 8932
9843 9926 9949
5th Prize Rs.100/-
1473 3468 3543 5923 6628 7019 7665
8341 8595 9976
6th Prize Rs.50/-
0180 1672 3068 4966 6162 7564 9187
0262 1756 3368 5187 6280 7580 9258
0478 1879 3673 5439 6607 7582 9311
0516 1906 3701 5516 6623 7753 9397
0518 1934 3966 5534 6627 7787 9538
0582 2221 4076 5545 6631 7856 9707
0790 2376 4256 5604 6653 8087 9746
0811 2380 4417 5816 6655 8187 9760
0815 2462 4422 5833 6962 8215 9777
0993 2489 4534 5880 7024 8719 9861
1284 2522 4612 5898 7132 8859
1377 2730 4634 5929 7136 8887
1507 2742 4646 6069 7389 8977
1614 2749 4804 6100 7463 9028
1645 2975 4917 6130 7556 9099

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 664745
2nd Prize Rs.7000/- 62718
3rd Prize Rs.3500/-
15501 33241 40963 42310 51625
71825 72421 83760 83872 86398
4th Prize Rs.200/-
1119 1499 2944 3686 5508 5734 6046
7800 8550 8836
5th Prize Rs.100/-
0244 0892 1571 4103 4871 6229 7997
8498 8973 9673
6th Prize Rs.50/-
0284 1071 2411 4065 6024 7503 8416
0309 1078 2553 4082 6035 7616 8417
0333 1277 2599 4211 6053 7703 8487
0335 1339 2601 4501 6239 7742 8546
0447 1427 2623 4503 6366 7750 8966
0451 1461 2714 4801 6465 7759 9060
0612 1485 3068 4817 6569 7871 9387
0691 1532 3400 4926 6705 7879 9493
0749 1754 3454 5022 6723 7959 9592
0768 1761 3488 5081 6839 7963 9654
0785 1872 3516 5613 6950 8010
0838 1902 3575 5658 7060 8140
0868 2061 3647 5730 7117 8174
0908 2223 3928 5790 7188 8193
1058 2243 3971 5875 7384 8304

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 195326
2nd Prize Rs.7000/- 68372
3rd Prize Rs.3500/-
06297 23633 31983 33093 35998
39542 41625 45229 72334 91591
4th Prize Rs.200/-
0661 2273 2815 2861 3003 3403 5376
5878 7164 7681
5th Prize Rs.100/-
0800 0947 2022 5064 6018 7749 8790
9067 9543 9631
6th Prize Rs.50/-
0297 1350 2883 4130 6126 7272 9093
0343 1362 2920 4136 6232 7452 9192
0345 1478 2982 4298 6322 7789 9220
0350 1502 2993 4526 6519 7894 9336
0382 1923 3285 4764 6612 8079 9395
0444 2020 3351 4775 6615 8283 9425
0555 2101 3376 4804 6649 8312 9549
0703 2249 3453 5325 6772 8403 9678
0716 2250 3463 5458 6825 8494 9813
0878 2570 3539 5517 6899 8568 9993
0913 2649 3767 5632 6918 8585
0952 2692 3990 5670 6956 8602
1191 2769 4034 5945 7175 8609
1253 2803 4088 5984 7243 8720
1285 2838 4114 6022 7260 8916

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 837812
2nd Prize Rs.7000/- 12175
3rd Prize Rs.3500/-
00267 03064 04117 10592 24433
34495 40182 59583 72422 80389
4th Prize Rs.200/-
4534 5191 6065 6321 6970 7540 7609
7883 8052 9901
5th Prize Rs.100/-
0394 2611 2911 3785 4123 6330 6844
8245 8954 9939
6th Prize Rs.50/-
0106 1654 3011 4671 6220 7322 8346
0190 1763 3055 4719 6278 7368 8487
0523 1973 3148 4732 6292 7391 8816
0615 2027 3171 4739 6467 7407 8818
0678 2043 3310 4861 6567 7569 9239
0679 2215 3342 4883 6745 7624 9515
0720 2293 3554 5245 6800 7719 9566
0725 2342 3706 5295 6823 7776 9577
0771 2358 3934 5348 6861 7810 9593
0913 2402 4090 5533 6910 8065 9632
1017 2575 4206 5587 7032 8076
1024 2649 4296 5601 7061 8081
1218 2742 4383 5672 7166 8096
1278 2910 4400 5691 7193 8303
1547 2941 4417 6112 7220 8316

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 525654
2nd Prize Rs.7000/- 99495
3rd Prize Rs.3500/-
06898 13824 29821 41004 45267
52624 65444 66846 71476 73103
4th Prize Rs.200/-
0697 1736 2214 3204 3271 5656 6931
7150 9747 9885
5th Prize Rs.100/-
1216 1434 2871 3583 3825 4023 5084
7305 9602 9906
6th Prize Rs.50/-
0077 1420 2948 4527 5806 7094 9032
0079 1613 3009 4554 5819 7251 9069
0129 1768 3017 4564 6063 7347 9093
0177 2101 3276 4570 6071 7366 9173
0184 2260 3437 4581 6121 7786 9355
0190 2285 3551 4727 6161 7867 9379
0214 2409 3684 5072 6198 8127 9545
0741 2517 3731 5187 6298 8162 9597
0765 2535 3828 5377 6316 8179 9668
0803 2537 3838 5479 6438 8598 9901
0893 2552 4199 5494 6472 8685
0904 2592 4244 5570 6593 8691
0955 2640 4271 5587 6671 8959
0982 2794 4339 5783 6780 8965
1157 2864 4451 5797 6787 9012

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 417411
2nd Prize Rs.7000/- 99831
3rd Prize Rs.3500/-
05248 11852 54848 60202 70491
71442 78453 87122 97790 99421
4th Prize Rs.200/-
0329 0569 0912 1870 4600 5031 6397
6726 8511 9031
5th Prize Rs.100/-
1066 2149 2270 6494 6757 7019 9555
9595 9692 9808
6th Prize Rs.50/-
0299 1862 3706 4822 6526 8060 9465
0426 1863 3843 5378 6612 8064 9495
0583 2037 3871 5451 6649 8150 9530
0596 2106 4042 5573 6842 8243 9576
0633 2109 4057 5675 6913 8279 9653
0641 2161 4136 5677 6972 8397 9693
0726 2390 4141 5836 7234 8446 9786
0917 2435 4192 5886 7329 8524 9903
1043 2992 4427 6023 7341 8560 9908
1128 3044 4484 6069 7420 8872 9947
1166 3062 4547 6071 7500 8953
1455 3190 4704 6308 7577 8991
1642 3317 4706 6358 7695 9041
1666 3398 4723 6423 7707 9089
1733 3446 4727 6502 8052 9095

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 341114
2nd Prize Rs.7000/- 19193
3rd Prize Rs.3500/-
10339 10420 13872 25098 27456
35999 42817 59633 74278 75216
4th Prize Rs.200/-
0551 1257 2295 3748 3784 3914 4997
7179 8021 8920
5th Prize Rs.100/-
2671 2737 3869 4724 6124 6481 7184
7485 8011 9690
6th Prize Rs.50/-
0167 1782 3086 4474 5659 6939 8843
0268 1790 3223 4506 5843 7097 9099
0342 1836 3392 4658 5857 7190 9273
0537 1896 3407 4667 5892 7384 9526
0734 2159 3562 4682 6000 7395 9582
0973 2217 3609 4777 6014 7398 9740
1171 2235 3727 4935 6209 7614 9804
1190 2315 3803 5007 6295 7624 9871
1200 2341 3847 5301 6609 7679 9888
1217 2345 3948 5306 6626 7802 9924
1432 2555 3994 5318 6764 7963
1464 2633 4218 5391 6783 8344
1617 2636 4251 5426 6881 8367
1654 2835 4333 5632 6896 8392
1695 3085 4407 5644 6921 8637

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 241276
2nd Prize Rs.7000/- 00615
3rd Prize Rs.3500/-
05536 13796 24156 37179 37894
49252 59344 73445 77598 87245
4th Prize Rs.200/-
0087 1879 1906 4061 4522 5517 7053
7054 8079 8772
5th Prize Rs.100/-
1194 1314 2418 2542 2790 6128 6504
7970 8067 8500
6th Prize Rs.50/-
0197 1555 3666 5394 7059 8552 9652
0330 1660 3884 5451 7100 8598 9748
0426 1688 3907 5472 7105 8634 9778
0533 1784 3956 5519 7118 8703 9830
0791 2194 4155 5527 7226 8733 9859
0890 2406 4258 5579 7247 8748 9895
0922 2499 4454 5663 7265 8819 9904
0923 2510 4537 5792 7372 8905 9914
1048 2539 4539 5910 7459 8916 9950
1083 2558 4867 6030 7943 8957 9997
1095 2819 5189 6058 8168 9005
1140 2835 5304 6422 8220 9010
1393 3184 5325 6662 8468 9065
1401 3213 5332 6980 8499 9213
1430 3349 5368 7009 8551 9567

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 744903
2nd Prize Rs.7000/- 34915
3rd Prize Rs.3500/-
01952 14234 18353 34306 36135
37208 53083 59370 63750 86838
4th Prize Rs.200/-
1911 3278 3306 3610 4420 4651 4669
7063 7866 8422
5th Prize Rs.100/-
1683 2590 3146 3625 4698 7040 7406
7543 8953 9467
6th Prize Rs.50/-
0092 1356 3551 5125 6146 7650 8986
0192 1445 3583 5161 6167 7678 9088
0251 1498 3612 5383 6353 7721 9089
0274 1666 3633 5396 6518 8186 9256
0338 2148 3638 5469 6608 8198 9426
0380 2331 3688 5505 6698 8252 9502
0643 2468 3983 5514 6705 8286 9520
1012 2720 4078 5545 6726 8368 9526
1108 2790 4147 5564 6784 8377 9730
1117 2945 4340 5567 6822 8487 9960
1185 2955 4410 5577 6897 8604
1187 2968 4656 5834 6965 8786
1237 2979 4820 5846 7190 8823
1256 3260 5011 5995 7304 8889
1261 3534 5058 6124 7566 8970

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 843857
2nd Prize Rs.7000/- 73866
3rd Prize Rs.3500/-
12912 16481 17553 27306 42889
74600 75318 78667 85230 87170
4th Prize Rs.200/-
2543 2771 3321 4400 5120 5130 6344
6756 7080 9112
5th Prize Rs.100/-
2195 4207 4420 5102 6390 6517 8094
8865 9194 9575
6th Prize Rs.50/-
0035 0991 1931 3130 5312 7093 9332
0039 1000 2240 3235 5427 7169 9361
0085 1053 2454 3288 5647 7171 9454
0110 1069 2482 3414 5670 7177 9477
0128 1123 2486 3958 5701 7404 9597
0421 1182 2550 4015 5733 8001 9598
0496 1280 2553 4016 6313 8056 9743
0511 1376 2615 4045 6401 8242 9752
0536 1462 2629 4230 6499 8437 9877
0540 1591 2670 4459 6858 8560 9901
0619 1633 2740 4471 6881 8914
0703 1750 2782 4479 6929 9042
0733 1763 2919 4645 6985 9113
0771 1816 3065 4884 6991 9229
0820 1832 3100 5152 7008 9315

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 831238
2nd Prize Rs.7000/- 42899
3rd Prize Rs.3500/-
18512 29421 31769 53517 53805
64960 75504 86254 97238 97503
4th Prize Rs.200/-
1119 2489 2974 4415 4787 5691 5850
5944 6540 7533
5th Prize Rs.100/-
0750 3241 3763 7451 8538 8696 8881
9097 9141 9780
6th Prize Rs.50/-
0084 1514 3118 4249 5790 7239 9119
0186 1617 3150 4308 5846 7251 9261
0220 1889 3170 4427 6365 7265 9361
0264 1995 3249 4603 6376 7301 9436
0344 2311 3349 4746 6425 7364 9541
0719 2370 3421 4881 6464 7592 9609
0725 2372 3478 4884 6467 7616 9658
0799 2394 3481 5008 6519 7864 9907
0965 2628 3541 5092 6712 8034 9913
1068 2757 3551 5255 6745 8380 9924
1076 2796 3673 5307 6754 8476
1141 2798 3747 5387 6852 8607
1194 2806 3806 5399 6935 8753
1331 2937 4047 5778 7022 8817
1493 2973 4080 5781 7099 9043

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 139103
2nd Prize Rs.7000/- 74107
3rd Prize Rs.3500/-
17546 28850 39762 41207 52246
63206 63769 74532 85904 96309
4th Prize Rs.200/-
1914 3605 4703 5905 6530 7392 7494
7938 9200 9719
5th Prize Rs.100/-
2974 3858 4750 6266 6610 7748 9071
9739 9957 9998
6th Prize Rs.50/-
0001 1199 3244 4169 6161 7588 8884
0032 1249 3484 4380 6232 7686 8888
0080 1518 3510 4439 6330 7822 9014
0095 1897 3559 4578 6339 7934 9033
0294 1984 3637 4708 6502 8076 9053
0322 2082 3686 4894 6670 8219 9233
0327 2130 3740 4931 6675 8352 9354
0367 2224 3849 5054 6693 8508 9370
0439 2276 3894 5302 6848 8572 9669
0724 2367 3989 5320 6866 8621 9909
0814 2402 4022 5485 6907 8630
0820 2548 4064 5629 6950 8749
0902 2554 4108 5975 7147 8831
0981 2657 4138 6027 7337 8870
1102 2961 4156 6091 7587 8871

# ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ మనదే: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** దేశాభివృద్ధిలో అంకుర సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రధాని మోడీ తెలిపారు. మూడోవిడత అధికారంలోకి వచ్చాక భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఢిల్లీలోని భారత మండపంలో 'స్టార్టప్ మహాకుంభ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. '1.25 లక్షల స్టార్టప్‌లు, 110 యూనికార్న్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించింది. సరైన సమయంలో కచ్చితమైన నిర్ణయాలతో అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు రోడ్‌మ్యాప్ రూపొందించాం.

దేశ యువత స్టార్టప్‌ల ద్వారా వినూత్న ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టి పెట్టుబడులను ఆకర్షించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదిగారు. దేశంలో 45 శాతం స్టార్టప్‌లను నడిపిస్తున్నది మహిళలే. మధ్యంతర బడ్జెట్‌లో పరిశోధనలు, ఆవిష్కరణల కోసం రూ. లక్ష కోటి బడ్జెట్ కేటాయించడం స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం' అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని రాజకీయాల్లో స్టార్టప్‌లపై లోక్తులు విసిరారు.

'చాలా మంది స్టార్టప్‌లను ప్రారంభించారు. రాజకీయాల్లో ఇవి ఎక్కువ. ప్రతిసారీ కొత్త స్టార్టప్‌లు ప్రారంభించాల్సిందే. కానీ, మీ స్టార్టప్‌లకు రాజకీయాల్లో వాటిని చాలా వ్యత్యాసం ఉంది. మీరు ప్రయోగాత్మకంగా వ్యవహరిస్తారు. ఒక ఆలోచన కార్యరూపం దాల్చకుండా మరో ఇండియాతో ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.

# లోకేష్ కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

>> తనిఖీలు జరిగాయి.పోలీసు తనిఖీల సందర్భంగా టీడీపీ నాయకులు వ్యాఖ్యానిస్తూ నారా లోకేష్ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి వ్యవహరించరన్నారు.కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు అదే విషయాన్ని తనిఖీ చేసిన అనంతరం స్పష్టం చేసారన్నారు.మంచి ఉద్దేశంతో పోలీసులు తమ విధులను నిర్వహిస్తే సహకరిస్తామన్నారు. తాడేపల్లి,ఉండవల్లి సెంటరు,కరకట్ట, ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గమ్మ వారధిపై ఎన్నికల విధుల్లో భాగంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.మంత్రులు,కీలక రాజకీయ నేతలు అనేక ఉపేక్ష లేకుండా పోలీసుల తనిఖీలు జరుగుతున్నాయి.అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని వారు తనిఖీ చేస్తున్నారు.

# విభిన్న రూపాల్లో ఎన్నికల ప్రచారం

>> ల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాలల్లో భిన్నమైన రూపాల్లో ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకుంటుందని అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతూ ఏ ప్రభుత్వం మేలు చేసిందో జనాలను ఆలోచించే విధంగా చేస్తుందని అందులో భాగంగానే మేమంతా సిద్ధం అనే బస్సుయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి ప్రారంభిస్తున్నారని మొదటి బస్సుయాత్ర కార్యక్రమం కడప జిల్లా ప్రొద్దుటూరులో జరుగుతుందని,28వ తేదిన నంద్యాలలో,29వ తేదిన కర్నూలుపార్లమెంట్ పరిధిలోని ఎమ్మిగనూరులో జరుగుతుందని తెలిపారు.అలాగే రాబోవు 30 రోజుల్లో ప్రతి రోజు ప్రతి జిల్లాలో బస్సుయాత్ర ద్వారా బహిరంగ సభలను నిర్వహించడం జరుగుతుందని అలాగే ముఖ్యమంత్రి ఎన్నుకున్న ఒక గ్రామంలో ప్రజలతో ముఖాముఖి ఉంటుందని అక్కడ జిల్లాలోనే బస చేస్తారని కావునా ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు,ఎంపిలు,పార్టీ సమన్వయకర్తలు ప్రతిఒక్కరు మేమంతా సిద్ధం సభలను విజయవంతం చేయడం పై దృష్టిపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.రాష్ట్రంలో కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని రాయలసీమలో మరింత ఉత్సాహం కనిపిస్తుందని ఇదే ఉత్సాహాన్ని మే 13న ఓటింగ్ రూపంలో చూపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

**పొత్తులులేకుండా చంద్రబాబు నిలబడలేడు :**

చంద్రబాబు రాజకీయ వికలాంగుడని ఇప్పుడు అతనికి ఊతకర్రలుగా జనసేన,బిజెపి వచ్చాయని ఎంత మంది కలిసి పోటీచేసినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోరాడుతారని మేం మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని కర్నూలులో న్యాయరాజధాని ఉంటుందని వచ్చే వైఎస్సార్సీ ప్రభుత్వంలో న్యాయ రాజధానిని ఇక్కడే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఈ ప్రాంతంలో లా యూనివర్శిటీ శంకుస్థాపన జరిగిందని ఈ విషయాన్ని ప్రతిఒక్క విద్యావంతుడు,కార్యకర్తలు,ప్రతిఒక్కరు గమనించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ ఇన్‌చార్జ్ రామసుబ్బారెడ్డి,కర్నూలు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, మేయర్ బి.వై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రాకిషోర్‌రెడ్డి,నంద్యాల ఎంపి పోచాబ్రహ్మానందరెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి,రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి,ప్రస్తుత పోటీలో ఉన్నటువంటి బుట్టా రేణుక, ఎ.ఎం.డి.ఇంతియాజ్, డిప్యూటీ మేయర్లు,

# పాలిసెట్-2024

>> కానున్నాయన్నారు.పరీక్షల షెడ్యూల్‌ను అనుసరించి సి20, సి-16/ఇఆర్-91/ ఇఆర్-20 స్కీమ్‌లకు సంబంధించిన అన్ని సప్లిమెంటరీ పరీక్షలు సైతం అదే తేదిన ప్రారంభమవుతా యన్నారు. ఈ పరీక్షలకు అపరాధ రుసుము లేకుండా ఎగ్జామ్ ఫీ కట్టడానికి మార్చి 26 ఆఖరు తేదిగా ఉందన్నారు. సి23 ఫస్ట్ ఇయ్యర్ పరీక్షలు మే 2వ తేదినుంచి జరుగుతాయన్నారు.ఇందుకు సంబంధించి విడుదల చేస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 21-03-2024,గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి తె 4:45 , ఆశ్లేష రా 1:26
వ,మ 12:55 -2:42,
దు:ఉ 10:22 - 11:10, 2) మ 3:12-4:00,
శుభసమయం-లేదు ,
రాహుకాలం - మ . 01:30-3:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**సోదరుల నుంచి శుభవార్తలుఅందుకుంటారు.నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.

**వృషభ:**వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**మిథునం:** నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** కొత్త మిత్రులను కలిసి సమాచారం అందుకుంటారు. అనారోగ్య సమస్యలు వస్తాయి.

**కన్య:** ఇంటాబయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. ప్రయాణాలలో అసౌకర్యం.

**తుల :** రాజకీయ పైరవీలు లభిస్తాయి. ముఖ్య పనులలో విజయం సాధిస్తారు .

**వృశ్చికం:**ఉద్యోగస్తులకు అనుకూల మార్పులు. పనులలో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మకరం :**పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి.

**కుంభం:**ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**మీనం:** వివాదాలకు దూరంగా వుండటం అన్ని విధాలా మంచిది. నేత్రవ్యాధులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థకి

# ఏవియేషన్ వీక్ లారియేట్స్ అవార్డు

**- షార్‌లో శాస్త్రవేత్తలకు పలువురు ప్రశంసలు**

**శ్రీహరికోట (తడ), మార్చి 20 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకుంది. చంద్రయాన్-3 మిషన్ సాధించిన ఘన విజయానికి ఏవియేషన్ వీక్ లారియేట్స్ అవార్డు ఇస్రోని వరించింది. ఇస్రో తరపున అమెరికాలోని ఇండియన్ ఎంబసిలో డిప్యూటీ అంబాసిడర్ శ్రీప్రియా రంగనాథన్ ఈ అవార్డును అందుకున్నారు. ఇస్రో ఈ అవార్డుకు ఎంపిక కావడాన్ని పలువురు శాస్త్రవేత్తలను ప్రశంసించారు. శాస్త్రవేత్తలు కూడా అవార్డు రావడం పట్ల ఎంతో సంబరపడ్డారు. శ్రీహరికోటలోను ఒకరినొకరు అభినందించుకున్నారు. ఇటీవల చంద్రయాన్-3తో పాటు పలు కీలక పరిశోధనలు, పరీక్షలు, ప్రయోగాలు ఇస్రో ఆధ్వర్యాన విజయవంతం అవుతున్నాయి. ఏరోస్పేస్ ఇండస్ట్రీలో అసాధారణ విజయాలను సాధించినందుకు ఏవియేషన్ వీక్ ఇటువంటి అంతర్జాతీయ అవార్డు అందజేస్తోంది.



# పవన్ కాదంటే నేనే పోటీ

**- నియోజకవర్గం అభివృద్ధిపై ఎంపి, ఎమ్మెల్యేలు చర్చకు సిద్ధమా?**

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 20, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేయకుండా కాకినాడ ఎంపీగా పోటీ చేస్తే పిఠాపురం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ అన్నారు. బుధవారం చేబ్రోలులో ఎస్‌విఎస్ గార్డెన్స్‌లో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మీడియాతో మాట్లాడుతూ పవన్ పిఠాపురం నుండి పోటీ చేస్తానని ప్రకటించడంతో చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు పొత్తు ధర్మంలో భాగంగా ఆయన గెలుపుకు శక్తి వంచన లేకుండా సహకరిస్తామన్నారు. ఒకవేళ నియోజకవర్గం నుండి పవన్ పోటీ చేయకుండా వేరే ఎవరినైనా పోటీలో పెడితే కార్యకర్తల అభీష్టం మేరకు తానే ఖచ్చితంగా పోటీలో ఉండి తీరుతానని వర్మ అన్నారు. అలాగే పవన్ కాకుండా ఎవరైనా పోటీ చేయాల్సి వస్తే టిడిపి నుంచి తనకే పోటీ చేసే అవకాశం ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని వర్మ తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో మత్స్యకారులు, రైతులు అష్టకష్టాలు పడుతుంటే వారిని పట్టించుకునే వారే కనిపించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సర్కార్‌లో నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని వర్మ విమర్శించారు. అదేవిధంగా ఎంపి వంగా గీత, ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపాలని, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని వర్మ ప్రశ్నించారు. ప్రభుత్వం కనీసం రైతు పంట పండించుకోవడానికి నీళ్లు కూడా ఇవ్వలేకపోతున్నారన్నారు. కష్టకాలంలో ప్రజలను ఆదుకోని నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఏ విధంగా ఓట్లను అడుగుతారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి బర్ల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు సఖుమళ్ళ గంగాధర్, నాయకులు నల్ల శ్రీను, రాజుబాబు, దేవేంద్రుడు, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎపి సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు

**లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ**

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతును ఇస్తున్నట్లు లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ తెలిపారు.బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ విధానాలపై పలు విమర్శలు చేసారు.శాంతి భద్రతల పరిస్థితులపై అనుమానాలు వ్యక్తం చేసారు.రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయా? అనే సందేహం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుంటారా ? అనే రీతిలో ఇక్కడి పరిస్థితులున్నాయన్నారు.ఓటర్లు ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. నిర్భయంగా నమ్మిన వారికి ఓటు వేయండి. సామాన్యుల జీవితాలు మారాలంటే అభివృద్ధి చూసి ఓటేయాలన్నారు. సంక్షేమం,అభివృద్ధి సమతూకం పాటించాలన్నారు.అలా కాకుండా చేయడం వలన ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందన్నారు.ఇవి ప్రజల జీవన విధానం మీద ఆధారపడతాయన్నారు. పలు వర్గాల ప్రయోజనాలకు భంగం కలుగుతుందన్నారు.రాష్ట్రంలో అందరికి సమన్యాయం జరుగకుండా అభ్యున్నతి ఎలా సాధ్యమవుతుందన్నారు.ఇవన్ని తాము ఆలోచించిన తరువాతే ప్రజలు ఒక స్థిర నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆర్థిక భవిష్యత్తు కాపాడే దిశలో ఆలోచన జరగాలన్నారు. పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని నేతలు ఆడుకుంటున్నారన్నారు. ఏపీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి(టీడీపీ, బీజెపీ, జనసేన)కు తాము మద్దతును ఇస్తున్నామన్నారు.

# చేనేతలకు కొత్త మగ్గాలు, మార్కెట్ సదుపాయం

**- మంగళగిరిలో చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తా - సొసైటీల ప్రతినిధులతో నారా లోకేష్**

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.. మంగళగిరి అంటేనే చేనేతకు ప్రసిద్ధిఅని చెబుతూ, ఒడిదుడుకుల్లో ఉన్న ఈరంగానికి చేయూతనిస్తామని ఆయన చెప్పారు.. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో చేనేత సొసైటీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడారు.. ఇప్పటికే మంగళగిరిలో వీవర్స్ శాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించటం జరిగిందని తెలిపారు. టాటా తనేరియాతో ఒప్పందం కుదుర్చుకుని సాంకేతిక పరిజ్ఞానానిన జోడించామనితెలిపారు. సరికొత్త డిజైన్స్‌ను తీసుకురావాల్సిన అవసరంఉందని అన్నారు.. అధికారంలోకి వచ్చాక చేనేతకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు.కొత్త మగ్గాలను తీసుకొచ్చి, మార్కెట్ సదుపాయాలను పెంచుతామని లోకేష్ హామీనిచ్చారు. కేంద్రంతో మాట్లాడి చేనేత రంగంపై జీఎస్టీ లేకుండా చేస్తామని తెలిపారు. చేనేతలను ప్రైవేటు కంపెనీలతో అనుసంధానించి, అవకాశాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.. ఆప్కోపై ఆధారపడకుండా, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. 'యువగళం' పాదయాత్ర సమయంలో ధర్మవరం, వెంకటగిరి చేనేత కార్మికులు పడుతున్న కష్టాలపై నాకు పూర్తి అవగాహన ఉందన్నారు. మగ్గాలను అప్‌గ్రేడ్ చేసి మెరుగైన కొత్త డిజైన్లు తీసుకొస్తామని చెప్పారు. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయభూమి వివాదాన్ని పరిష్కరిస్తామని లోకేష్ తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో వ్యాపారులు, రిటైల్ వ్యాపారులదీ కీలకపాత్రే అని చెప్పారు.. మన ప్రభుత్వం వచ్చాక మీరు అడిగినవి చేస్తానని తెలిపారు. కానీ ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. కాస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని తీసుకొస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల ఆదాయాన్ని రెట్టింపుచేయటంమే లక్ష్యమని లోకేష్ తెలిపారు.. గత ఎనినకల్లో ఓడిపోయినా, ప్రజలకు సేవ చేయాలన్న కసి, పట్టుదలతోనే మంగళగిరి ప్రజలను అంటిపెట్టుకుని సొంత నిధులతో సేవలందిస్తున్నానని చెప్పారు. అభివృద్ధి చేయాలనే తపన నాలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు.. మంగళగిరిలో పుట్టి పెరగకపోయినా, సొంత ఊరులా భావించే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ప్రజలకు శక్తిచందన లేకుండా సేవ చేస్తున్నానని తెలిపారు. ఈసందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, చెత్తపన్ను చెల్లించకపోతే చెత్తను తీసుకెళ్లటం లేదని, హోటళ్ల నుంచి నెలకురూ.3వేల చెత్తపన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వాహనాల నుంచి ఆశీలు వసూలు చేస్తున్నారనితెలిపారు. .'ప్రజాప్రభుత్వం' వ్యాపారులపై పన్ను భారం తగ్గిస్తామని లోకేష్ హామీనిచ్చారు.



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్, చిత్రంలో డాక్టర్ పెమ్మసాని తదితరులు

# స్వేచ్ఛగా పోలింగ్ జరిగితే పుంగనూరులో 'పెద్దిరెడ్డి' ఓటమి ఖాయం

**- మాఫియాల పొత్తులేకుండా నిలబడలేరు**

**- హత్యకు బలైనవారిచే పెద్దిరెడ్డి వికలాంగుడవుతారు**

**- రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

**అమరావతి, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ పార్టీ అధినేత చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అహంకారపూరితంగా నోరుపారేసుకుంటున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. పెద్దిరెడ్డి ఎన్నో హత్యలు చేయించారని, ఈ హత్యలకు బలైన కుటుంబాల చేతుల్లో ఎపుడో ఒకప్పుడు ఆయన వికలాంగుడవుతారేమో ఆయన ఆంతరాత్మ చెబుతున్నట్టుగా ఉందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. అందుకే పెద్దిరెడ్డి తన స్థితిని చంద్రబాబుకు అంటగట్టి నోరుపారేసుకుంటు న్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. రౌడీలు, మాఫియాలు , కళంకిత పోలీసుల పొత్తులేకుండా పెద్దిరెడ్డి పుంగనూరులో గెలవలేరనేది కొండంత సత్యమన్నారు. అందుకే 700 మందిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. ప్రతిపక్ష నేతల ఇల్లు, కార్యాలయాల ధ్వంసం చేయించారన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో హింసకు పాల్పడి, నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు.. పొత్తులు పెట్టుకున్నందుకు చంద్ర బాబును రాజకీయ వికలాంగుడన్న పెద్దిరెడ్డికి దమ్ముంటే.. ప్రధాని మోడీ పొత్తులపై ఆ మాట అనగలా? అని ప్రశ్నించారు. టిడిపి పొత్తులు బహిరంగ మని, జగన్ రెడ్డివి చీకటి పొత్తులు కాదా? అని ప్రశ్నించారు.. మాఫియాలతో కళంకితులతో జగన్ పొత్తుల సంగతి ప్రజలకు తెలుసు అని అనాననరు.. రావణ వధ కోసం శ్రీరాముడే వానరులతో పొత్తుపెట్టుకున్నారని అన్నారు.. దోపిడీ, నేరాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి ప్రజాకాంక్ష మేరకు టిడిపి పొత్తులు అని అన్నారు. వైసిపికి సత్తా ఉంటే పొత్తులపై ఎందుకు విషయం కక్కుతున్నారు? అంటూ అచ్చెన్నాయుడు నిలదీశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో టిడిపి తన ప్రచార జోరును పెంచింది.. కోటబొమ్మాళి మండలం కిట్టయ్యపేట, సోమనాథపురం, ఎండపేట, పట్టుపురం గ్రామాల్లో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పర్యటించారు.. సూపర్‌సిక్స్ పథకాలే టిడిపి కూటమిని అధికారంలోకి తెస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. ఇంటింటికీ కరపత్రాలను పంచి 'కూటమి'ని గెలిపించాలని అచ్చెన్నాయుడు ఓటర్లను అభ్యర్థించారు.. కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుతోపాటు పార్టీ ముఖ్య నాయకులు, 'కూటమి' నేతలు పాల్గొన్నారు.



బుధవారం టెక్కలి నియోజకవర్గంలో పర్యటించిన అచ్చెన్నాయుడు

# కడప పై కాంగ్రెస్ ఫోకస్

## పార్లమెంట్ బరిలో వైఎస్ షర్మిల

**కడప,ప్రభాత వార్త బ్యూరో మార్చి 20** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంభంలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ కడప పై పోకస్ పెట్టింది. కడప పార్లమెంట్ పై దృష్టి సారించిన హస్తం పార్టీ ఈ ఎన్నికల్లో ఇక్కడి నుండి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిళాను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. వైయస్ వివేకానందర రెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పై షర్మిళను పోటీలో దించితే అనుకున్న స్థాయిలో ఫలితాలు రాబట్టుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ పెద్దలు బావిస్తున్నారు. షర్మిళాకు వివేకానందరెడ్డి కుమార్తె సునీతా రెడ్డి కూడా సహకరిస్తుందని తద్వారా వివేకానంద రెడ్డిపై వస్తున్న సానుభూతిని తనకు అనుకూలంగా మలచుకుని ఆశించిన పలితం రాబట్టుకోవచ్చని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నేత ధృవీకరించారు. ముందుగా వివేకా నంద రెడ్డి కుమార్తె సునీత లేదా ఆమెతల్లి సౌబాగ్యమ్మ పోటీ చేస్తారని అనుకున్నప్పటికీ హస్తం పార్టీ పెద్దలు షర్మిళా వైపే మొగ్గు చూపినట్టు తెలిసింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా షర్మిళాను కడప వాసులు ఆదరిస్తారని కాంగ్రెస్ గట్టిగా నమ్ముతుంది. దీంతో ఎన్నికల్లో షర్మిళా పోటీ చేయడం దాదాపుగా ఖాయమైనట్లు పార్టీ వర్గాల సమాచారం. కడప పార్లమెంట్ ఎన్నికల చరిత్రలో వైయస్ కుటుంబానికి తిరుగులేదు. 1989లో మొదటి సారి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కడప పార్లమెంట్ స్థానంలో పోటీ చేసి ఎంపీ గా గెలిచారు.

అప్పటి నుండి ఇప్పటి వరకు వైయస్ కుటుంభం జైత్రయాత్ర కొనసాగుతుంది.

# తండ్రిపై తనయుడి దాడి, చికిత్స పొందుతూ మృతి

**నెల్లూరు క్రైమ్ 20, ప్రభాతవార్త** తన తల్లిపై తండ్రి కొడవలితో దాడి చేస్తూండడం చూస్తూ, అతనిని అడ్డుకునే ప్రయత్నంలో, తనయుడు తండ్రిపై కత్తితో దాడి చేసిన సంఘటన. బుధవారం ఇందుకూరుపేట మండలం, దేవిస్‌పేట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో బాధిత తండ్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఇందుకూరుపేట మండలం దేవిస్‌పేటలో నెల్లూరు ప్రసాద్(40), వెంకటరమణమ్మ దంపతులు జీవనం సాగిస్తున్నారు. గత కొద్దికాలం క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. దీంతో వెంకటరమణమ్మ భర్తను వదిలేసి, అదే గ్రామంలో మరోచోట తన ఇద్దరు పిల్లలతో కలిసి వేరుగా జీవిస్తోంది. ఈ క్రమంలో నెల్లూరు ప్రసాద్ భార్య వెంకటరమణమ్మ ఇంటి వద్దకు వచ్చి ఆమెతో గొడవపడి, తనవద్ద ఉన్న కొడవలితో దాడికి దిగాడు. ఆమెకు ఒంటిపై గాయాలు అయ్యాయి, ఈ గొడవను చూస్తున్న వారి కుమారుడు ఇద్దరిని సముదాయించేందుకు ప్రయత్నించాడు. అయితే వెంకటప్రసాద్ కుమారుడి మాట వినకపోవడంతోపాటు, భార్యపై పదేపదే దాడికి ప్రయత్నిస్తుండడంతో అతని కుమారుడు క్షణికావేశంలో ప్రసాద్‌పై కత్తితో దాడి చేశాడు.

తీవ్రగాయాలు పాలైన ప్రసాద్‌ని స్థానికులు నెల్లూరులోని ఓ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. సంఘటన సమాచారం అందుకున్న ఇందుకూరుపేట ఎస్సై వీరేంద్రబాబు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

# అధైర్యపడొద్దు అండగా మేమున్నాం: నారా భువనేశ్వరి

**- నిజం గెలవాలి కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలో పర్యటించిన భువనేశ్వరి**

- అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపిద్దాం అంటూ పిలుపు



**రాయచోటి, మార్చి 20, ప్రభాత వార్త :** అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపించుకోవాలని నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం పట్టణంలోని రాజుల కాలనీలో టిడిపి కార్యకర్త ఎం. రవీంద్రరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఆమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున చేరుకొని స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మనోవేదనతో రవీంద్రరాజు మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై నారా భువనేశ్వరి విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సిన వచ్చిందన్నారు. కక్ష్య సాధింపు చర్యలతోనే అనేక మందిని అక్రమ అరెస్టులకు గురి చేసి మానసిక క్షోభకు గురి చేశారన్నారు. రానున్న రెండు నెలల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి నిర్భయంగా ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడును సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను కూడా రాయలసీమ పౌరుషం కలిగిన బిడ్డనని, ఎటువంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని, వైసిపి ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మీ అందరి కృషితో ముందుకు వెళతానని ఆమె స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు ప్రజలకు మేలు చేసే వ్యక్తి గాని కీడు చేసే వ్యక్తి కాదని, జగన్‌మోహన్‌రెడ్డి కక్ష్య సాధింపులతోనే అక్రమ అరెస్టులు చేసినప్పటికీ తప్పు చేసినట్లు నిరూపించ లేకపోయారని విమర్శించారు.

# తిరుమల సమాచారం

## తెప్పపై విహరించిన సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో సాయంసంధ్యవేళ చల్లటిగాలులు వీస్తుండగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి బుధవారం సాయంత్రం తెప్పపై విహరించారు. తిరుమల ఆలయానికి ఉత్తరభాగాన వున్న పవిత్ర పుష్కరిణిలో ప్రత్యేకంగా నిర్మించిన తెప్పపై సాయంత్రం స్వామివారిని ఆలయ అర్చకులు కొలువుదీర్చారు. ఇక్కడ వేదోక్తంగా మంత్రోచ్ఛరణ చేసి, కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలించారు. ఇలా స్వామివారు పుష్కరిణిలో మూడు ప్రదక్షణలు చేస్తూ భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు స్వామివారిపై భక్తిసంగీతాలను ఆలపించారు. భక్తులు తమదైన రీతిలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా గోవింద నామాలతో పులకించారు. గృహస్థభక్తులు కూడా తెప్పోత్సవాలను వీక్షించి ముగ్ధులయ్యారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ,టిటిడి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్సు విభాగం సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు. పుష్కరిణి చుట్టూ దశావతారాలు విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకున్నాయి.

## నడకమార్గాల్లో భక్తుల భద్రతకు టిటిడి సిద్ధం !

**- అదనపు భద్రత సిబ్బందితో గస్తీ**



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలోని అలిపిరి -తిరుమల కాలినడక మార్గంలో మళ్ళీ తాజాగా ఎలుగుబంటి కదలికలు గుర్తించడంతో టిటిడి అప్రమత్తమైంది. గత ఏడాది చవిచూసిన విషాద ఘటనలు, వరుసగా కాలినడక మార్గాల్లో చిరుతలు, ఎలుగుబంటి సంచారంతో భక్తులు హడలిపోయారు. ఏకంగా మూడునెలలు భక్తులకు పూర్తిరక్షణ కల్పించారు. పలు చర్యలు తీసుకున్నారు. గత ఐదునెలలుగా ప్రశాంతంగా ఉన్న కాలినడక మార్గంలో తాజాగా ఎలుగుబంటి కనిపించడంతో టిటిడి అటవీశాఖ కూడా అప్రమత్తమైంది. భక్తుల భద్రతకు రెండు ప్రధానమైన అంశాలపై దృష్టి సారించారు. సిసి కెమెరాల పుటేజీలో ఎలుగుబంటి సంచారం గుర్తించారు. నడకదారి భక్తులను వందమంది లెక్కన గుంపుగా భద్రత సిబ్బంది గట్టి బందోబస్తు నడుమ అనుమతించేలా నిర్ణయించారు. ప్రతిరోజూ అలిపిరి కాలినడక మార్గంలోనే 20వేలమంది వరకు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కొండకు చేరుకుంటున్నారనేది టిటిడి వర్గాల సమాచారం.

## తిరుమలకు చేరుకున్న నారా లోకేష్ కుటుంబం

- స్వామిసన్నిధిలో నేడు దేవాన్ష్ పుట్టినరోజు

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి యువనేత ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కుటుంబంతో కలసి బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. గురువారం (నేడు) ఆయన కుమారుడు నారా దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా కులదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. అంతేగాక ప్రతి ఏడాది స్వామివారి సన్నిధిలో ,అన్నప్రసాదం భవనంలో దేవాన్ష్ పేరున భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు విరాళాలిస్తారు. స్వయంగా వీళ్ళంతా కలసి భక్తులకు అన్నప్రసాదాలను వడ్డిస్తారు. బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్న నారా భువనేశ్వరి, నారా లోకేష్, నారా బ్రాహ్మణి, దేవాన్ష్‌తో బాటు కుటుంబసభ్యులకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఎన్నికల కోడ్ అమలుతో అధికారులు ఎవరూ వీరిని కలవలేదు. గురవారం స్వామివారి దర్శనంలో పాల్గొని అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తారు.


## అలిపిరి నడకమార్గంలో మళ్లీ ఎలుగుబంటి !

**- ట్రాప్ కెమెరాల్లో గుర్తించిన అటవీశాఖ**

**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవికాలం కావడంతో అడవుల్లోని వన్య ప్రాణులు ఆహారం, తాగునీటికోసం జనా వాసంలోకి వచ్చేస్తున్నాయి. గత ఏడాది మూడునెలలు అలిపిరి కాలినడకమార్గంలో చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో హడలిపోయిన శ్రీవారి భక్తులు మళ్ళీ ఇప్పుడు నడకమార్గంలో ఎలుగుబంటి కదలికలు గుర్తించడంతో ఎప్పుడు ఎటు వస్తుందోనని భక్తులు హడలిపోతున్నారు. అటవీప్రాంతంలో కాలినడక మార్గానికి అనుబంధంగా ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాల్లో దీన్ని గుర్తించారు. ఇప్పుడు ఎలుగుబంటి కదలికలు నిశితంగా గమనిస్తూ దాన్ని పట్టివేయడానికి ప్రత్యేక బోన్లు ఏర్పాటు చేసే దిశగా అటవీఅధికారులు ముందుకు కదలుతున్నారు. చిరుతపులులు, ఎలుగుబంట్లు సంచారం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో 7వ మైలు నుండి మొదటిఘాట్‌రోడ్డు కలిసే లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఇప్పటికే హైఅలర్ట్‌జోన్‌గా టిటిడి ప్రకటించి తగిన విధంగా భద్రతను కట్టుదిట్టం చేసింది. కాలినడక భక్తులను గుంపులుగా పంపడం, వారితో బాటు భద్రత సిబ్బందిని నియమించడం తెలిసిందే. అయినా నడకదారి పూర్తిగా దట్టమైన అటవీప్రాంతం మధ్యలో ఉండటంతో వన్యప్రాణులు ఆహారం, తాగు నీటికోసం ఇటుగా వచ్చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఎలుగుబంటి కదలికలపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బుధ వారం అటవీ, విజిలెన్స్ సిబ్బందిని అప్రమత్తం చేసి సూచనలు చేశారు. సోమ,మంగళవారాలు రాత్రివేళల్లో గాలిగోపురం నుంచి 7వ మైలు వరకు, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం మార్గంలో ఎలుగుబంటి సంచరిం చినట్లు సిసి కెమెరాల పుటేజీ గుర్తించారు. దీంతో ఇప్పుడు భక్తులను రక్షణ కల్పించేందుకు చర్యలు తీసు కుంటున్నారు.

## ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం

- ఏప్రిల్ 16న అంకురార్పణ, 22న కల్యాణం
- తలంబ్రాలు ప్యాకింగ్‌కు 300మంది శ్రీవారిసేవకులు



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండరామ ఆలయంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా స్వామివారి కల్యాణోత్సవం రోజు అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేసేందుకు, భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు 2వేలమంది శ్రీవారి సేవకులు అవసరమని, అందుకు తగ్గట్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఆలయం ఆవరణలో ఎండ వేడిమినుండి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్‌పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్ళు ఏర్పాటుచేయాలన్నారు. ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలపై బుదవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్ఇలు, డిప్యూటీ ఇఒలతో కలసి ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. ఒంటిమిట్ట కోదండరాముని ఆలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణ, 17న శ్రీరామనవమి పర్వదినం ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 22న స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటినుంచే ప్రణాళికాబద్దంగా సిద్ధం చేయాలన్నారు.

వార్త


చేయబోయే పని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.

-సెక్కర్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలోఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే అన్నంపెట్టే రైతన్నలు ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగి కృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందలుకాదు వేల సంఖ్యలో ఆత్మాహుతైపోతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుసంక్షేమమే తమ ధ్యేయమని, అందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆయా రాష్ట్రాల పెద్దలు, అటు కేంద్రపెద్దలు ఎన్ని మార్లు ప్రకటించినా మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలంగాణలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా లాంటిపథకాలు ప్రవేశపెట్టడంతో రైతులకు కొంత ఊరట కలిగించినమాట వాస్తవమే. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వాటిని పేరుమార్చో మరోరకంగానో కొనసాగించడమే కాదు మరింతగా పెంచి అందిస్తామని హామీలిచ్చారు. రైతు భరోసా కింద ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి డబ్బు బ్యాంకుల్లో వేసే కార్యక్రమం ప్రారంభించారు. రుణమాఫీ ఈ కసరత్తు చేస్తున్నట్లు చెపుతున్నారు. ఇప్పుడే కాదు అంతకుముందు ప్రభుత్వాలు కూడా స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద వేలాది కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చారు. అయినా రైతుల పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా రోజురోజుకూ మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగం ఒక పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఇప్పుడు తాజాగా తలెత్తుతున్న శక్తికి మించిన అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి శ్రమంతా చేసిన తర్వాత తీరా నోటికి అందే సమయంలో గత మూడురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు తుడిచిపెట్టుకొని పోవడంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పిట్టల్లా రాలిపోతున్నారు. ఒకవైపు అప్పుల భారం, మరోవైపు పంటల పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆదిలాబాద్, హన్మకొండ జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత శనివారం నుండి మొదలైన అకాల వర్షాలు రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. వడగండ్లతో కూడిన వర్షాల వల్ల దాదాపు యాభైవేల ఎకరాలకుపైగా నోటికి అందనున్న పంటను ధ్వంసం చేశాయి. నష్టం వందకోట్లపైనే ఉండొచ్చని అధికార వర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇక మామిడి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. యేడాదంతా కష్టపడి శ్రమంతా చేసి పెట్టుబడి అంతా పెట్టి మరో రెండు నెలల్లో పండ్లు చేతికి అందుకోనున్న దశలో ఈ అకాల వర్షాలతో పూతలు, పిందెలు, మరికొన్ని చోట్లకాయలు కూడా భారీగా రాలిపోయాయి. మార్చి మూడో వారంలోనే ఈపరిస్థితి ఉంటే ఏప్రిల్, మేలో ఎలా ఉంటుందోననే ఆందోళన రైతుల్లోనెలకొన్నది. వారిలో ఆత్మ స్థైర్యం కలిగించాల్సిన అవసరం ఉన్నది. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన తరుణమిది. ఇలాంటి సమయంలో సబ్సిడీలు, మాఫీలు ఇచ్చి రైతులను భిక్షగాళ్లుగా మారుస్తున్నారని కొందరు విమర్శలు చేసేవారు ఉన్నారు. ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేయడానికి కూడా వెనుకాడడం లేదు. కానీ ఒక్కవిషయం దేశంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాల కింద ఎన్నిలక్షల కోట్లు మాఫీలు ఇస్తున్నారో, సబ్సిడీలు అందచేస్తున్నారో పెద్దలకు తెలియంది కాదు. ఖాయిలాపడ్డ పరిశ్రమల యాజమాన్యాలకు ఎంతటి చేయూతనిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అలా ఇవ్వడం తప్పని చెప్పడం లేదు. అదే సిద్ధాంతాన్ని ఇక్కడ కూడా వర్తింప చేయడం ధర్మసమ్మతం. వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందివ్వడంలో మనదేశం చాలా వెనుకబడి ఉందనే విషయం వాస్తవం. జపాన్, అమెరికా వంటి దేశాలు అత్యంత ప్రోత్సాహకాలు ప్రకటించి రైతును ఆదుకుంటున్న విషయం అందరికి తెలిసిందే. ఒక పక్క అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్పత్తుల్లో నిమగ్నమవుతుంటే మనదేశంలో అంతంత మాత్రం ప్రోత్సాహకాలతో కాలం వెళ్లిన పద్ధతులతో పోటీపడాలని ఆశించడం ఎంత సమంజసమో ఆలోచించాలి. ప్రధానంగా ప్రకృతి కన్నెర్ర చేసినా తట్టుకొని అన్నదాతలు బయటపడగలుగుతున్నారు. కానీ తోటి మనిషి చేస్తున్న దగా నుంచి కోలుకోలేకపోతున్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకం కావడంతో విత్తిన తర్వాత మొలకెత్తకపోవడం, మొలిచినా తీరా పంట దిగుబడులు రావాల్సిన సమయంలో కాపు లేకపోవడంతో రైతులు కృంగిపోతున్నారు. ఏమి చేయాలో తెలియడం లేదు. ఎవరికి ఫిర్యాదు చేయాలో వారికి అర్థం కాదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. రైతుల్లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతున్నది. ఇది ఏమాత్రం దేశానికి క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యుపాశం పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత నాయకులందరిపైనా ఉంది.

కోపం పట్టుపురుగు లాంటిది. ఆకుల మనల్ని తిన్న తర్వాతనే ఆవేశమనే దారాన్ని బయటకు కక్కుతుంది.



ఫ్రాంక్లిన్

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస


# ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం ఎంతో కీలకం

**ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందినవారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానం లేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నమయ్యారు. కొత్త నియమితులైన కమిషనర్లు త్వరలో జరగనున్న జనరల్ ఎలక్షన్ను సజావుగా సమర్థంగా నిర్వహిస్తారని ఆశిద్దాం.**



అన్నవరపు బ్రహ్మయ్య, సీనియర్ పాత్రికేయులు

ప్రజాస్వామ్యంలో ప్రజలే(ప్రభువులు. ప్రజలు తమ సర్వసత్తాక హక్కును ఎన్నికలసమయంలోనే ప్రతినిధులకు దఖలు చేస్తారు. ఎన్నికల ప్రక్రియను నిర్వహించే బాధ్యత ఎన్నికల సంఘానిది. ప్రజాస్వామ్య పరిరక్షించడంలో ఎన్నికల సంఘం పాత్ర చాలా కీలకమైనది. ప్రజల మనోభావాలకు అనుగుణమైన ప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించాలి. ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం లేకుండాపోతుంది. అయితే ప్రస్తుతంఎన్నికల సంఘం కమిషనర్ల ఎంపిక విధానం పట్ల విమర్శలు వస్తున్నాయి. విమర్శలు పట్టించుకోకుండానే ప్రధానమంత్రిమోడీ ఖాళీగా ఉన్న రెండు ఎన్నికల కమిషనర్ల పోస్టులలో జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ అనే ఉన్నతాధికారులను నియమించినట్టు ప్రకటించారు. భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్లో ఎన్నికల సంఘం ఏర్పాటుకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఈ ఆర్టికల్ 324లో ఎన్నికల సంఘం స్వతంత్ర, నిష్పక్షపాత పనితీరును పరిరక్షించడానికి నిర్ధారించే నిబంధనలను నిర్దేశించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్కు పదవీకాలానికి భద్రత కల్పిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించాలంటే ఎటువంటి పద్ధతులను అవలంభిస్తారో ఎన్నికల కమిషనర్ను తొలగించాలన్నా అదే పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. మరో మాటలో చెప్పాలంటే, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత కారణంగా, ప్రత్యేక మెజారిటీతో పార్లమెంటు ఉభయ సభలు చేసిన తీర్మానం ఆధారంగా మాత్రమే రాష్ట్రపతి అతన్ని తొలగించడం సాధ్యం అవుతుంది. 1950 జనవరి 25న రాజ్యాంగం ప్రకారం భారత ఎన్నికల సంఘం ఏర్పడింది. ఇది శాశ్వత రాజ్యాంగ సంస్థ. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల కమిషనర్గా ఒకే వ్యక్తి బాధ్యతలు నిర్వహించినప్పటికీ ఎన్నికల కమిషన్గా ఒకసారి నియమితులైన తర్వాత తన సర్వీసులను ఎవరి దయాదక్షిణ్యాలపై ఆధారపడకుండా నిస్పాక్షికంగా నిర్వహించడానికి ఈ ఏర్పాటు చేశారు. మొదట్లో ఒక కమిషనరు ఉండేవాడు. 1989 అక్టోబరు 16న మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించారు. అయితే అది కేవలం 1990 జనవరి 1వరకు మాత్రమే కొనసాగింది. మళ్లీ 1993 అక్టోబరు 1న ఈ నియమకాలు జరిగాయి. అప్పటి నుండి ముగ్గురు సభ్యుల కమిషను బాధ్యతలు నిర్వహిస్తూ వస్తుంది. రాష్ట్రాలకు చెందిన ఎన్నికల కమిషనర్లను ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సులపై తప్ప ఇతర విధానాల ద్వారా తొలగించలేరు. అయితే 324 ఆర్టికల్లో రాజ్యాంగం ఎన్నికల కమిషన్ సభ్యుల అర్హతలను (చట్టపరమైన విద్యా, పరిపాలనా, లేదా న్యాయపరమైన) విధానాన్ని నిర్దేశించలేదు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను పార్లమెంటుకు అప్పగించింది. 1990వ సంవత్సరం వరకు ఎన్నికల సంఘం ప్రధాన అధికారిని పార్లమెంటు సూచన మేరకు భారత రాష్ట్రపతి నియమిస్తూ వచ్చారు. ప్రధాన మంత్రి అధ్యక్షతతో కూడిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ





మూర్తి, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా అత్యధిక సభ్యులు కలిగిన ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యుడుతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల అధికారి, ఇతరు ఇరువురు సభ్యులను ఎంపిక చేస్తే వారిని రాష్ట్రపతి నియమించే విధంగా ఉండాలంటూ ఎన్నికల సంస్కరణలలో భాగంగా 1990 దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్ల సూచన చేసింది. ఎన్నికల కమిషన్కు చెందిన చీఫ్ ఎలక్షన్ కమిషన్, ఎలక్షన్ కమిషనర్లను కొలిజియం విధానంలో నియమించాలని కోరుతూ 2015వ సంవత్సరంలో అనూప్ బరన్వాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సంస్కరణ కమిషన్లు చేసిన సూచన ఆర్టికల్ 142కు అనుకూలంగా ఉందా? లేదా? అని సుప్రీంకోర్టు పరిశీలించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతోకీలకమైన చీఫ్ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకం గౌరవంగా ఉండాలని వ్యాఖ్యానించింది. అందువల్ల ఎలక్షన్ కమిషనర్లకు సంబంధించి పార్లమెంటులో నిర్దిష్టమైన చట్టం చేయాలని, అంతవరకు సంస్కరణ కమిషన్ల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లుకు డిసెంబరు 12వ తేదీన రాజ్యసభ ఆమోదం తెలుపగా, శీతాకాల సమావేశాలలోనే లోక్సభ ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లులో 1990లో దినేష్ గోస్వామి కమిషన్, 2015వ సంవత్సరంలో లా కమిషన్లు సూచనచేసినట్లుగా ఎలక్షన్ కమిషనర్ నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సభ్యునిగా పేర్కొనకుండా ప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ప్రధానమంత్రి అధ్యక్షతన పేర్కొన్నారు. నియామక కమిటీలో ప్రధాన న్యాయమూర్తికి స్థానం కలిపించక పోవడమే కాకుండా ప్రధాన మంత్రి సూచించిన మరో కేంద్ర మంత్రి సభ్యునిగా నియమించడం వల్ల ఎలక్షన్ కమిషనర్ల నియామకంలో అధికారపార్టీ పక్షపాతం చూపించే అవకాశం ఉంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ముందు కేంద్ర న్యాయశాఖ మంత్రితో కూడిన సెర్చ్కమిటీ ఎన్నికల కమిషనర్లగా నియమించడానికి అర్హతకలిగిన అధికారుల జాబితాలను రూపొందిస్తుంది. ఆ జాబితాను ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీకి సమర్పిస్తుంది. ప్రస్తుతం ఖాళీలను పూర్తి చేయడానికి సెర్చ్ కమిటీ 200 మంది అధికారుల దరఖాస్తులు పరిశీలించిన తర్వాత పంపిన అయిదుగురు అధికారులలో ఇరువుని ప్రధాన మంత్రి కమిటీ ఎంపిక చేసింది. అయితే ఆరోపణలను పట్టించుకోకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇరువురు సెక్రటరీ స్థాయి అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తూ మార్చి 14వ తేదీఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్షన్ కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాన మంత్రితో కూడిన ముగ్గురు సభ్యులలో ఇరువురు అధికార పార్టీకి చెందిన వారు కావడం వల్ల కమిషనర్ల ఎంపికలో ఏదైనా పక్షపాతం కనిపించినా నియమితులైన అధికారులు చిత్తశుద్ధి కలిగినవారైతే ఎటువంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకానికి నిర్దిష్టమైన విధానంలేకపోయినా ఎన్నికల కమిషనర్లుగా పని చేసినవారు ఎన్నో ప్రజామోదమైన సంస్కరణలను అమలు చేశారు. 1990నుంచి 1996 సంవత్సరం వరకు భారత ఎన్నికల కమిషనర్గా పనిచేసిన టి.ఎన్.శేషన్ రాజకీయ పార్టీలను, ఆ పార్టీలనేతలకు సింహస్వప్నమయ్యారు. కొత్త నియమితులైన కమిషనర్లు త్వరలో జరగనున్న జనరల్ ఎలక్షన్ను సజావుగాసమర్థంగా నిర్వహిస్తారని ఆశిద్దాం. ●

# గాజాలో తరుముకొస్తున్న కరవును ఆపేదెలా?

డి.జె.మోహన రావు

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ 2024 మార్చి 18న విడుదల చేసిన నివేదిక ప్రకారం గాజాలో మారణహోమం ఆగకపోతే మే నెల 2024 నాటికి పాలస్తీనా లోని గాజా ఉత్తర ప్రాంతం కరవుకోరల్లో చిక్కుకుంటుందని అలాగే మిగిలిన ప్రాంతం కూడా ప్రమాదకరంగా మారబోతుందని హెచ్చరించింది. కరవు పరిస్థితులను గుర్తించడంలో మిలియన్ల మంది ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రతిస్పందనను తెలియచేయడంలో ఐపిసి కీలకపాత్ర పోషిస్తుంది. ఐపిసి ప్రకటన గాజా ప్రజలు ఎదుర్కొంటున్న భయంకరమైన పరిస్థితిని ఎత్తిచూపింది. సంక్షోభానికి ముందు గాజాలో జనాభాకు సరిపోయినంత ఆహారం ఉండేది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో 0.8శాతం మంది మాత్రమే తీవ్రమైన పోషకాహార లోపంతో ఉండేవారు. ఉత్తర ప్రాంతాలలో ఈ ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 12.4 శాతం, 16.5శాతం మధ్య ఉంది. ఇప్పుడు ప్రజలు చనిపోతున్నారు. ఇంకా చాలామంది అనారోగ్యంతో ఉన్నారు. బయట నుండి ఎక్కువ ఆహారాన్ని అనుమతించకపోతే మిలియన్ మందికిపైగా ప్రజలు ఆకలి విపత్తు ఎదుర్కొంటారు. గాజాలో సగం మంది సుమారు 10లక్షల ప్రజలు ఆహార భద్రతను కలిగిలేరు. ఉత్తర భాగం జనాభాలో 70 శాతం అంటే సుమారు 2,10,000 మంది కరవు విపత్తులో భాగం అవుతారు. మానవతా సంస్థలు పంపించే ఆహారంతో కూడిన ట్రక్కులను గాజాలోనికి పంపించకుండా మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్ దళాలు ఈ విపత్తుకు కారకులవుతారు. ఇప్పటికీ ఈ ప్రాంతాలలో సరిపడినంత తాగునీరు లభ్యం కావడంలేదు. పిల్లలు తినడానికి పెద్దలు తమ భోజనాన్ని తగ్గిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి వేలాది మంది జీవితాలు, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను



చూపుతుంది. తీవ్రమైన పోషకాహార లోపం వలనఇతరేతర అంటువ్యాధులు సోకి పిల్లలు మరణిస్తున్నారు. పరిశుభ్రత, పారిశుధ్య సేవల లోపం దీర్ఘకాలిక ప్రభావాలు చూపిపిల్లలు మొత్తం ఎదుగుదలను నిరోధిస్తుంది. కరవు పరిస్థితుల్లో గాజా ప్రాంతంలో ప్రాణాలను రక్షించే శస్త్రచికిత్సలు లేకపోవడం, అవయవాలను కోల్పోయే జనాలు, కేన్సర్ డయాబెటిస్తో బాధపడుతున్న రోగులు, జన్మనిచ్చిన తల్లులు, నవజాత శిశువులు, అందరూ ఆకలితో బాధపడటం దానిని వెంటాడే వ్యాధుల నుండి కోలుకోవడానికి ప్రయత్నించడం కరవు పరిస్థితుల్లో కలగొచ్చు. కరవు రాకుండా ఉండాలంటే ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాలి. గాజాలోని అన్ని కీలకమైన ఆస్పత్రులలో మరింత పోషకాహారం, స్థిరీకరణ కేంద్రాలను జోడించాల్సిన అవసరం ఉంది. స్థానికంగా పోషకాహార లోపాన్ని నివారించడానికి స్వచ్ఛంద కమ్యూనిటీలకు మద్దతు అవసరం. గాజా స్ట్రిప్కు మానవతావాద అందుబాటు పునరుద్ధరించేందుకు కృషిచేయాలి. ఆహారం, నీరు, మందులు, పౌరులకు రక్షణ, అలాగే ఆరోగ్యం, నీరు, పారిశుధ్య సేవలు, విద్యుత్, డీజిల్ ఇతర ఇంధనాలు పునరుద్ధరించడానికి అందించడానికి అన్ని ప్రయత్నాలుచేయాలి. ఆహారం, మందులు, స్పెషలిస్ట్ న్యూట్రిషన్ ఉత్పత్తులు, ఇంధనం ఇతర అవసరాలకు మాత్రమే పరిమితం కాకుండా తగినన్ని సహాయ వస్తువుల నిరంతర సరఫరానిమొత్తం గాజాస్ట్రిప్లో రోడ్డుమార్గంలో ప్రవేశించడానికి తరలించడానికి అనుమతించబడాలి. అవసరమైన వస్తువుల పరిణామానికి అనుగుణంగా వాణిజ్య వస్తువుల ట్రాఫిక్ను కూడా పూర్తిగా పునరుద్ధరించాలి. చిన్న పిల్లలకు, గర్భిణీ, పాలిచ్చే స్త్రీలకు, దీర్ఘకాలికంగాఅనారోగ్యంతో ఉన్నవారికి, వృద్ధులకు కాంప్లిమెంటరీ ఫుడ్స్ మైక్రోన్యూట్రియెంట్ సప్లిమెంట్లను అందించాలి. సాధ్యమయ్యే చోట మార్కెట్ సదుపాయాలు కల్పించాలి. హార్టికల్చర్, చేపలు పట్టడం వంటి ఆహార ఉత్పత్తివ్యవస్థలను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలి. అన్నింటికీ మించి యుద్ధం ఆగడానికి ఐక్య రాజ్యసమితితోపాటు ప్రాపంచిక దేశాలు ప్రయత్నించాలి. ●



# ప్రజావాక్కు

## మాతృభాషనే అమలు చేయాలి

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. అందుకు అనుగుణంగా వచ్చేవిద్యాసంవత్సరం నుంచేఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించడానికి, ఆంధ్రప్రదేశ్ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యా బోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎసి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్ లోపాలను సవరించాలని డిఈడి, బిఈడి, అభ్యర్థులకు న్యాయంచేయాలి. టెట్ పేపర్ రెండు తెలుగు భాషా పండితులకు సంబంధంలేని సోషల్ సబ్జెక్టు టెట్లో 60మార్కులు ఉండటం వల్ల చాలా నష్టపోతున్నారు. ప్రతిసారి టెట్విషయంలో నష్టం జరుగుతుంది. భాషా పండితులకోసం స్పెషల్ టెట్ తెలుగు పేపర్ మూడు నిర్వహించాలి. పేపర్ 1 నుంచి 8వ తరగతిలోపు పేపర్ 2లో 10వ తరగతి లోపు ఉండేలా చూడాలి. టెట్ లోపాలు సవరించి న్యాయం చేయాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

## బృహత్తరమైన తీర్పు

సుప్రీంకోర్టు బృహత్తరమైన తీర్పును వెలువరించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వివిధ పార్టీలకు సంబంధించిన బాండ్ల వివరాలు పేర్లతో సహా బయటపెట్టాలి అని చెప్పడమే ఆ మహత్తర తీర్పుకు కారణం. అయితే మేము చెప్పేవరకు ఆ పని చేయరా అంటూ కోర్టు కొంత అసహనం వ్యక్తం చేయడం ఇక్కడ గమనించదగ్గ అంశం.

-భారత అవినాష్, జనగామ

## ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికలకోడ్ నియమాలు ఉల్లంఘించినందుకు కొన్ని చోట్ల విఆర్వోలను, వాలంటీర్లను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి. మధ్యాహ్న భోజన పథకం కొరకు పంపిణీ చేసే గ్రుడ్లపై నిర్దిష్ట దశ రంగు కోడ్ మాత్రమే ఆమోదించబడుతుంది. ఎలాంటి స్టాంప్ ఉండకూడదు. చిక్కీలుఇప్పటికే పంపిణీ చేయబడినందున, రేపర్ లేకుండా చిక్కీలు పిల్లలకు పంపిణీ చేయాలి. తొలగించబడిన చిక్కీరేపర్లను సేకరించిసురక్షితంగా పారవేయాలి. అలాగే బియ్యం సంచులను, రాగి, బెల్లం పొడులు కవర్లను సురక్షితంగా పారవేయాలి. పాఠశాలలో వివిధ పథకాలకి సంబంధించిన పోస్టర్స్ తొలగించాలి. టాబ్ల స్టిక్కర్లు తొలగించాలి. ఎన్నికల నియమావళి ఉన్నంతవరకు విద్యార్థులు బెల్టులు ధరించరాదని తెలపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఒకే దేశం ఒకే ఎన్నిక

ఒకేదేశం ఒకే ఎన్నిక ద్వారా జమిలిఎన్నికలు జరపాలనుకోవడం అభినందించదగ్గదే. అయితే వివిధ రాష్ట్రాల్లో విస్తీర్ణం, ఓటర్లు తక్కువగా ఉన్నా చట్టసభ స్థానాలు ఎక్కువగా ఉన్నాయి. వివిధ కులాల రిజర్వేషన్ల శాతం, ప్రభుత్వ ఉద్యోగుల నియామకం, పదవీ విరమణ వయస్సు, కరవు భత్యం, కిస్తీలు, విద్యుత్, రవాణా చార్జీలు, ఉన్నత విద్యాభ్యాస రుసుములు వంటి ఎన్నో రాష్ట్రానికి, రాష్ట్రానికి పొంతన లేకుండా ఉన్నాయి. ఒకే కులం ఓ రాష్ట్రంలో ఉన్నత, పక్క రాష్ట్రంలో వెనుకబడిన లేదా మరో వర్గం పరిధిలో ఉండడంతో సామాజిక సమతుల్యం బీటలు వారుతున్నాయి. వ్యత్యాసాలన్నీ సరిచేసి ఒకే ప్రజా, ఒకే దేశం ప్రజా హక్కులను పరిగణనలోకి తీసుకొని జమిలి ఎన్నికలపై నిర్ణయం ప్రకటిస్తే బాగుంటుంది.

–యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## మంచినీళ్ల అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్లవ్యాపారం నడుస్తుంది

-కె.సతీష్రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

# మానవ మనుగడ అడవుల సంరక్షణతోనే

డాక్టర్ పి.ఎస్.చారి

భూమిపై జీవన చక్రాన్ని సమతుల్యం చేయడానికి అడవుల విలువలు, ప్రాముఖ్యత సహకారం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ 1971 నుండి అంతర్జాతీయ అటవీ దినోత్సవం అడవుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి జరుపుకుంటారు. భూమి, భౌగోళిక ప్రాంతంలో 4.06 బిలియన్ హెక్టార్లు (31 శాతం) అడవులు ఉన్నాయి. అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2024 నినాదం 'అడవులు ఆవిష్కరణ, మెరుగైన ప్రపంచానికి కొత్త పరిష్కారాలు' అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి కొత్త సాంకేతిక పురోగతులు అవసరం. ప్రతి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నాడు చెట్ల పెంపకం ప్రచారాల వంటి అడవులు చెట్లతో కూడిన కార్యకలాపాలను నిర్వహించడానికి స్థానిక, జాతీయ, అంతర్జాతీయ ప్రయత్నాలను చేపట్టడానికి దేశాలు ప్రోత్సహించబడతాయి. అడవులు మనకు ఆక్సిజన్, ఆశ్రయం, ఉద్యోగాలు, నీరు, పోషణ, ఇంధనాన్ని అందిస్తాయి. చాలా మంది ప్రజలు అడవులపై ఆధారపడి ఉన్నందున, సొంత భవిష్యత్తును కూడా నిర్ణయించవచ్చు. అడవులు భూమి ఆక్సిజన్లో దాదాపు 28శాతం ఉత్పత్తి చేస్తాయి. వర్షపాతాన్ని ప్రోత్సహించడం, శబ్దకాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం, భారీ గాలుల నుండి గాలి అవరోధంగా పని చేయడం, తేమను అందించడం ఉష్ణోగ్రతలను తగ్గించడం మొదలైనవాటి ద్వారా పర్యావరణాన్ని రక్షించడంలో అడవులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అడవులు లేకపోతే మనకు స్వచ్ఛమైన గాలి ఉండదు. తాగునీరు, జీవించడానికి అవసరమైన చాలా ఆహారం ఉండదు. అందుకే వాటికి రుణపడి ఉంటాం. ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ ఫారెస్టర్స్ అనేది యునైటెడ్ నేషన్స్ ఫుడ్అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రధాన ప్రచురణ 2022లో ప్రపంచంలో మొత్తం అటవీ ప్రాంతంలో 420 మిలియన్ హెక్టార్లను కోల్పోయిందని నివేదించింది. అటవీ నిర్మూలన కారణంగా గత 30 ఏళ్లలో అటవీ నిర్మూలన రేటు క్షీణిస్తున్నప్పటికీ, 2015, 2020 మధ్య ప్రతి సంవత్సరం 10 మిలియన్ హెక్టార్లు అడవులుపోతున్నాయి. ఇది అడవులలో నివసించే 68శాతం క్షీరద జాతులు, 75శాతం పక్షి జాతులు, 80 శాతం ఉభయచర జాతులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. అటవీ నిర్మూలన నుండి అటవీ జీవవైవిధ్యం ముప్పులో ఉంది. 1960 నుండి నివేదించబడిన30 శాతం కొత్త వ్యాధులకు అటవీ నిర్మూలన భూ వినియోగ మార్పులే కారణమని నివేదిక పేర్కొంది. ఆహారం కోసం ప్రపంచ డిమాండ్ ఇప్పుడు 2050 మధ్య 50 శాతం పెరుగుతుంది. భద్రత, ఆహార స్థిరత్వాన్ని పెంచడానికి మరిన్ని పంటలు అవసరం. అటవీ నిర్మూలనను నివారించడానికి అటవీ అనుకూల వ్యవసాయ విధానాలు దీనికి అవసరం. ప్రపంచంలోని 33 శాతం కంటే ఎక్కువ అతి పెద్ద నగరాలకు అడవులు తాగునీటిని అందచేస్తున్నాయి. గ్రామీణ, పట్టణ, ఆరోగ్యం అభివృద్ధికి అవసరమైన వనరుల నాణ్యత అటవీ నిర్వహణతో ముడిపడి ఉంది. ప్రపం



చంలోని పునరుత్పాదక శక్తిలో 40శాతం అడవులు అందచేస్తున్నాయి. అందువల్ల అడవుల క్షీణతను తగ్గించడానికి మొక్కల ఇంధనాన్ని మరింత స్థిరమైన పద్ధతిలో పొందడం అవసరం. మంచి అటవీ నిర్వహణ వాతావరణ మార్పులకు సంబంధించిన ప్రకృతి వైపరీత్యాలకు, గ్లోబల్ వార్మింగ్ను ఎదుర్కోవడానికి ప్రపంచ చర్యలమద్దతు పొందడం అవసరం. అటవీ నిర్మూలనకు ప్రత్యక్ష కారణాలు వ్యవసాయ విస్తరణ, కలప వెలికితీత, రోడ్డు నిర్మాణం, పట్టణీకరణ వంటి మౌలిక సదుపాయాల విస్తరణ. వాణిజ్య లేదా పారిశ్రామిక వ్యవసాయం, పెరిగిన జనాభా, మైనింగ్, అటవీ ప్రాంతాలను నరికివేయడం మొదలైనవి. వాతావరణంలో మార్పుకూడా అడవులను కోల్పోవడం. ప్రకృతి వైపరీత్యాలు, అస్థిరమైన అటవీ నిర్వహణ వంటి వాటికి ప్రధాన సహజ కారణాలలో ఒకటి. అటవీ నిర్మూలన కారణంగా వివిధ జంతు వృక్ష జాతుల నివాసాలను కోల్పోవడం. పర్యావరణ అసమతుల్యత, తీవ్రమైన వాతావరణ మార్పులు, నేల నాణ్యత తగ్గడం, నీటి చక్రం చెదిరిపోవడం జరుగుతాయి. 2030 నాటికి హరిత పునరుద్ధరణను సాధించడానికి పర్యావరణ సంక్షోభాలను పరిష్కరించడానికి, క్షీణించిన భూములను పునరుద్ధరించడం, వ్యవసాయ అటవీ విస్తరణ, అడవులను స్థిరంగా ఉపయోగించడం, స్థిరమైన అటవీ సంరక్షణకు మద్దతివ్వడానికి 140 కంటే ఎక్కువ దేశాలు ప్రతిజ్ఞ చేసిన ప్రకటన కీలకం. ఈ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచంలో అడవుల పెంపకాన్ని సాధించడంలో సహాయపడటానికి అదనంగా 19 బిలియన్ డాలర్లు కేటాయించబడ్డాయి. ఇందులో భాగంగాభారత జాతీయ అటవీ విధానం 1988 ప్రధానలక్ష్యం పర్యావరణ స్థిరత్వం, పర్యావరణ సమతుల్యతతో సహా పర్యావరణ సమతుల్యతను నిర్ధారించడం. ఇది అన్ని జీవ రూపాలు, మానవులు, జంతువులు, వృక్షాల జీవనోపాధికి కీలకం. మొత్తం భూభాగంలో మూడింట ఒకవంతు అటవీ విస్తీర్ణంలో ఉండాలి. భూమి నేల కోత, క్షీణత నివారించడానికి పర్వత కొండప్రాంతాలలో మూడింట రెండువంతుల విస్తీర్ణం అటవీ విస్తీర్ణంలో నిర్వహించబడుతుంది. ఈ విధానం అడవుల పెంపకం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించింది. ఈ విధానం ప్రకారం ఏటవాలులు, అసమాన భూభాగాలు, సరస్సుల పరీవాహక ప్రాంతాలు, నదులు, రిజర్వాయర్లు, తేమతో కూడిన వర్షారణ్యాలు, ఇతర సున్నితమైన ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులకు పూర్తిగా రక్షణ కల్పించాలి. అటువంటి ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి చేయాలి. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని మార్గదర్శకాలను అందించాలి. వ్యవసాయాన్ని మార్చే పద్ధతిని తగ్గించడాన్ని సామాజిక అటవీ, శక్తితోటల ద్వారా భర్తీ చేయాలి. వనరుల పరిరక్షణ, రక్షణ సమర్థవంతమైన వినియోగం గురించి అవగాహన కల్పించేందుకు అటవీ విద్య, పరిశోధనలు నిర్వహించబడాలి. పథకం కింద చేపట్టిన వ్యూహాల ప్రభావవంతమైన పనితీరు కోసం సరైన చట్టాన్ని రూపొందించి, పాలసీని అమలు చేయాలి. ప్రత్యేక నిర్వహణ పద్ధతులను అనుసరించడం ద్వారా అడవి మంటలకు దారితీసే కార్యకలాపాలను నియంత్రించడం, మేత నియంత్రించడం చేయాలి. 1988 అటవీ విధానాన్ని ప్రవేశపెట్టడంతో చెట్లవిస్తీర్ణం, అటవీ విస్తీర్ణం, భౌగోళిక ప్రాంతంలో 20శాతం నుండి 25శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఎక్కడైనా అడవుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు, అడవులను రక్షించేందుకు ప్రజలసహకారం అవసరం. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అత్యంత సంతోషకరమైన దేశాలివే..



## 126వ స్థానంలో భారత్

**న్యూయార్క్, మార్చి 20:** ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మరోసారి అగ్రభాగాన నిలిచింది. ఏడు దఫాలుగా అదే స్థానంలో కొనసాగుతుండడం విశేషం. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవ'మైన బుధవారం మార్చి 20న యుఎన్ ఆధారిత సంస్థ తాజా ర్యాంకులను విడుదల చేసింది. ప్రపంచంలోని 143కి పైగా దేశాల ప్రజల మనోభావాలను తెలుసుకుని దీన్ని రూపొందించారు. సంతోష సూచీల్లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్ మొదటి స్థానం, డెన్మార్క్ రెండవ స్థానం, ఐస్‌లాండ్ మూడవ స్థానంలో వరుసగా తొలి మూడు ర్యాంకులను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలిచింది. చైనా 60వ స్థానం, నేపాల్ 93వ స్థానం, పాకిస్థాన్ 108వ స్థానం, మయన్మార్ 118వ స్థానాల్లో నిలిచాయి. అయితే ఈ విషయంలో మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది. తాలిబన్ల పాలనలోకి వెళ్లిన తర్వాత తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న అఫ్గానిస్థాన్ ఈ జాబితాలో అట్టడుగున నిలిచింది.

ఆత్మ సంతృప్తి, తలసరి జిడిపి, సామాజిక మద్దతు, జీవన కాలం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతివంటి అంశాల ఆధారంగా ఈ జాబితాను రూపొందిస్తారు. దాదాపు దశాబ్దకాలంలో అమెరికా, జర్మనీ మొదటిసారిగా తొలి 20 స్థానాల నుంచి ఈ యేడాది కిందకు దిగజారాయి. కోస్టారికా, కువైట్ తొలిసారి టాప్-20లోకి చేరాయి. వరుసగా 12, 13 స్థానాలు దక్కించుకున్నాయి. తొలి పది దేశాల్లో పెద్ద దేశమేదీ లేదని నివేదిక తెలిపింది. తొలి పదింటిలో 1.5కోట్ల కంటే ఎక్కువ జనాభా కలిగినవి నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా మాత్రమే. టాప్-20లో కెనడా, యూకే మాత్రమే మూడు కోట్ల కంటే అధిక జనాభా ఉన్న దేశాలు. 2006-10 నుంచి అఫ్గానిస్థాన్, లెబనాన్, జోర్డాన్ ప్రజలు సంతోషాన్ని గణనీయంగా కోల్పోయినట్లు నివేదిక తెలిపింది. సెర్బియా, బల్గేరియా, లాత్వియా వంటి దేశాల్లో పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. పెద్ద వారితో పోలిస్తే తక్కువ వయసు వారే ఆనందంగా ఉన్నట్లు ఈ యేడాది నివేదిక పేర్కొంది.

అయితే ప్రపంచవ్యాప్తంగా ఇది ఒకేరకంగా లేదని తెలిపింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో 30 యేళ్ల కంటే తక్కువ వయసున్న వారిలో సంతోషం గణనీయంగా తగ్గింది. అక్కడి పెద్దలే ఆనందంగా ఉన్నట్లు తేలింది. మధ్య, తూర్పు ఐరోపాలో మాత్రం అన్ని వయసుల వారిలో సంతోషం పెరిగినట్లు వెల్లడించింది. పశ్చిమ ఐరోపాలో అందరూ ఒకేరకమైన ఆనంద స్థాయులను అనుభవిస్తున్నట్లు తేలింది. సంతోషకర స్థాయిలో అసమానత ఒక్క ఐరోపా మినహా ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని, ఇది ఆందోళన కలిగించే విషయమని నివేదిక అభిప్రాయపడింది.

**ఫిన్లాండ్ ప్రజల సంతోషానికి కారణాలివే..**

ఫిన్లాండ్ ప్రజలు ఆనందంగా ఉండడానికి ప్రకృతితో దగ్గరి సంబంధం, ఆరోగ్యకరమైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్ కారణమని యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకీ పరిశోధకురాలు జెన్నిఫర్ డీ పావోలా తెలిపారు. 'జీవితంలో విజయం' అనే అంశంపై అక్కడి ప్రజలకు మెరుగైన అవగాహన ఉందని పేర్కొన్నారు. అమెరికా వంటి దేశాల్లో ఆర్థిక ఎదుగుదలను జీవితంలో విజయానికి ముడిపెడతారని, ఫిన్లాండ్‌లో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయని వివరించారు. ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం, చాలా తక్కువ స్థాయిలో అవినీతి, ఉచిత ఆరోగ్య సంరక్షణ, విద్య కూడా వారి సంతోషకరమైన జీవితానికి మరికొన్ని కారణాలుగా పేర్కొన్నారు.



## రాజకీయాల్లో స్టార్టప్‌లను పదేపదే లాంచ్‌చేయాలి..!

### రాహుల్‌పై ప్రధానిమోడీ సెటైర్లు

**న్యూఢిల్లీ, మార్చి 20:** ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ, రాహుల్‌గాంధీలపై సెటైర్లు ఎక్కువ పేలుస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒక వెంచర్‌పనిచేయకపోతే ఇతర మార్గాల్లోకివెళ్లే స్టార్టప్‌ల మాదిరిగా కాకుండా రాజకీయాల్లో కొందరిని పదేపదే లాంచ్‌చేయాల్సిన అవసరం ఉంటుందని రాహుల్‌పై సెటైర్లువేసారు. స్టార్టప్ మహా కుంభ్‌లో ఆయన మాట్లాడుతూ స్టార్టప్‌లను చాలామంది ప్రారంభిస్తారని రాజకీయాల్లో ఆసంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని అన్నారు. కొందరినయితే పదేపదే లాంచ్‌చేయాల్సి ఉంటుందని ఎద్దేవాచేసారు. తాము మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని, ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని స్పష్టం చేసారు. 2014లో మనదేశంలో 100 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని కానీ ఇపుడు 1.25 లక్షల రిజిస్టర్డ్‌స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. 12 లక్షలమంది యువత నేరుగా వాటితో అనుబంధం కలిగి ఉన్నారన్నారు. ఈరోజు భారత దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్దస్టార్టప్ ఎకోసిస్టమ్‌గా అవతరించిందని, మనవద్ద 100కు పైగా యూనికార్న్‌లు ఉన్నాయని అన్నారు. ఇండియన్ స్టార్టప్స్ 12 వేలకంటే ఎక్కువ పేటెంట్లను దాఖలుచేసాయని, అయితే పేటెంట్ల ప్రాముఖ్యతను గ్రహించనివారు ఇంకా చాలా మంది ఉన్నారన్నారు.

ప్రపంచం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో పేటెంట్‌లకోసం దాఖలుచేయాలని పారిశ్రామికవేత్తలను ఆవిష్కర్తలను సూచించారు. ఒకప్పుడు చదువుకుంటే ఉద్యోగం వచ్చేదని, ప్రభుత్వ ఉద్యోగం ఉంటే స్థిరపడొచ్చని అనుకునేవారని కానీ ఇపుడు ఆ మైండ్‌సెట్ పూర్తిగా మారిపోయిందని ప్రధాని అన్నారు. అంతకుముందు ఆవిష్కర్తలు నిధులగురించి ఆందోళన చెందేవారని ఫైనాన్సింగ్ ఉన్నవారు మాత్రమే వ్యాపారం చేయగలరని నమ్మేవారని కానీ స్టార్టప్ సంస్కృతి ఆ ఆలోచనా విధానాన్ని విచ్ఛిన్నంచేసిందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశ యువత తమ సత్తా నిరూపిస్తోందని అన్నారు. ఇండియన్‌స్టార్టప్స్ స్పేస్ వంటి కీలకరంగాల్లోకూడా తమ పనితనం చాటుతున్నాయని, ఇప్పటికే కొన్ని స్టార్టప్‌లు స్పేస్ షటిల్‌నుప్రారంభించాయనిమోడీ ప్రశంసించారు.



## 22 వరకు హెచ్ 1బి వీసా దరఖాస్తు గడువు

**వాషింగ్టన్, మార్చి 20:** విదేశీ వృత్తి నిపుణులు 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్ 1బి వీసా దరఖాస్తు పెట్టుకోవడానికి ఈ నెల 22తో గడువు ముగుస్తుంది. భారతీయ సాంకేతిక నిపుణుల్లో విపరీతమైన గిరాకీ ఉన్న ఈ వీసా కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 6న మొదలైంది. విదేశీ ఉద్యోగులు అమెరికాలో పనిచేయడానికి అనుమతించే హెచ్ 1 బి వీసా కోసం ఐ129 ఫారంను, ప్రీమియం ప్రాసెసింగ్‌కు ఐ907 ఫారంను నింపవలసి ఉంటుంది. ఇవి రెండూ మైయు. ఎస్.సి.ఐ.ఎస్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. హెచ్1బి క్యాప్ పిటిషన్లకు ఆన్‌లైన్‌లో ఫారాల దాఖలు ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. ప్రతి యేటా 65,000 హెచ్1 బి వీసాలను మంజూరు చేస్తారు. దీన్నే హెచ్ 1 బి క్యాప్ అంటారు. మరో 20,000వీసాలను అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన వారికి కేటాయిస్తారు. హెచ్ 1బి వీసాలలో అత్యధికం భారతీయ, చైనా టెక్ నిపుణులకే అందుతున్నాయి.

## 'ఉచిత హామీలు' విచారణకు అంగీకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, మార్చి 20:** ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్నతీరుపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. సార్వత్రిక ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదలైన రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇస్తున్న తీరుపై దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని విచారించేంకదు భారత సర్వోన్నత న్యాయస్థానం అంగికిరంచింది. త్వరలోనే దీన్ని లిస్ట్ చేస్తామని పేర్కొంది. ఉచిత హామీలు ప్రకటించే పార్టీల గుర్తుతు, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేందుకు ఎన్నికల సంఘం తన అధికారాలను ఉపయోగించేలా ఆదేశించాలని పిటిషన్ సుప్రీం కోరుటనకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానాలపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది లోక్‌సభ ఎన్నికల కంఏట మందు దీనిపై విచారణ జరపాలని పిటిషన్‌తరఫున హాజరైన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా చేసిన విజ్ఞప్తిని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఇది ముఖ్యమైన అంశం. దీనిని రేపు బోర్డు ముందు ఉంచుతాం' త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది.

రాజకీయ పార్టీలు ఇచ్చే వాగ్దానాలపె చర్యలు తీసుకునేలా ఈసీని ఆదేశిం చాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ సుప్రీం కోర్టులో పిల్ దాఖలుచేశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పథకాలపై రాజకీయ పార్టీలు ఇచ్చే అసంబద్ధ హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయన్నారు. ఇవి నిష్పక్షపాతం ఎన్నికల ప్రక్రియ ఆటంకం కలిగిస్తాయన్నారు. రాజకీయ లబ్ధి పొందే ఉద్దేశంతో ఇచ్చే ఇటువంటి ప్రజాకర్షణీయ చర్యలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని, వీటిపై నిషేధ విధించాలని అందులో పేర్కొన్నారు. వీటిపై ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని పిటిషన్ కోరారు.

## రామనవమి అల్లర్లలో మరో 11 మందిని అరెస్టుచేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, మార్చి 20:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగాజరిగిన అల్లర్లకు సంబంధించి దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ 11 మందిని అరెస్టుచేసింది. ఇప్పటికే ఈకేసులో గతనెల 26వ తేదీ 16 మందిని అరెస్టుచేసింది. గత ఏడాది మార్చినెలలోజరిగిన రామనవమి వేడుకల్లో భారీ ఎత్తున హింస ప్రజ్వరిల్లింది. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎన్ఐఎ ఆరుకేసులు నమోదుచేసింది. ప్రత్యేకించి ఒక కులానికిచెందిన వారిని టార్గెట్‌చేస్తూ అల్లర్లుజరిగాయని, రామనవమి రోజున శిభ్‌పూర్‌లో జరిగిన ర్యాలీ నిర్వహిస్తుండగా ఈ అల్లర్లు చెలరేగినిట్లు హౌరా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. విచారణల్లో ఎన్ఐఎ నిందితులను వీడియో ఫుటేజిద్వారా గుర్తించి వివిధప్రాంతాల్లో ఉన్న వారందరినీ అరెస్టులుచేసింది.

షమీమ్ అహ్మద్, బల్వంత్‌సింగ్, మెహూద్ ఆలమ్, మేఫూజ్ ఆలం, షంషాద్ ఆలమ్, డేనిష్; మహ్మద్ ఆలీ., సూరజ్, సలిమ్‌జావేద్, సర్ఫరాజ్ ఆలమ్, లాలన్, ఫిరోజ్‌ఖాన్, ఎండి సమీర్ అన్సారి, షంషాద్ హుస్సేన్‌ఖ,షంసాద్ ఆలీ అలియాస్ రాజా వంటి వారున్నారని ఎన్ఐఎ ప్రకటించింది. వీరంతాకూడా శిభ్‌పూర్‌కు చెందినవారేనని, ప్రాథమికంగా ఈకేసును పశ్చిమబెంగాల్ పోలీసులు 36 మందిపై నమోదుచేసారు. పిఎంబస్తీలో చెలరేగిన ఈ అల్లర్లకు సంబంధించి హౌరాపోలీసులు కేసు నమోదుచేసారు. కోల్‌కత్తా హైకోర్టు గత ఏడాది ఏప్రిల్‌నెలలో అన్ని కేసులను ఎన్ఐఎకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

## 'నో రోడ్, నో ఓట్'..

### రోడ్డు వేయకపోతే ఓట్లు వేయమంతే!: వివిఐపి సిట్‌లో ఓ విలేజ్ నిరసన

**లక్నో, మార్చి 20:** ఇంకొన్ని రోజుల్లో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న క్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అమేథీ లోక్‌సభ నియోజకవర్గంలోని జామో బ్లాక్ పరిధిలోని పురే అల్పి తివారీ అనే కుగ్రామం ప్రజలు తమ గ్రామానికి రోడ్డు వేయాలని నిరసనకు దిగారు. గ్రామం వెలుపల స్థానికులు నినాదాలు చేస్తూ వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిస్తూ రోడ్డు వేయకపోతే ఓట్లు వేయబోమని బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. వివిఐపి నియోజకవర్గంగా పరిగణించే అమేథీ 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ గెలిచే వరకు నెహ్రూ, గాంధీ కుటుంబం ప్రాతినిథ్యం వహించింది. గ్రామస్తుల నిరసన గురించి సమాచారం అందిందని తదుపరి విచారణ తర్వాత సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గౌరీగంజ్ ఎస్‌డిఎం దిగ్విజయ్ సింగ్ వెల్లడించినట్లు ఒక వార్తా సంస్థ తెలిపింది. ఆ కుగ్రామానికి చెందిన ఓం ప్రకాష్ ఓఝూ అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా తమ గ్రామ దుస్థితిని తెలియజేశారు. గ్రామాన్ని సమీప ప్రాంతాలకు కలుపుతున్న ఏడు చిన్న అస్తవ్యస్తమైన రోడ్లు ఉన్నప్పటికీ సరైన రోడ్లు లేకపోవడాన్ని ఎత్తిచూపారు. గ్రామానికి సరైనరోడ్డు లేకపోవటంతో గ్రామానికి చెందిన యువతీ యువకుల వివాహాలు వేరే చోట చేయాల్సివస్తోందని, వర్షం పడితే బైక్‌లు కదిలే పరిస్థితి లేదని వాపోయాడు.



## చైనాలో ఘోర బస్సు ప్రమాదం

### 14 మంది మృతి

**బీజింగ్, మార్చి 20:** చైనాలో ఘోర బస్సు ప్రమాదం సంభవించింది. ఉత్తర చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వే టన్నెల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పదిమందికిపైగా మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. స్థానిక మీడియా వెల్లడించిన ప్రకారం హుబేయ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టన్నెల్‌ను ఢీకొట్టడంతో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 37 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## కల్తీమద్యం సేవించి నలుగురు మృతి

**చండీగఢ్, మార్చి 20:** పంజాబ్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపింది. సంగ్రూర్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు పోలీసులు వివరాలు వెల్లడించారు. దిర్బా పోలీసుస్టేషన్ పరిధిలోని గుజ్రాన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 2023లో సంగ్రూర్‌లో నకిలీ మద్యం తాగి ముగ్గురు వ్యక్తులు మరణించారు అదే విధంగా 2020 ఆగస్టులో రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో లూథియానాకు చెందిన ఓ దుకాణం తయారు చేసిన మద్యం తాగి కనీసం 112 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ప్రత్యర్థులపై 'ప్రైవేట్ కన్ను!'

**న్యూఢిల్లీ, మార్చి 20:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ వేడి రాజుకుంది. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు, టికెట్లు కోరుతున్న ఆశావహులు వారి ప్రత్యర్థులు, సహచరుల కదలికలపై దృష్టి పెడుతున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల వ్యూహాలను పసిగట్టేందు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుంటున్నాయి. దీంతో ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీలకు భారీ గిరాకీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ ఫిరాయింపులు, క్యాంపులు మార్చడం వంటి వ్యవహారాల నేపథ్యంలో కీలక సమాచారాన్ని ప్రత్యర్థులకు అందించే అవకాశం ఉన్న వారిపై నిఘా ఉంచే పనిని డిటెక్టివ్ ఏజెన్సీలకు రాజకీయ పార్టీలు అప్పగిసున్నాయట. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఎవరు పార్టీలు మారే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించడం వీరి పని. అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు ఎంత ఖర్చు చేసేందుకైనా రాజకీయ పార్టీలు వెనుకాడటం లేదని నిఘా సంస్థలు చెప్పడం గమనార్హం. ప్రత్యర్థుల అవినీతి, నేర చరిత్ర, కుంభకోణాలు, అక్రమ సంబంధాలు, వీడియో సంబంధిత సమాచారం.

అనుసంచాల్సిన వ్యూహాలే ప్రధాన అంశాలుగా డిటెక్టివ్‌లను నియమించుకుంటున్నారు. ప్రత్యర్థులతో తమ సహాయకులు, సిబ్బంది కుమ్మక్కు అవుతున్నారా? అనే విషయాన్ని ముందుగానే పసిగట్టేందుకు రాజకీయ నాయకులు, అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. అభ్యర్థుల జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశకు గురైన వారితో పాటు, సీటు పొందిన వారు తమ ప్రత్యర్థుల బలాలను తెలుసుకునేందుకు డిటెక్టివ్‌లను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే జిడిఎక్స్ డిటెక్టివ్స్ లిమిటెడ్ ఎండి మహేశ్ చంద్ర శర్మ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నిఘా అనేది ఎంతోకాలంగా ఉందన్నారు. ప్రత్యర్థుల సమాచారమే కాకుండా అభ్యర్థుల బలాలు, ఎన్నికల్లో విజయం సాధిస్తే పదవులు నిర్వర్తించే సామర్థ్యాలపై నివేదికలు రూపొందించాలని కోరుతున్నట్లు చెప్పారు. అభ్యర్థులే కాకుండా పార్టీలకు నగదు, మద్యం ఎక్కడ నుంచి వస్తోంది? వాటిని ఎక్కడ నిలువ చేస్తారు? వంటివి కనిపెట్టే పనులను డిటెక్టివ్‌లకు అప్పగిస్తారన్నారు. ప్రత్యర్థుల ప్రజాదరణతో పోలిస్తే తమ అభ్యర్థి బలాబలాలు, రాజకీయాల్లో కొత్త ముఖాలను దించే అంశంపైనా తమను సంప్రదిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పనిచేసే మరో డిటెక్టివ్ ఏజెన్సీ ఎండి పేర్కొన్నారు. సమగ్ర సర్వేల ద్వారా ఎన్నికల ఫలితాలను కూడా అంచనా వేయడం మరో ముఖ్య అంశమన్నారు. ఇలా ఎన్నికల ప్రచార సమయంలో డిటెక్టివ్‌ల పాత్ర ఇటీవల గణనీయంగా పెరిగిందని తెలిపారు.

## ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుకు జీవిత ఖైదు



**ముంబయి,మార్చి 20:** నకిలీ ఎన్ కౌంటర్‌కేసులో మహారాష్ట్రకు చెందిన మాజీ పోలీసు అధికారి ప్రదీప్ శర్మకు జీవితఖైదు పడింది. 2006లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ చోటారాజన్ అనుచరుడు రామ్‌నారాయణ్ గుప్తాను ప్రదీప్ కాల్చి చంపిన కేసులో ఆయనకు ఈ శిక్ష ఖరారు చేశారు. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా వంద మందకి పైగా గ్యాంగ్‌స్టర్లను మట్టుపెట్టి,ఇప్పుడు దోషిగా మిగిలారు. ఇంతకీ ఎవరీ ప్రదీప్‌శర్మ? ప్రదీప్ శర్మ 1983లో పోలీసు ఉద్యోగంలో చేరారు. ముంబయి అండర్ వరల్డ్ డాన్ చోటా రాజన్, ఇతర గ్యాంగ్‌స్టర్లకు చుక్కలు చూపించారు. ఒకే ఏడాదిలో రాజన్ అనుచరుడు వినోద్ మట్కర్, దావూద్ ఇబ్రహీంకు చెందిన డి.కంపెనీ గ్యాంగ్‌స్టర్ సాదిక్ కాలియాను ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపారు. 2003లో తిరిగి బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో 2010లో ఆయన్ను అరెస్టు చేశారు. ఆ ఎన్‌కౌంటర్‌లో రామ్‌నారాయణ్ గుప్తా అలియాస్ లఖన్ భయ్యా మృతి చెందారు. ఈ కేసును విచారించి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. నాలుగు సంవత్సరాల శిక్షఅనంతరం 2013లో బయటకు వచ్చారు. 2019లో తన పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసిన ఆయన శివసేనలో చేరారు. తర్వాత పార్టీ అసెంబ్లీలో పోటీ చేసి, ఓటమని చవిచూశారు. ఇదిలా ఉండగా మూడేళ్ల క్రితం దక్షిణ ముంబయిలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఇంటికి సమీపాన పేలుడు పదార్థాన్ని గుర్తించిన ఘటన సంచలనం సృష్టించింది. ఆ వాహన యజమానిగా చెబుతున్న హిరేన్ మన్‌సుఖ్ శవమై కనిపించాడు. ఈ కేసుల విచారణ సమయంలో ప్రదీప్ పేరు వెలుగులోకి వచ్చింది. వీటికి సంబంధించి 2021లో జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. ఒటిటి సిరీస్ ముంబయి మాఫియా పోలీస్ వర్సెస్ అండర్ వరల్డ్ తో 2023లో ఆయన పేరు మరోసారి తెరపైకి వచ్చింది. శర్మ, ఆయన బృందం ముంబయిలో డి-కంపెనీని ఎలా అణచివేసిందో అందులో చూపించారు. అందులో ప్రతీప్ శర్మ పాత్రలో ఆయనే నటించడం విశేషం. తాజాగా రామ్ నారాయణ్ గుప్తా ఎన్‌కౌంటర్ కేసులో దోషిగా నిర్ధారించిన బాంబేహైకోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మూడువారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. అలాగే ప్రదీప్ నిర్దోషిగా ప్రకటిస్తూ 2013లో కింద కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు తప్పు పట్టింది. ఇదే కేసుకు సంబంధించిన పోలీసు సిబ్బందితో సమారు 13 మందికి జీవిత ఖైదీ విధిస్తూ కింద కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. మరో ఆరుగురికి ఆ శిక్షను రద్దు చేసి నిర్దోషులుగా ప్రకటించింది.

## నన్ను క్షమించండి..నా మాటలు వెనక్కి తీసుకుంటున్నా: కేంద్రమంత్రి

**బెంగళూరు, మార్చి 20:** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో నిందితుడికి సంబంధించిన ప్రాంతం గురించి కేంద్రమంత్రి శోభా కరంద్లాజే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో మంత్రి క్షమాపణలు చెప్పాల్సివచ్చింది. తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్టు పెట్టారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. నిందితుడు మల్నాడు వాసి అని, గతంలో తమిళనాడులోని కృష్ణగిరి అటవీ ప్రాంతంలో ఆయుధాలను వినియోగించడంలో ఇచ్చే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నాడని ప్రాథమికంగా తేలింది. దాంతో మంత్రి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అనుసరిస్తోన్న బుజ్జగింపు రాజకీయాలే కారణమంటూ విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమెపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తన వ్యాఖ్యలు దుమారం రేపడంతో సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె క్షమాపణలు తెలియచేశారు. 'నేను చేసిన వ్యాఖ్యలు ఏ ఒక్క వర్గాన్ని ఉద్దేశించినవి కాదని తమిళనాడు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నాను. కృష్ణగిరిలో శిక్షణ పొందిన నిందితుడిని ఉద్దేశించే నేను మాట్లాడాను. అయితే నా మాటలు కొందరిని బాధించాయని అర్థమైంది. అందుకు క్షమాపణలు తెలియచేస్తున్నాను. నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను' అని ఆమె పోస్టు పెట్టారు. ఈ నెల ఒకటో తేదీన బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడిన విషయం విదితమే.

## స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వరుణ్ గాంధీ!



**లక్నో, మార్చి 20:** దేశంలో ఎన్నికల హడావిడీ ఉంది. లోక్‌సభతోపాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, ప్రచారాలపై దృష్టి సారించాయి. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తమకు టెకెట్ దక్కుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్న వారికి సీటు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్ర్యగా లేదా వేరే పార్టీ తీర్థం పుచ్చుకొనైనా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఈ క్రమంలో బిజెపి నేత వరుణ్ గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్ నుంచి బిజెపి లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. అయితే కొంతకాలంగా వరుణ్ కాషాయ పార్టీ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా లేనట్లు ప్రచారం నడుస్తోంది. పిలిభిత్ స్థానం నుంచి బిజెపి తకు టిక్కెట్ ఇవ్వకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిలిబిత్ స్థానానికి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన ప్రతినిధులు ఢిల్లీ నుంచి యూపీకి ఇప్పటికే తీసుకొచ్చారని పేర్కొన్నాయి. ఫిలిబిత్ స్థానానికి బిజెపి ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఉత్తరప్రదేశ్ బీజేపీ ఇప్పటికే పలువురు అభ్యర్థులను ప్రకటించింది. అంబేద్కర్ నగర్ నుంచి బీఎస్పీ మాజీ ఎంపీ రితేష్ పాండేని పోటీకి దించగా.. హేమమాలిని, రవి కిషన్, అజయ్ మిశ్రాతేని, మహేష్ శర్మ, ఎస్‌పీఎస్ బాఘెల్, సాక్షి మహారాజ్‌లను తమ స్థానాల నుంచి మరోసారి అవకాశం ఇచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి నుంచి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నోనుంచి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అమేథీ నుంచి పోటీ చేయనున్నారు. కాగా, ఉత్తర ప్రదేశ్‌నుంచి బిజెపి ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలపై పలు సందర్భాల్లో తన అసమ్మతి గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకున్నాం : సిఐ ప్రభాకర్



**ప్రభాతవార్త–ఏలూరు :** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ఏలూరు టూ టౌన్ సీఐ ప్రభాకర రావు చెప్పారు. సార్వత్రిక ఎన్నికలు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి కేంద్రం నుండి వచ్చిన సిఆర్పిఎఫ్ బలగాలతో ఏలూరు డిఎస్పి ఈ. శ్రీనివాసులు పర్యవేక్షణలో ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఎస్సైలు మదీనా భాష, సాదిక్, సిబ్బందితో కలిసి ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న తంగేళ్లమూడి, చొడిదిబ్బ, కొత్తపేట ప్రాంతాల్లోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో బుధవారం ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ ను అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అందువల్ల ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల నిబంధన ప్రకారం మతపరమైన అంశాలలో రాజకీయ ప్రసంగాలు ఉండరాదని, ప్రజలు వారికి నచ్చిన రాజకీయ పార్టీపై అభిమానంతో ఎదుట పార్టీని విమర్శించరాదన్నారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి ప్రయాణ సమయాలలో 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదు కలిగి ఉంటే దానికి సంబంధించిన డాక్యుమెంట్లను కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా పక్షపాతం లేకుండా ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టిందని వివరించారు. అదేవిధంగా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించిన లేదా సహకరించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రావు హెచ్చరించారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జిల్లాలో 36,146 రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు, ఫోటోలు, హోర్డింగ్లు, తొలగింపు : కలెక్టర్



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా రాజకీయ ప్రకటనలకు సంబంధించి 36 వేల 146 పోస్టర్లు, బ్యానర్లు, ఫోటోలు, తదితరాలు తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి పబ్లిక్ ఆస్తుల వద్ద ఉన్న సంబందించిన ఫొటోలతో కూడిన 1,445 వాల్ రైటింగ్లు, 8,336 పోస్టర్లు, 8,319 బ్యానెర్లు, 3,488 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 21 వేల 581 తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రైవేట్ ప్రదేశాలలో ఉన్న 1,259 వాల్ రైటింగ్లు, 5,854 పోస్టర్లు, 4,875 బ్యానెర్లు, 2,570 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 14 వేల 558 తొలగించడం జరిగిందన్నారు.

# ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎంసిసి బృందాలు విస్తృతంగా పర్యటించాలి.

**- జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్**



భీమవరం మార్చి 20 ప్రభాతవార్త : బుధవారం జిల్లా కలెక్టరేటు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో సంబంధిత జిల్లా అధికారులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్యతో కలిసి జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిష్పక్షపాతంగా మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. నియోజక వర్గాలు వారీగా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, అవి ఏ విధంగా పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. అలాగే చెక్ పోస్టులు నుండి ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ ఎక్కడా ఉల్లంఘనలకు తావులేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అందిన పిర్యాదులపై తక్షణం విచారణ చేసి తీసుకున్న చర్యలపై పూర్తి స్థాయి నివేదికలు సమర్పించాలన్నారు. సి.విజలెన్స్ ద్వారా అందిన పిర్యాదులను పరిశీలించి, అందుకు సంబంధించి తీసుకున్న చర్యలను నివేదించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై అందిన పిర్యాదులను నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కరించాలని అప్పుడే ప్రజల్లో అధికారులపై మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయ భవనాలు, ప్రభుత్వ సంస్థలు భవనాలు, ప్రైవేటు భవనాలపై ఎటువంటి రాజకీయ పార్టీల హోర్డింగ్స్, పోస్టర్స్, ఫ్లెక్సీలు, గోడలపై ప్రచార వ్రాతలు ఉంటే వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్, సంబంధిత జిల్లా అధికారులు, ఎలక్షన్ సూపర్డెంటు సి.హెచ్. దుర్గాప్రసాదు, ఎలక్షన్ డిప్యూటీ తశీల్దారు యం.సన్యాసి రావు, డిప్యూటీ తశీల్దార్లు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యాల నిలయం నూజివీడు ట్రిపుల్ ఐటీ

# పురుగుల అన్నం, నీళ్ల చారు

- నాసిరకం సరుకులతో వంటలు
- అనారోగ్యం పాలవుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు



నూజివీడు, మార్చి20 ప్రభాతవార్త: నూజివీడు ట్రిపుల్ఐటీ లో విద్యార్థుల భోజనం నాసిరకంగా ఉంటుందని విద్యార్థులు ఆందోళన చెందు తున్నారు. పురుగుల అన్నం, నీళ్ల చారు, కల్తీ పాలు విద్యార్థులకు ప్రతిరోజు అదే మాదిరిగా ఉండటంతో చాలామంది వాంతులు తో బాధపడుతున్నారు. చదువు వదిలిపెట్టి ఇంటికి వెళ్లలేక, ఆ నాసిరకం భోజనం తిని వంట పట్టించుకోలేక విద్యార్థులు మానసికంగా శారీరకంగా నలిగిపోతున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇలాగే ఉండటంతో విద్యార్థులు అందరూ కలిసి గత మూడు నెలల క్రితం ఈ భోజనం తినలేమని ఆందోళన చేశారు. ఆ సమయంలో డైరెక్టర్ వంట ఏజెన్సీ సిబ్బందిని పిలిపించి విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం పెట్టాలని, లేకపోతే కాంట్రాక్ట్ రద్దు చేసుకుని వెళ్లిపోవాలని వారిని హెచ్చరించారు. ఆ తర్వాత ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కూడా విద్యార్థులతో కలిసి ఒక వారం రోజులు భోజనం చేశారు. ఇటీవల ఏజెన్సీ కూడా మార్పు చేశారు. ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కూడా బదిలీ జరిగి వేరే డైరెక్టర్ వచ్చారు. అయినప్పటికీ ఇక్కడ పరిస్థితులు



మాత్రం మారలేదు. సూపర్ మార్కెట్లలో గత కొన్ని సంవత్సరాలుగా నిల్వ ఉన్న మినపప్పు, కందిపప్పు, మైదాపిండి, రవ్వ, ఇక్కడ వంటలో ఉపయోగించే అన్ని పదార్థాలు కూడా పాడైపోయిన వాటిని తక్కువ ధరలకు కాంట్రాక్ట్ వారు తీసుకొస్తున్నారు. వాటిలో పురుగులు , బొద్దింకలు ఉంటున్నాయి. కనీసం వంట సిబ్బంది వాటిని శుభ్రం చేయకుండా అలాగే వంట చేస్తున్నారు. విద్యార్థులు భోజనం చేసేటప్పుడు అవి అన్నం , పప్పు, కూరలలో పైకి తేలుతున్నాయి. ఎవరైనా విద్యార్థులు యాజమాన్యానికి తెలియజేస్తే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఆర్థికంగా వెసులుబాటు ఉన్న విద్యార్థులు ప్రైవేట్ క్యాంటీన్లలోనికి వెళ్లి అల్పాహారం తిని, కాలక్షేపం చేస్తున్నారు. సరైన భోజనం లేకపోవడం వల్ల విద్యార్థులు చిన్న వయసులోనే జీర్ణకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. ఇక్కడ చదువుకునే పిల్లలందరూ పేద, మధ్య తరగతి వర్గాల వారి పిల్లలే అధికం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి కూడా విద్యార్థులు ఉంటారు. జిల్లా కలెక్టర్ స్థాయి అధికారి కనీసం నెలకు ఒక్కసారైనా ట్రిబుల్ ఐటీ ను సందర్శిస్తే విద్యార్థులకు కొంత న్యాయం జరుగుతుంది. వారితో కొంతసేపు మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేస్తే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా విద్యార్థుల గోడు పట్టించుకోవడంలేదని విద్యార్థులు వాపోతున్నారు. భోజనం మెనూ ప్రకారం ఉన్నప్పటికీ నాణ్యతలేని సరుకులు కావటం వలన ఆహారం రుచిగా లేకపోవడంతో విద్యార్థులు ఆకలిగా ఉన్నప్పటికీ ఆ భోజనం తినలేక పారేస్తున్నారు. చాలామంది విద్యార్థులు ఈ కారణంగా అనారోగ్యం పాలో అవుతున్నారు. తరగతులు కూడా సక్రమంగా వెళ్ళలేక పోతున్నారు. ఇంటిదగ్గర తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పినప్పటికీ ట్రిబుల్ ఐటీ లో చదువు మానేస్తావా , ఓర్పుగా ఉండి చదువుకోవాలంటూ చెప్తున్నారు. విద్యార్థులు చేసేది లేక అర్ధాకలితో అలమటిస్తూ చదువుకోవాల్సిన దుస్థితి ట్రిబుల్ ఐటీల్లో నెలకొంది. యూనివర్సిటీ ప్రధాన క్యాంపస్ నూజివీడు మాత్రమే కాకుండా ఇతర క్యాంపస్లలో కూడా ఇదే దుస్థితి నెలకొందని పలువురు



తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్జీయూకేటీ ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. ట్రిబుల్ ఐటీలు అధ్యాపకులు కొరత కూడా ఉంది. అన్ని తరగతులకు అవసరమైన అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందటం లేదు. ఐఐటీలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులు ఎక్కువగా ప్రవేశం పొందుతున్నారు. వారిలో చాలామంది పై తరగతులలో అర్హత మార్కులు కూడా రావటం లేదు. దీని కారణం వారికి సరైన సౌకర్యాలు లేకపోవడం, ప్రధాన సబ్జెక్టులకు అధ్యాపకుల కొరత ఉండటమే కారణమని పలువురు విశ్లేషకులు చెప్తున్నారు.

# వై సి పి పెట్టే ఇబ్బందులతో జనసేన లో చేరిక



భీమవరం మార్చి 20 ప్రభాతవార్త బుధవారం సాయంత్రం ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు గారి సమక్షంలో సుమారు 100 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.స్థానిక 36 వార్డు నుంచి పార్టీలో జాయిన్ అయ్యారు.జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ పెట్టే ఇబ్బందులు చూసి ప్రజలే స్వచ్ఛందంగా ఈ పార్టీలోకి జాయిన్ అవుతున్నారని అన్నారు . మీరందరూ రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు గారికి గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేసి ఆయనను గెలిపించాలని కొరారు.ఉమ్మడి అభ్యర్థి అంజిబాబు గారు మాట్లాడుతూ ఈ దుష్ట పాలనను రాబోయే ఎన్నికల్లో అంతమొందించాలని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో %జూఖుఎ% సభ్యులు కనకరాజు సూరి,పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్ర శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి హరి,మాజీ కౌన్సిలర్ తాతరాజు, రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ బండి రమేష్ కుమార్, చెన్ను శ్రీను, ములుగుర్తి శ్రీను, చెన్ను చందు , గందరపు శ్రీకాంత్ ,పోలిశెట్టి పవన్, దూది రాము, కట్రెడ్డి రాము, కాళి శేఖర్, రామాయణ శ్రీనివాస్ , అరుగోలను పద్మ, మీనాక్షి, శ్యామాల ,కల్పన ,ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

# 9 మంది వాలంటీర్లు తొలగింపు: జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్



భీమవరం మార్చి 20 ప్రభాతవార్త :ఉండి మండలం ఉణుదుర్రు గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న గ్రామ వాలంటీర్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు అభియోగములు రుజువు కావడంతో సార్వత్రిక ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద 9 మంది వాలంటీర్లను తొలగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జిల్లా వ్యాప్తంగా పనిచేయుచున్న వాలంటీర్లకు సంబంధిత మండల అధికారులు పలు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వాలంటీర్లు రాజకీయ పార్టీల సభలు, సమావేశములు, ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని తెలియజేయడం జరిగిందన్నారు. అయినప్పటికి ఉండి మండలం ఉణుదుర్రు గ్రామ సచివాలయం లో పనిచేస్తున్న గ్రామ వాలంటీర్లు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నట్లుగా ఫోటోలతో సహా రుజువు కావడంతో విచారణ అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర అన్నారు. బుధవారం మండలంలోని శ్రీనివాసపురం, మైసన్నగూడెం గ్రామాల్లో 70మంది కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు వారి పార్టీపై అభిమానంతో ఎదుట పార్టీని విమర్శించరాదన్నారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా, పక్షపాతం లేకుండా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ప్రలోభాలకు గురి చేయరాదన్నారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, మసీదుల వద్ద రాజకీయ ప్రసంగాలు చేయకూడదన్నారు. పోలీస్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ తోనే సమన్యాయం సాధ్యం



ప్రభాతవార్త నరసాపురం : దేశంలో కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే సమన్యాయం సాధ్యమవుతుందని ఆ పార్టీ నాయకులు న్యాయవాది కానూరు బుజ్జి అన్నారు. ఆ గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు, దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇస్తున్న హామీలు వాగ్దానంలో నూతన పరిణామాలు చోటుచేసుకున్నాయని ఎన్నికల మేనిఫెస్టో పన్ను లకు దూరంగా పేదవాడికి దగ్గరగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ వల్ల మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ భవనాన్ని స్వాధీనం చేసి తీరగల మని తెలిపారు. సీనియర్ నాయకులు ఆర్కే శ్రీనివాస్ మల్లిపూడి శ్రీనివాస్ గుబ్బల కృష్ణ సాల్మన్ రాజు విశ్వేశ్వరరావు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని వ్యక్తిపై గొడ్డలితో దాడి..



వేలేరుపాడు :ప్రభాత వార్త : తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఓ వ్యక్తిపై గొడ్డలితో దాడి చేసిన ఘటన వేలేరుపాడులో చోటు చేసుకుంది.కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కుర్సం వెంకటేష్(40) ఇంటికి తూర్పు మెట్ట గ్రామానికి చెందిన చిచ్చుడి కృష్ణ (45)అనే వ్యక్తి తరచుగా వస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో కుర్సం వెంకటేష్ భార్యతో కృష్ణ అక్రమ సంబంధం పెట్టుకున్నాడు.మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో కొత్తూరు గ్రామంలోని కుర్సం వెంకటేష్ ఇంటికి చిచ్చుడి కృష్ణ వచ్చి వెళ్తుండగా తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు అనుమానం వచ్చి గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో తలపై తీవ్రంగా గాయపడిన కృష్ణను స్థానికులు వేరుపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం బాధితుని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుని తల్లి ఫిర్యాదు మేరకు వేలేరుపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితుని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

# ఈ నెల 22 ,23 తేదీల్లో ఎస్ ఆర్ కే ఆర్ లో "నిపుణ 24"



భీమవరం మార్చి 20 ప్రభాతవార్త : ఈ నెల 22 ,23 తేదీలలో భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ ఎస్ టి ఈ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో టెక్నో మేనేజ్మెంట్ సింపోజియం"నిపుణ 24" పేరిట నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు . ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ తమ కళాశాల ఐ ఎస్ టి ఈ విద్యార్థి విభాగానికి గతంలో వరుసగా రెండుసార్లు ఏపీలో మొదటి స్థానంలో అవార్డులు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐ ఎస్ టి ఈ ఫ్యాకల్టీ అడ్వైజర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో పలు ఇంజనీరింగ్ కళాశాలల నుండి సింపోజియం లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఈనెల 22వ తేదీ ఉదయం జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ ఆటోడిట్ కో ఫౌండర్, కళాశాల అలుమిని అల్లూరి పృథ్వీరాజ్ పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో ఐ ఎస్ టి ఈ విద్యార్థి విభాగం చైర్ పర్సన్ , ఎన్ శశాంక్ , వైస్ చైర్ పర్సన్ శశి చందన్, స్టూడెంట్ కౌన్సిలర్ పి రూప్ చంద్, మేనేజింగ్ బాడీ సెక్రటరీ పి శ్రీధర్, జాయింట్ సెక్రటరీ బి కళ్యాణ్, సుభాష్, వెబ్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ్, వి నరసింహా రాజు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపురం పట్టణంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని కొండా లమ్మ అమ్మవారిని దర్శించుకున్న నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు . ఆయన వెంట రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికర కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ నర్సాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు మాజీ కౌన్సిలర్ పెదశింగుమణి , కొప్పాడ నరేష్ జక్కం కాసి మరియు అలయ కమిటీ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నరసాపురం ప్రభాతవార్త

## సోమేశ్వరునికి 108 కేజీల పంచదారతో అభిషేకం

### - మరలా ఎమ్మెల్యేగా గ్రంధి గెలవాలని పూజలు

భీమవరం టౌన్ మార్చి 20 ప్రభాతవార్త : పంచారామక్షేత్రమైన భీమవరం శ్రీఉమా సోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానంలో స్వామివారికి 108 కేజీల పంచదారతో అభిషేకం చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు చెరుకూరి రామకృష్ణ పర్యవేక్షణలో పట్టణానికి మద్దల సత్యనారాయణ, నైనాలశెట్టి లీల ప్రసాద్, కొమ్ము శ్రీనివాస్ సహకారంతో 108 కేజీల పంచదారతో అభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భీమవరం ఎమ్మెల్యేగా మరోసారి విజయం సాధించాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని వారు పూజలు చేపట్టామని అన్నారు. అనంతరం పంచదారతో వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. చెరుకూరి ఆదిత్య, వంశీ, కందుకూరి సాయిరామ్, సీతారామ మూర్తి, అకొండి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచంలో పక్షి జాతిలో అతి చిన్న ప్రాణి పిచ్చుక

### - సేల్ ఫాన్స్ వాడకాన్ని తగ్గించి రేడియేషన్ తగ్గిద్దాం

భీమవరం మార్చి 20 ప్రభాతవార్త : ప్రపంచంలో పక్షి జాతిలో అతి చిన్న ప్రాణి పిచ్చుక అని, సేల్ ఫోన్ ఉపయోగించడం వల్ల వాటివల్ల వస్తున్న రేడియేషన్ ద్వారా పిచ్చుకలు అంతరించిపోతున్నాయని సర్ సివి రామన్ స్కూల్ ప్రిన్సిపల్ పి సరిత అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో సివి రామన్ స్కూల్లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ సరిత మాట్లాడుతూ పిచ్చుకలను సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని, సేల్ ఫాన్స్ వాడకాన్ని తగ్గించాలని, రేడియేషన్ నుంచి పిచ్చుకలను కాపాడుకుందామని అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వేసవికాలంలో పక్షులకు తాగడానికి నీరు గింజలను ఒక పాత్రలో ప్రతి ఇంటి ముందు అవరణలో పెట్టి పక్షులను సంరక్షించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పక్షుల ప్రాధాన్యతపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయత్రీ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాగళం" సభ భద్రతా వైఫల్యం పై విచారణ చేపట్టాలి

### మాజీ మంత్రి సభ్యులు పితాని

పెనుమంట్ర, మార్చి-20, ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేం ద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పా డి "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యం గా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, తెలుగుదేశం జనసేన బిజెపి ఆచంట ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ కోరారు. బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యంచూడటం దుర్మార్గమని అన్నారు. ఎన్నికలు కోడ్ అమలులో ఉండగా ఐపీఎస్ ఐఏఎస్ అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా జగన్ రెడ్డి తాబేదారుల వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతోనభవిష్యత అన్నట్టు విజయవంతమైందనీ చెప్పారు .మూడు పార్టీల కార్య కర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారన్నారు. ట్రాఫిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారన్నారు. ఏపీ ప్రభుత్వం పై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందన్నారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? అని ప్రశ్నించారు. స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పా రంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్ లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకం గానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిం చారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు ఈ బహిరంగ సభను విజయవంతం చేశారని అన్నారు.




## అడవికొలను గ్రామంలో జనంలోకి ధర్మరాజు

నిడమర్రు ప్రభాతవార్త : జనంలోకి ధర్మరాజు కార్యక్రమంలో భాగంగా బుధవారం నిడమర్రు మండలం అడవికొలను గ్రామంలో ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పత్సమట్ల ధర్మరాజు గ్రామ ప్రజల ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాబోయే సార్వాత్రిక ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుకు వేటు వేసి జనసేన - టీడీపి - బీజేపీ పార్టీల కూటమిని గెలిపించాలని ధర్మరాజు కోరారు. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు గార్ల నాయకత్వంలో ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వైసీపీ నాయకుల అసమర్ధత పాలనతో ప్రజలు నష్టపోయారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నియోజకవర్గం జనసేన నాయకులు, గ్రామ జనసైనికులు, టీడీపీ నాయకులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు. అడవికో లను గ్రామ సర్పంచి పాల వెంకటేశ్వరరావు ఎంపీటీసీ నిమ్మల దొరబాబు ఉన్నారు.



## జాతీయ వినియోగదారుల హక్కుల వైస్ చైర్మన్ గా సంకు నాగశేషు

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం భువనపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ నాయకుడు పశ్చిమగోదావరి జిల్లా అడ్మిన్ వైస్ చైర్మన్ గా నోచర్ల శ్రీనివాసరరావు పశ్చిమగోదావరి జిల్లా వైస్ చైర్మన్ గా సంకు నాగశేషులను నియమిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా చైర్మన్ లింగంపల్లి నాగ మణికంఠ తెలిపారు. బుధవారం భువనపల్లి సంకు నాగశేషు అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో వీరికి నియామక పత్రాలు అందజేశారు అనంతరం పదవీ ప్రమాణస్వీకారం నిర్వహించారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడ్మిన్ వైస్ చైర్మన్ నోచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, వినియోగదారుడికి NCRC ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా జిల్లా నలుమూలల కమిటీలను ఏర్పాటు చేస్తూ ఎన్సీఈఆర్సి యొక్క సిద్ధాంతాలకు కట్టుబడి సంస్థ యొక్క అభ్యున్నతికి కృషి చేస్తానని తెలియజేశారు. జిల్లా వైస్ చైర్మన్ గా సంకు నాగశేషు మీడియాతో మాట్లాడుతూ, వినియోగదారుడికి ఎల్లవేళలా న్యాయం జరిగేటట్టు తన వంతు కృషి చేస్తూ మెరుగైన సమాజం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథులు పాల్గొన్నారు



## తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు.


నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం, కైకరం శివారు రామన్నగూడెంలో బీ.సీ సోదరులు తెలుగుదేశం పార్టీని వీడి జగనన్న ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం- అభివృద్ధపనులకు ఆకర్షితులై సుమారు 100 మంది కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.

## వైభవంగా ప్రతిష్టా మహోత్సవ వేడుకలు



కామవరపుకోట, మార్చి 20, ప్రభాతవార్త : కామవరపుకోట మండలం వీరంపాలెం గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయ పునః నిర్మాణ మరియు విగ్రహ ప్రతిష్ట, శిఖర ధ్వజ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టా మహోత్సవ వేడుకలకు తపన ఫౌండేషన్ అధినేత మరియు రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గారపాటి తపన చౌదరి పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. బిజెపి నాయకులు బొమ్మారెడ్డి నాగచంద్రారెడ్డి, ఎస్ ఆర్ ఆర్ లక్ష్మీనారాయణ రాజు, ఒంటెద్దు యేసు వరప్రసాద్, సుబ్రహ్మణ్య వరప్రసాద్, కమ్మ మాణిక్యాలరావు, చౌటపల్లి సుబ్బారావు, లక్ష్మీపతి, రామసింగవరం సర్పంచ్ అడపా శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొమ్మరలో పార్వతీ కళ్యాణం



అత్తిలి - మార్చి 20 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో గల పార్వతీ సమేత చంద్రమౌళేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన జరిపారు. సాయంత్రం స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. 21 న అభిషేకం , అమ్మవారికి కుంకుమ పూజలు జరుపుతారు. 23 న సదస్యం , 24 న త్రిసూలస్నానం , పూర్ణాహుతి , పుష్ప యాగోత్సవం నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## మానవత ఆధ్వర్యాన వంట షెడ్డు నిర్మాణం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ వద్ద గల మండల పరిషత్ ఉర్దూ పాఠశాలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వంట షెడ్డు నిర్మాణం చేశారు. ఈ వంట షెడ్డును బుధవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెంట్రల్ కమిటీ డైరెక్టర్ మహంకాళి రంగప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానవత గౌరవ డైరెక్టర్ పెదవీర్రాజు రెడ్డి,మండల చైర్మన్ ఆకుల ధర్మరాజు,మానవత అధ్యక్షుడు దల్లి కేదారేశ్వరరెడ్డి, కార్యదర్శి గద్దె సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ త్రిపుర సుందరి, ఎలికే తాతారావు, గంధం గోపాలకృష్ణ, పెనుమర్తి సురేష్, దారా సురేష్ గుప్తా, కుమార్ రాజా, బేతా రమేష్, టిప్ టాప్ షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చుకల సంరక్షణ మనందరి బాధ్యత

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : పిచ్చుకలను కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు అధ్యక్షత వహించారు. జువాలజీ విభాగం అధినేత ఆర్.విజయ దీపిక మాట్లాడుతూ ఎక్కువ రేడియేషన్ వల్ల పిచ్చుకలు అంతరించిపోతున్నాయని, రేడియేషన్ తగ్గించడం వల్ల పిచ్చుకలను కాపాడుకోవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ ఎం.మధు, సీహెచ్.బదరీనారాయణ, టి.ఝాన్సీరాణి, వెంకటలక్ష్మి, విద్యార్థులు పవన్, మమత, నేహా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం గురించి వివరించారు.



## జంగారెడ్డిగూడెంలో వాహనాల తనిఖీ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో రోజు రోజుకి నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనదారులు పలువురు వాహనాలు నడుపుతూ ప్రమాదాలు చేస్తున్నారన్న ప్రజల ఆరోపణలపై బుధవారం స్థానిక ఎస్సై జ్యోతిబసు పోలీస్ సిబ్బందితో తనిఖీలు ముమ్మరం చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న అశ్వారావుపేట రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు వద్ద పలు ద్విచక్రవాహనాలను ఆయన నిలుపుదల చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానాలు విధించారు. ఒక ద్విచక్రవాహనంపై ముగ్గురు, నలుగురు ప్రయాణించడం, సైలెన్సర్ గొట్టాలు తీసివేసి భయంకరమైన శబ్ధంతో వాహనాలు అతివేగంగా నడపటంతో ప్రజలు, ప్రయాణీకులు భయాందోళనలకు గురవుతున్నారు. పలువురు మైనర్లు ద్విచక్రవాహనాలను నడుపుతూ ప్రమాదాలకు దారి తీస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. జంగారెడ్డిగూడెంలో ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నా వారు కూడా ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపడితే చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ఇప్పటికైనా జంగారెడ్డిగూడెం కేంద్రంలో ఉన్న స్థానిక డీఎస్పీ, సీఐలు ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వాహనదారులకు ఫైన్ వేయకుండా వాహనాలు సీజ్ చేస్తే ప్రమాదాలు అరికట్టవచ్చునని ప్రజలు కోరుతున్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి కారుమూరి

అత్తిలి - మార్చి 20 ( ప్రభాత వార్త ):రాష్ట్ర పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆపధర్మ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తణుకు పట్టణం, ఉండ్రాజవరం రోడ్లో టోని అండ్ గై ఎసెన్సుల్స్ సలోన్ పారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇరగవరం, మెయిన్ రోడ్డులో ఇరగవరం మండలం వైఎస్సార్‌సీపీ పార్టీ" కార్యాలయం పారంభోత్సవం చేశారు. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం లో మండల వైసీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ , డిసిఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు , తణుకు పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగేన సూర్య తదితరులు పాల్గొన్నారు .అత్తిలి మండలం, ఈడూరు గ్రామంలో పట్టాభి సీతా రామ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తణుకు మండలం, దువ్వ గ్రామంలో వేణుగోపాల స్వామి రథోత్సవ కార్యక్రమంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. తణుకు, పైడిపర్రులో బాలవెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కారుమూరి పాల్గొన్నారు. అత్తిలి మండలం, ఈడూరు గ్రామంలో పట్టాభి సీతా రామ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తణుకు మండలం, దువ్వ గ్రామంలో వేణుగోపాల స్వామి రథోత్సవ కార్యక్రమంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. తణుకు, పైడిపర్రులో బాలవెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కారుమూరి పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న సీఐ సుభాష్



గణపవరం ప్రభాతవార్త మార్చి 20: నిడమర్రు సీఐ ఎం.సుభాష్ గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి గణపవరం మెయిన్ సెంటర్ నందు రాబోయే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలు అంతా మద్యం, డబ్బు, గిఫ్ట్ ఆర్టికల్స్ మరియు ఇతర ప్రలోభాలకు గురి కాకుండా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంతో వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, సూచించడమైనది. ఎలెక్షన్ కోడ్ అమలులో ఉండగా ఎవరైనా మోడల్ కోడె ఆఫ్ కాండక్ట్ ను దిక్కరించి మధ్యం, డబ్బు, గిఫ్ట్ ఆర్టికల్స్ వగైరాలను ఓటర్లను మభ్య పెట్టె విధంగా పంచినట్లు సమాచారం ఉన్నట్లు అయితే ఎలెక్షన్ కమీషన్ సూచనల మేరకు సి విజిల్ యాప్ నందు సదరు ఇన్ఫర్మేషన్ ను పొందుపరచిన యెడల వారి పై చర్యలు తీసుకుంటారు

## పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై

### జనసేన పార్టీలో భారీ చేరికలు. ధర్మరాజు

గణపవరం ప్రభాతవార్త మార్చి 20: జనసేన పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల కూటమి అసెంబ్లీ అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. బుధవారం గణపవరం మండలం చిలకంపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ చుక్క అప్పారావు, ఉప సర్పంచ్ బొల్లం దుర్గరావు, వారితో పాటు మరో 40 మంది నేతలు పత్సమట్ల ధర్మరాజు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారికి ధర్మరాజు పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ వైసీపీ భూ స్థాపితం అవ్వాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని, ఈ మేరకు పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి కూటమికి మద్దతుగా నిలుస్తానారని అన్నారు.రాబోయేది జనసేన- టీడీపీ-బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, నియోజకవర్గం జనసేన నాయకులు, మండల నాయకులు, గ్రామ జనసైనికులు, టీడీపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రథోత్సవం

అత్తిలి - మార్చి 20 (ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు లో గల రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామి వారి కల్యాణోత్సవాలు సందర్భంగా రథోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు . ఆలయ కమిటీ చైర్మన్ తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ చైర్మన్లు ధనుమూరి తాతాజీ , ఆకుల బుల్లి నాగేశ్వరరావు సర్పంచ్ కసిరెడ్డి బాలాజీ , ఉపసర్పంచ్ తలారి శ్రీనివాన్ , పెద్దింటి పురుషోత్తమాచార్యులు తదితరులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన జరిపారు.



## ఓటును ఇప్పుడైనా నమోదు చేసుకోండి


నరసాపురం ప్రభాతవార్త : స్థానిక శ్రీ వై. యన్. కళాశాల లో బుధవారం నెహ్రూ యువజన కేంద్రం, ఏలూరు వారు "విలువైన ఓటు పై అవగాహనా కార్యక్రమాన్ని" (ఇంటెన్సివ్ వోట్ అ వరేనేస్స్ ప్రోగ్రాం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డిప్యూటీ తశీల్దార్ కుమారి యన్. నిర్మలా జ్యోతి విచ్చేసి ప్రసంగించారు. నిర్మలా జ్యోతి మాట్లాడుతూ ఈనెల చివరి వరకు కూడా ఓటు నమోదు చేసుకోవచ్చు అని ఒకన వేళ ఓటును ఇప్పటి వరకు నమోదు చేసుకోని వారు నేరుగా గాని, ఎప్ ద్వారా గాని ఓటు ను నమోదు చేసుకోవొచ్చును అని చెప్పారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. జి.యస్.వి.యస్. సాయిబాబా మాట్లాడుతూ ఇటువంటి ఓటు పై అవగాహనా కార్యక్రమాల వలన వచ్చే ఎన్నికలలో విద్యార్థిని విద్యార్థులు విజ్ఞతతో తమ ఓటు ను వినియోగించు కోవాలి అని అన్నారు. కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, మాట్లాడుతూ ఓటు వెయ్యడాన్ని విద్యార్థిని విద్యార్థులు తమ బాధ్యతగా భావించి, ఓటు హక్కును ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీ బి. వెంకటరత్నం, యన్.యస్. యస్. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ యస్. యాకోబ్, నెహ్రూ యువజన కేంద్రం వాలంటీర్ కోసూరి రాజేష్, మరియు బి.కామ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజిల్ యాప్ పై అవగాహన కార్యక్రమం



ఆచంట (పోడూరు ), మార్చి-20, ప్రభాతవార్త: మండల కేంద్రం ఆచంట మండల పరిషత్ కార్యాలయంలో, అదేవిధంగా పెనుమంట్ర, పెనుగొండ లో భారత ఎన్నికల సంఘం రూపొందించిన విజిల్ యాప్, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఆచంట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు బుధవారం అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆచంట, పోడూరు, పెనుమంట్ర, పెనుగొండ మండలాల సచివాలయ సిబ్బందికి మరియు గ్రామ రెవిన్యూ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ఆయా మండల ఎంపీడీఓ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సాయినాథునికి భూపతి సేవలు - అభినందించిన కొవ్వలి





నరసాపురం గడ్డిబజార్ అయ్యప్ప స్వామి ఆలయంలో వేంచేసియున్న సాయినాథునికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భూపతి నరేష్ దంపతుల ఆర్థికసాయంతో తయారుచేయించిన మకర తోరణం, సింహాసనం, కలశాలను కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న భూపతి నరేష్ దంపతులను అభినందించారు.

# జనసేన పార్టీలోకి చేరికలు

భీమవరం టౌన్ మార్చి 20 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు సమక్షంలో పళ్ళబోతు శ్రీను గ అధ్వర్యంలో సుమారు 50 మంది జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.స్థానిక గరువుపేట నుంచి పార్టీలో జాయిన్ అయ్యారు.శ్యామ్,సల్మాన్ రాజు,యేసు, మాడపాటి దిలీప్, పాలపర్తి మౌనిక, మైలాబత్తుల సుగుణమ్మ ,ఎన్నాబత్తుల పుష్పవతి ,తణుకుల మరియమ్మ, పిల్లి జ్యోతి తదితరులు పార్టీలో జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ ఈ పార్టీలోకి ఇంకా చాలా మంది జాయిన్ అయ్యి వైఎస్సార్సీపీ పార్టీ మొత్తం ఖాళీ అయిపోతుందన్నరు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు



చెనమల్ల చంద్ర శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి, పత్తి హరి, బండి రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యర్థి అంజిబాబు తో బ్రాహ్మణ సమాఖ్య

భీమవరం మార్చి 20 ప్రభాతవార్త : భీమవరం పట్టణ గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో జనసేన టీడీపి బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు తో కొటికలపూడి గోవిందరావు నేత్రుత్వలోసమ్మాఖ్య సభ్యులతో పరిచయ సమావేశం జరిగింది.సమావేశంలో అంజిబాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు అందరూ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు.బ్రాహ్మణులు అందరూ ఆయనని గెలిపించాలని కోరారు. గోవిందరావు మాట్లాడుతు బ్రాహ్మణులందరూ ఏకమై అంజిబాబు గారిని గెలిపించాలని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని బ్రాహ్మణ సమైక్య సంఘాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి సభ్యులు కనకరాజు సూరి పట్టణ



అధ్యక్షులు చనమల చంద్రశేఖర్ బ్రాహ్మణ సమాఖ్య సంఘ సభ్యులు వేలూరి బుజ్జి మరియు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలి .. ప్రిన్సిపల్ సత్యనారయణ




భీమవరం టౌన్ మార్చి 20 ప్రభాతవార్త :ఓటు విలువ తెలుసుకుని, ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సకుమళ్ళ సత్యనారాయణ అన్నారు. కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు విలువ – ఓటు వినియోగం అంశంపై సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ కొత్తగా ఓటర్లుగా వచ్చిన విద్యార్థులుగా ఓటుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అద్వితీయమని అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జితేంద్ర ల్, కామర్స్ హెడ్ బొమ్మదేవర ప్రభాకర్, ప్రోపెసర్ లావణ్య మాట్లాడుతూ ఓటు రాజ్యాంగ ప్రకారం లభించిందని, దానిని గౌరవించి నిజాయతీగా ఓటు వేయాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.

# పది పరీక్షల్లో కాఫీయింగ్?

జీలుగుమిల్లి–ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లి పది పరీక్ష కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది పరీక్షలలో కాఫీయింగ్ యదేచ్ఛగా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 18, 19వ తేదీలలో జరిగిన తెలుగు హిందీ పరీక్షలు పగడ్బందీగా జరిగిన, బుధవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్ష లో కొన్ని గదుల్లో పదిహేను బిట్లుకు జవాబులు చెప్పినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో జీలుగుమిల్లి మండలం మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల స్క్వాడ్ పర్యవేక్షణ అంతగా లేకపోవడంతో పది పరీక్షల్లో ఇలాంటి సంఘటనలు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మిగిలిన కఠినతరం అయిన లెక్కలు, సైన్స్ సబ్జెక్టులలో కూడా కాపీయింగ్ జరిగే



అవకాశాలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి జీలుగుమిల్లి పది పరీక్ష కేంద్రంపై నిఘా పెట్టి పరీక్షలు ప్రశాంతంగా జరిగాలా జరిగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇరగవరం లో టీడీపీ లోకి చేరికలు

అత్తిలి –మార్చి 20 ( ప్రభాత వార్త ):ఐదేళ్ల వైసిపి పాలనలో బీసీలంతా విసిగిపోయారని తణుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇరగవరం గ్రామ శివారు చిన్న రాముని చెరువు, పిల్లి వారి పాలెం గ్రామాలకు చెందిన వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వారికి టిడిపి కండువా కప్పి స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ గ్రామ పెద్దలు డాక్టర్ దొమ్మేటి సుధాకర్, ఇరగవరం మండల అధ్యక్షులు రామకృష్ణ, టిడిపి జిల్లా కార్యదర్శి వేండ్ల నాగు, పార్టీ గ్రామ అధ్యక్షులు జనార్ధన్ ఆధ్వర్యంలో చేరారు . బీసీలకు తెలుగుదేశం ప్రభుత్వంలో, చంద్రబాబు నాయకత్వంలోనే న్యాయం జరుగుతుందన్న భరోసాతో వారంతా టిడిపిలో చేరారని ఆరిమిల్లీ వివరించారు. వైసిపి పాలనలో సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదని ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ఆయన



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్, ఇరగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ ,ఇరగవరం మండలం కార్యదర్శి బొంతు శ్రీను ఇరగవరం మండల సీనియర్ నాయకులు వేంద్ర నాగు ,ఇరగవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేంద్ర జనార్ధన్, ఏలూరి వీర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు..

## ఘనంగా గోపాల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

కామవరపుకోట, మార్చి 20, ప్రభాతవార్త : ఏలూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు హేమ గోపాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను బుధవారం కామవరపుకోటలో గోపాల్ యాదవ్ యువ సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో గల ఏడు నియోజకవర్గాల నుండి వేల సంఖ్యలో తెదేపా, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వచ్చారు.దెందులూరు,చింతలపూడి నియోజకవర్గాల తెదేపా అసెంబ్లీ అభ్యర్థులు చింతమనేని ప్రభాకర్, సొంగ రోషన్ కుమార్ లు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని గోపాల్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు వేడుకలకు విచ్చేసిన సుమారు 25 వేల మందికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి



రామకృష్ణ, చింతలపూడి మార్కెట్ కమిటీ మాజీ ఏఎంసీ చైర్మన్లు జగ్గవరపు ముత్తారెడ్డి, కోనేరు వెంకట సుబ్బారావు, కైకలూరు జనసేన నాయకులు బివి రావు, మద్ది పోటి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ లోకి చేరిక

అత్తిలి– మార్చి 20( ప్రభాత వార్త) : : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమంతో అందించిన ప్రజారంజక పాలనకు ఆకర్షితులై వైఎస్సార్సీపీ చేరికలు జరుగుతున్నాయని ఆపధర్మ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు వైఎస్సార్సీపీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఇరగవరం మండలం కే కుముదవల్లి, తూర్పు విప్పర్రు, సూరంపూడి గ్రామాల నుంచి మరియు తణుకు పట్టణం 8వ వార్డు నుంచి టీడీపీ, జనసేన పార్టీల నాయకులు మంత్రి కారుమూరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు వైఎస్సార్సీపీ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. ఈ ఒక్క రోజే ఇరగవరం మండలం కే కుముదవల్లి గ్రామం నుంచి 50 కుటుంబాలు, తూర్పు విప్పర్రు గ్రామం నుంచి 70 కుటుంబాలు, సూరంపూడి గ్రామం నుంచి 40 కుటుంబాలు, తణుకు పట్టణం 8వ వార్డు నుంచి 30 కుటుంబాలు పార్టీలోని జాయిన్ అయ్యారన్నారు.

## నేడు లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం

అత్తిలి – మార్చి 20 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శివారు శ్రీహరి ప్రహ్లాద పురం లోగల సుబ్రహ్మణ్య గోమాహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మి నరసింహస్వామి వారి కళ్యాణం గురువారం సాయంత్రం నిర్వహిస్తారు. పిసుపాటి వెంకట రామ సుబ్రహ్మణ్యం , పూర్ణిమ దంపతులు కళ్యాణం నిర్వహిస్తారని ఆలయ ప్రధాన నిర్వాహకులు రవీంద్ర ఫణి గోపాల్ తెలిపారు. 23 న జరిగే ప్రహరీ సేవలో ప్రముఖ సినీ నటుడు సుమన్ పాల్గొంటారని చైర్మన్ గిరిజ తెలిపారు.

## గుడాలకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

పాలకొల్లు (పోడూరు), మార్చి–20, ప్రభాతవార్త: పాలకొల్లులో యూనియన్ బ్యాంక్ సెంటర్ నుంచి పాలకొల్లు వైకాపా అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వార్డ్ లో ప్రజలు ఆయన స్వాగతిస్తూ గడప గడప కు మహిళలు హారతులు పట్టారు.అనంతరం గుడాల మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా వెంటనే మీ గోపన్న ఉన్నాడని, ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో మీకు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. ప్రతి గడపలోనూ జగనన్న ప్రభుత్వం చాలా అద్భుతంగా ఉందని ప్రతి ఇంట్లోను పార్టీలకు అతీతంగా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు అమ్మ ఒడి విద్యాదీవెన జగనన్న ఆసరా నవరత్నాలు, సచివాలయం వ్యవస్థ అద్భుతంగా పని చేస్తుందని ప్రజలు కితాబు ఇస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో మేమందరం గుడాల గోపిని గెలిపించుకుంటామని ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపినట్లు గుడాల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి కమిషన్ మెంబర్ చెల్లె%శీ% ఆనంద్ ప్రకాష్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, పాలకొల్లు పట్టణ అధ్యక్షులు చందాక సత్తిబాబు, మాజీ ఏఎంసి చైర్మన్ సాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందుల షాపు ప్రారంభం

ఆగిరిపల్లి మార్చి 20 ప్రభాతవార్త : స్థానిక స్టేట్ బ్యాంక్ ప్రక్కన జనరిక్ మందుల షాపును బుధవారంప్రారంభించారు . ఈ కార్య గ్రామంలో స్థానిక శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప అప్పా రావు పాల్గొని మాట్లాడుతూ జనరిక్ మందుల మీద ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు ఈ జనరిక్ మందు బిళ్ళలు బ్రాండెడ్ మందు బిళ్ళలు తయారీదారులు ఒకరేరని దానిలో ఉంటే ఔషధం కూడా ఒకటేనని, జనరిక్ మందు బిళ్ళలు వచ్చి షుమారు 20 సంవత్సరములు అయినా కూడా ప్రజలు వాటి మీద అవగాహన కల్పించుకోవడంలేదని ,వాటిని సరిగా ఆదరించుకోవటం లేదని, ఈ రోజున సగటు జీవి ప్రతి ఒక్కరికి షుగరు ,బిపి, థైరాయిడ్, నిద్రలేమి, మానసిక ఒత్తిడి ఇటువంటి రుగ్మతలు ఉంటున్నాయని వాటికి మెడికల్ బిల్లులు విపరీతంగా ఖర్చవుతున్నాయని అందువల్ల ప్రజలు ప్రతి ఒక్కరూ జనరిక్ మందుల పట్ల అవగాహన పెంచుకొని వాటిని ఆదరించవలసిందిగా తెలిపారు. ఆయుష్ మెడి నీడ్స్ యజమాని నాగేంద్ర వరప్రసాద్ మాట్లాడుతూ జనరిక్ మందుల (ఎమ్మార్పీ) మీద 40 టు 80శాతం వరకుతక్కువకు ఇస్తున్నామని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, ఆగిరిపల్లి టౌన్ ప్రెసిడెంట్ చిమట శ్రీనివాసరావు, వాకా సఖేశ్వరరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ఏలూరు పార్లమెంటు నాయకులు గోరు ముచ్చు గోపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు

## ఘనంగా జరిగాయి.



లింగపాలెం ప్రభాతవార్త మార్చి 20: కామవరపు కోట మండలం కంఠమనేని వారి గూడెం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, ఏషియన్ సొల్యూషన్ టెక్నాలజీ కంపెనీ ద్వారా దేశ విదేశాలలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న ఏలూరు పార్లమెంట్ నాయకులు "గోరుముచ్చు గోపాల్ యాదవ్అన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దెందులూరు టిడిపి పార్టీ అభ్యర్థిచింతమనేని ప్రభాకర్ చింతలపూడి టిడిపి అభ్యర్థి సొంగారోషన్ కుమార్ ఏఎంసీ మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి చింతలపూడి ముస్లిం యువ నాయకులు షేక్ అబ్దుల్ గఫూర్ వినోద్ నాయక్ పలువురు నాయకులు ఉన్నారు

# చిరునవ్వుతో ఆరోగ్యంగా జీవించాలి

పోడూరు, మార్చి–20, ప్రభాతవార్త: చక్కని చిరునవ్వుతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోడూరు మండలం చింతల గరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధా నోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన 24వ అంతర్జాతీయ ఆనంద దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ ప్రతీ మనిషీ జీవించి ఉన్నంత కాలం చిరునవ్వుతో ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో 2012వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి మార్చి 20వ తేదీని 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవం'గా ప్రకటించిందని అన్నారు. ఆనందంగా, సంతోషంగా ఉండడానికి చిన్న ఆత్మీయ పలకరింపే మంచి సాధనమని అన్నారు. చిన్న వయస్సు నుండే తోటివారితో ఆనందంగా ఉండడం



అలవర్చుకోవాలని అన్నారు. ఒకరికొకరు అభినందనలు తెలుపుకుంటుండాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా సూర్య కుమార్ వివిధ పత్రికల్లో వచ్చిన హాస్య కార్టూన్లను సేకరించి తయారు చేసిన 'హ్యాపీగా…నవ్ ఎ డేస్' ఆల్బమ్ ని విద్యార్థులకు చూపారు. ఈ కార్యక్రమంలో కే.యల్ వెంకటేశ్వరమ్మ, కే. లీలావతి, యం.వరలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోనాలలో వైసీపీ సమావేశం

అత్తిలి – మార్చి 20 (ప్రభాత వార్త.): తణుకు మండలం కోనాల గ్రామంలో వైఎస్ఆర్సిపి తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో కోనాల గ్రామంలో 21,22 బూత్ కార్యకర్తలసమావేశంనిర్వహించారు. కార్యక్రమంలో వీర్రాజు మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన పథకాల వల్ల లబ్ధి పొందిన ప్రతీ ఒక్కరూ స్టార్ క్యాంపెయినర్లుగా మారి 2024 ఎలక్షన్స్ లో వైఎస్ఆర్సీపీకే ఓటు వేసి జగనన్న నే మరల ముఖ్యమంత్రిగా గెలిపించాలని అన్నారు. తణుకు శాసనసభ్యులుగా కారుమూరి వెంకట నాగేశ్వరావు నీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముళ్లపూడి బాబురావు , సర్పంచ్ మల్లిపూడి చిన్నయ్య ,కోనాల గ్రామ



అధ్యక్షులు గూడవల్లి బాబి , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుమర్తి చిన్నోడు , ఎస్సీ సెల్ నాయకులు గద్దం బాబ్జి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంటు ఉంటే హలో లేకుంటే చలో

### - ఇది చాట్రాయిలో బిఎస్ఎన్ఎల్ దుస్థితి

చాట్రాయి, మార్చి20, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయిలో బిఎస్ఎన్ఎల్ కార్యాలయం దిక్కులు ముక్కు లేకుండా పోయింది. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు పోతే జనరేటర్ ఆన్ అవ్వకపోవడంతో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేకుండా పోతోంది. గతంలో ఉన్న లైన్ మెన్ స్వచ్ఛంద పదవి విరమణ చేసి వెళ్లిపోగా సుమారు నాలుగు సంవత్సరాల నుండి ఆ కార్యాలయము వైపు కన్నీటి చూసే వారే లేకుండా పోయారు. ప్రభుత్వ రంగ సంస్థ అయినా బిఎస్ఎన్ఎల్ మీద అభిమానంతో చాలామంది వినియోగదారులు ఉండగా వారి ఇబ్బందులు ఎన్ని కాకుండా ఉన్నాయి. చాట్రాయి మండలంలో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు అధిక సంఖ్యలో ఉండగా చాలామంది వేరే నెట్వర్క్ కు మారిపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సిగ్నల్ సరిగ్గా ఉండకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ తీసుకున్న బ్యాంకులు సరిగ్గా రాకపోవడంతో వినియోగదారులకు సరైన సేవలు అందించలేకపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చాట్రాయిలో బిఎస్ఎన్ఎల్ సేవలు అదే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## ఏలూరుపాడు లో 30 రోజుల్లో పోలేరమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణం - విగ్రహ ప్రతిష్ట


కాళ్ల మార్చి 20, (ప్రభాతవార్త) :మండలంలోని ఏలూరుపాడు గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణం చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు. 120 సంవత్సరాల క్రితం దాట్ల చిట్టి వెంకటపతి రాజు కలలో పోలేరమ్మ అమ్మవారు కనిపించి దేవాలయాన్ని నిర్మించాలని కోరినట్లు అప్పట్లో ఆయన చిన్న తాటాకుల పాక నిర్మించి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆ తర్వాత దాని స్థానే చిన్న దేవాలయం నిర్మించి పోలేరమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని చెబుతారు. అప్పటినుంచి పోలేరమ్మ ను దాట్ల వారి ఆడపడుచుగా పిలుస్తారన్నారు. తర్వాత దాట్ల చిట్టిబాబు రాజు కుటుంబీకులు ఆలయ బాగోగులు చూస్తూ ఉండేవారు. ఐదు సంవత్సరాలకు ఒక్కసారి గ్రామంలో అమ్మవారి జాతర నిర్వహించేవారు. ఆ జాతర ఇటీవల మూడు సంవత్సరాలు ఒకసారి నిర్వహిస్తున్నారు. గ్రామంలో గ్రామ దేవతలు ఎల్లమ్మ, కొండాలమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల దేవాలయాన్ని పునర్ నిర్మించడానికి సుమారు 8 నెలల క్రితం ప్రారంభించి ఆలయం నిర్మిస్తున్నారు. జనవరి నెలలో సంక్రాంతి సంబరాలు క్షత్రియ సమ్మేళనం కార్యక్రమానికి వచ్చిన క్షత్రియులంతా గ్రామంలో ఉన్న అమ్మవారి ఆలయాలు పునర్నిర్మిస్తున్నారు. ఇప్పటికే పుంతలో ముసలమ్మ ఆలయం నిర్మించారు. పోలేరమ్మ అమ్మవారి దేవాలయం శిధిలావస్థచెందింది దాని స్థానే దేవాలయం నిర్మించాలని తలిచారు. దేవాలయం నిర్మించాలంటే చాలా సమయం పడుతుంది ఏప్రిల్ నెలలో జాతర ఉంది జాతర అయిన తర్వాత ఆలయాన్ని తీసి నూతన ఆలయం నిర్మించండని గ్రామస్తులు కోరారు. దానికి దాట్ల చిట్టి వెంకటపతి రాజు, చిట్టి బాబు రాజు కుటుంబీకులు, బంధువులు గ్రామంలోని దాట్ల వారు, మరి కొంత మంది క్షత్రియులు అంతా కలిసి దేవాలయాన్ని నిర్మించాలని తలిచారు. నెల రోజుల్లో ఆలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. దాంతో ఫిబ్రవరి 18న ఆలయ శంకుస్థాపన పనులు ప్రారంభించారు. శంకుస్థాపన చేసిన 30 రోజుల్లో సుమారు 40 లక్షలతో నాలుగు సెంట్లు స్థలంలో ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. ఆలయ నిర్మాణాన్ని దాట్ల సూర్యనారాయణ రాజు (సురేష్ రాజు), దాట్ల అర్జున్ రాజు, దండు సుబ్రహ్మణ్య రాజు, దాట్ల ప్రసాద్ రాజు, ఆ పరిసర ప్రాంత ప్రజల సహకారంతో 30 రోజుల్లోనే ఆలయం సుందరంగా నిర్మించారు. దాట్ల చిట్టి వెంకటపతి రాజు, ఇని మనుమడు దాట్ల వెంకట సుబ్బరాజు స్వర్ణలత దంపతులిచే పోలేరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట త్రయాహ్నిక దీక్షతో ప్రతిష్టాచార్యులు పుల్లేటికుర్తి శేష మణిదీప్ శర్మ మరి కొంతమంది రుత్వికులతో విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ భూపతి రాజు వెంకట జగ్గరాజు, ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఉండి నియోజకవర్గ జనసేన కన్వీనర్ జుత్తుగ నాగరాజు, ఉండి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ పి.వి.ఎల్. నరసింహారాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు, దాట్ల వాసు రాజు, దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రవి వర్మ , మంతెన ఆంజనేయరాజు, దాట్లసురేష్ రాజు, దాట్లప్రసాద్ రాజు, దాట్ల అర్జున రాజు దండు సుబ్రహ్మణ్యరాజు, దాట్ల మల్లికార్జున రాజు, దాట్ల బాపిరాజు, దాట్ల వెంకట శివ ప్రసాద్ వర్మ, దాట్ల సుజాత, దాట్ల విజయ, దాట్ల లక్ష్మి, గంటా చిన్నమ్మ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రసార మాధ్యమాల్లోని పెయిడ్ ఆర్టికల్స్ పై గట్టి నిఘా ఏర్పాటు : జెసి లావణ్యవేణి

### -ఎంసిఎంసి అనుమతి పొందిన పిదపే పొలిటికల్ అడ్వటైజ్ మెంట్ల ప్రచారం చేయాలి

ప్రభాతవార్త–ఏలూరు : ఎన్నికల ప్రవర్తనా నియమావళికి ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా ఎన్నికల రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అదనపు ఎన్నికల అధికారి బి.లావణ్య వేణి కేబుల్ ఆపరేటర్ లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ప్రచార మాధ్యమాలు, కేబుల్ ఆపరేటర్లు అనుసరించాల్సిన విధి విధానలను వివరించేందుకు జెసి లావణ్యవేణి అధ్యక్షత నసమావేశం జరిగింది. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యంసియంసి సభ్యులు కే.బాబ్జి, జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, ఎంసిఎంసి సభ్యులు వి.మధు సూర్య ప్రకాష్, రెహ్మాన్ అలీ ఖాన్, జిల్లాలోని కేబుల్ ఆపరేటర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ ప్రచార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే పెయిడ్ ఆర్టికల్స్ పై గట్టి నిఘా ఉంటుందని ఈ విషయంలో ప్రచార మాధ్యమాల ప్రతినిధులు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రచార మాధ్యమాలు అనుసరించాల్సిన విధి విధానాలపై భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన తాజా మార్గదర్శకాలు, చట్టాలు మరియు భారత ఉన్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల అనుగుణంగా మీడియా యూనిట్లు ప్రవర్తించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచార ప్రకటనలు పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందిన రాజకీయ ప్రకటనలను మాత్రమే ప్రసారం చేయాలన్నారు. ప్రకటనలలో కుల, మత, భాషాపరమైన, అంశాలు ఉండకూడదన్నారు. ప్రకటనలలో ఇతరులను కించపరిచే అంశాలు, సమాజంలోని వివిధ వర్గాలు, ప్రజలు, కుల,మత పరమైన విమర్శలు, విద్వేషాలను రగిల్చే, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించే విధంగా ఉండకూడదన్నారు. వివాదాస్పద సమాచారాన్ని పూర్తిగా ధృవీకరించిన అనంతరమే ప్రసారం చేయాలనీ, రూమర్లు, అనధికార సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై సెక్షన్ –126 (1)బి ప్రజా ప్రాతినిధ్యచట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రకటనలు ప్రసారం చేస్తే సంబంధిత కేబుల్ ఆపరేటర్లపై చర్య తీసుకుంటామన్నారు. ఎంసిఎంసి అనుమతి లేకుండా చేసే ప్రకటనలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పరిగణిస్తూ చట్టప్రకారం తగుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి లోక్ సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసన సభ అభ్యర్థి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అమమతి ఉందన్నారు. ప్రకటన అనుమతి కోసం అభ్యర్థి దరఖాస్తు చేస్తారని, ప్రసార అంశాలను ప్రసార తేదీకి మూడు రోజులు



ముందుగా ఎంసిఎంసి వారికి అనుమతి నిమిత్తం అందజేయాలన్నారు. ఏఏ తేదీలలో ప్రసారం చేస్తారో దరఖాస్తులో తెలియజేయాలన్నారు. పెయిడ్ న్యూస్ అంశాన్ని సునిచితంగా పరిశీలించజడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన పెయిడ్ న్యూస్ ను గణించి ఆవ్యయాన్ని సంబంధిత అభ్యర్థి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించే విషయంలో మీడియా సహకరించాలని జేసీ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎన్నికల ప్రచారానికి సంబంధించి ముద్రించే కరపత్రాలు తదితరాలపై తప్పనిసరిగా ప్రింటింగ్ ప్రెస్ పేరు, ప్రతుల సంఖ్య ముద్రించి ఉండాలని లేనిఎడల అటువంటి వాటిని గుర్తించి సంబంధిత ప్రింటర్స్ కు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# పేద మహిళలు, పిల్లలకు ఉచిత కోర్సులు..



రెనీ జాయ్ ఢిల్లీలో కార్పొరేట్ అడ్వకేట్. రాయల్ బ్యాంక్ ఆఫ్ స్కాట్ లాండ్‌కు వైస్‌ప్రెసిండెంట్ జీవితం నేర్పిన పాఠాలతో అలేఖ్ ఫౌండేషన్ పేరుతో పేద మహిళలు, పిల్లలకు ఉచితంగా వృత్తి విద్యాకోర్సులు నేర్పించి, వారి కాళ్లపై వారు నిలబడేలా సహాయం చేస్తోంది. అవసరమైనప్పుడు వారి కోసం న్యాయపోరాటాలు చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రచారం చేస్తోంది. ఈ ప్రయాణంలో ఏదీ సవ్యంగా లేదని, ఒడిదొడుకులతో నడిచిన తన జీవితాన్ని, తిరిగి దిద్దుకున్న విధానాన్ని పరిచయం చేస్తోంది.

మా తాతగారు ఆర్మీ ఉద్యోగి, దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసి, చివరకు ఢిల్లీలో స్థిరపడ్డారు. మా అమ్మానాన్నలకు నేను ఒక్కదాన్నే సంతానం, నా చిన్నతనంలో మా అమ్మానాన్నలు విడివిడిగా ఉండేవారు. దీంతో నాన్న నుంచి ఎలాంటి సపోర్ట్, సాయం లభించలేదు. మా అమ్మనాన్నలు అంటే అమ్మమ్మ తాతయ్యలే. దీంతో కుటుంబం అసంపూర్తిగా ఉందని ఎప్పుడూ భావించలేదు. మా అమ్మనాన్నలు విడి విడిగా ఉన్న విషయం ఎవరికీ తెలియలేదు. ఆ రోజుల్లో విడాకులు తీసుకోవడం అనేది సమాజం దృష్ట్యా మంచిది కాదు అనే అభిప్రాయం ఉండేది. అందుకే వాళ్లు చాలా ఏళ్లు విడాకులు తీసుకోలేదు. నేను కాలేజీకి వెళ్లిన తర్వాత వారు చట్టబద్ధంగా విడిపోయారు. సమాజం ఇలా ఆలోచించడం వల్ల ఆ సమయంలో నా తల్లిదండ్రులు విడిపోయారని ఎవరికీ చెప్పుకోలేకపోయాను. ఎందుకంటే ఈ విషయం తెలిస్తే వెంటనే నా పట్ల వారి దృక్పథం మారుపోతుందనే భయం ఉండేది.

**చిన్న వయసులోనే..** నా తల్లిదండ్రులు విడిపోవడానికి గల కారణాలన్నీ చూసిన తర్వాత, ఆడపిల్లలు తమ కాళ్లపై తాము నిలబడాలని నాకు చాలా చిన్న వయసులోనే అర్థమైంది. మా అమ్మమ్మ ఎప్పుడూ ఎంత సంపాదించినా, ఏ పని చేసినా ఫర్వాలేదు. కానీ, నీ కాళ్లమీద నువ్వు నిలబడటమే ముఖ్యం అనేది. కుటుంబంలో ఏ సమస్య వచ్చినా దానిని నివారించే ఉపాయాలను కనుక్కోమనేది. అలాంటి వాతావరణంలో పెరగడం వల్ల పెద్దయ్యాక మహిళల హక్కుల కోసం పోరాడాలని అనుకునేదాన్ని. చదువు తర్వాత బ్యాంకింగ్ రంగంలో సేల్స్ అండ్ మార్కెటింగ్ టీమ్‌లో చేరి, నా కెరీర్‌ను ప్రారంభించాను.

**నష్టం తెచ్చిన కష్టాలు :** మా అమ్మ జాతీయ బ్యాంకులో పనిచేసేది. ఆ ఉద్యోగంలో ఒత్తిడి ఎక్కువ కాబట్టి బ్యాంకులో చేరవద్దని ఎప్పుడూ చెబుతుండేది. కానీ, మార్కెటింగ్ రంగంలో ఏదైనా చేయాలనుకున్నాను కాబట్టి బ్యాంకులో అవకాశం రాగానే వదలలేదు. ప్రతి పనినీ నేర్చుకున్నాను. పదకొండేళ్లపాటు బ్యాంకులో పనిచేశాను అక్కడ పనితీరుతో అతి పిన్నవయసులో బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందాను. ఒకనొక సమయంలో ఉద్యోగంపై విసుగు అనిపించి స్టాక్



మార్కెట్‌లో కన్సల్టింగ్ పనిని ప్రారంభించాను. స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యి, తీవ్ర నష్టం చవిచూశాను. వ్యాపార భాగస్వాములు మోసం చేశారు. ఉద్యోగం మానేసిన ఏడాదిన్నర కాలం చాలా దారుణంగా గడిచింది. తిరిగి తక్కువ జీతం, ఎక్కువ పనిగంటలు చేసేలా బ్యాంక్ ఉద్యోగంలో చేరాల్సి వచ్చింది. అయితే, బ్యాంకింగ్ అనుభవాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సీనియర్ల సలహాతో 'లా' చదివాను. అప్పటికి నా కూతురికి నాలుగేళ్లు. ఓ వైపు ఉద్యోగం, మరో వైపు చదువు, ఇంటిపని.. అంత తేలికయ్యేది కాదు. స్త్రీలపనికి సమాజంలో అంత త్వరగా అంగీకారం లభించదు. ఎందుకంటే స్త్రీ సామర్థ్యాల పట్ల ప్రజల వైపు ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో క్లయింట్స్‌ను ఒప్పించడానికి, వారిలో విశ్వాసం కలిగించడానికి నేను రెండు రెట్లు ఎక్కువ కష్టపడాల్సి వచ్చింది. నా దృక్పథాన్ని, పని విధానాన్ని మార్చుకున్నాను. నన్ను నేను ఉత్సాహపరచుకుంటూనే ఉన్నాను. మెల్లగా నా గమ్యం వైపు కదిలి ఈ రోజు ఈ స్థితికి చేరుకున్నాను.

**అభిప్రాయ భేదాలు తలెత్తినా..** నా భర్తకు నాకు మధ్య అనేక విషయాల్లో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో మేమిద్దరం విడిపోవాలనుకున్నాం. భార్యాభర్తలుగా కాకుండా స్నేహితులుగా మారడం ద్వారా మా సంబంధాన్ని మరింత మెరుగ్గా కొనసాగించవచ్చని భావించాను. నాకూతురికి మంచి పెంపకాన్ని అందించడానికి అన్ని ముఖ్యమైన నిర్ణయాలుకలిసి తీసుకుంటాం. కానీ, మేం విడిగానే ఉంటాం మా కుటుంబంలో 'లా' చదివినవారు ఎవరూ లేరు. నేను చాలా కేసుల్లో మహిళల తరపున నిలబడి న్యాయం చేశాను. ఈ రంగంలో లీగల్ అడ్వైజర్‌గా నాదైన ముద్ర వేయగలిగాను. 2015లో అలేఖ్ ఫౌండేషన్‌ను ప్రారంభించి మహిళల జీవితాలను మెరుగుపరిచే పనిని చేపట్టాను. లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాను. ఫౌండేషన్ ద్వారాబాలికా విద్య, వృత్తి విద్యలలో నైపుణ్యాలకు సంబంధించిన కోర్సులు ఇవ్వడంలో కృషి చేస్తున్నారు. రొమ్ము, క్యాన్సర్, పీరియడ్స్, శానిటేషన్ వంటి ఆరోగ్య సమ్యలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నాను.

**పర్యావరణ పరిరక్షణ...** నిరుపేద బాలికల చదువుకు బాధ్యత తీసుకున్నాను. ఇటీవల నాగాలాండ్‌లో సౌండ్ ఇంజినీరింగ్‌లో శిక్షణ ఇవ్వడానికి ఒక కాలేజీతో టై అప్ అయ్యాం. దీనికి అయ్యే ఖర్చులను ఫౌండేషన్ భరిస్తుంది. పర్యావరణానికి మేలు కలిగేలా అవగాహన ప్రచారం నిర్వహిస్తున్నాను. వాతావరణ మార్పుల నుండి చెట్లను రక్షించడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం పేపర్‌లెస్ జీవనశైలిని ప్రోత్సహించడం చేస్తుంటారు అని తన ప్రస్థానాన్ని వివరించెంది రెనీ.

# ఏ వయసులో మొదలు పెడుతున్నారు..



యుక్త వయసులో తరచూ హార్మోన్లలో మార్పులు, నూనె ఉత్పత్తులు పెరిగి మొటిమలు, మంట ఏర్పడతాయి. ఈ వయసే ప్రధానం కాబట్టి జాగ్రత్తలు తీసుకోకపోతే ముందస్తు వృద్ధాప్య ఛాయలు వచ్చే అవకాశం ఉంది.

ఇందుకుగానూ..

❖. ముందుగా మీ చర్మ తత్వాన్ని తెలుసుకోవాలి. సాధారణంగా యుక్త వయసులో చర్మం పొడిగా, జిడ్డుగా అనిపిస్తుంటే మీ చర్మానికి సరిపడే వాటిని ఎంపిక చేసుకోవాలి.

❖. ముఖాన్ని రోజుకు రెండుసార్లు శుభ్రపరచుకోవాలి. దీనికి సల్ఫేట్ లేని క్లెన్సర్‌ను ఎంపిక చేసుకోవాలి. ఇవి మన చర్మం పొడిబారడానినన తగ్గించి ముఖంపై పేరుకున్న మురికి, నూనె, ఇతర కాలుష్య కారకాలను తొలగించడానికి సాయపడతాయి. చర్మాన్ని మృదువుగానూ ఉంచుతాయి.

❖ మాయిశ్చరైజర్‌ను బెస్ట్ ఫ్రెండ్‌గా చేసుకోవాలి. జిడ్డు, చర్మం ఉన్నప్పటికీ మాయిశ్చరైజర్‌ను రోజూ రాయడం అలవాటు చేసుకోవాలి. ఇది చర్మాన్ని బిగుతుగా కాకుండా హైడ్రేట్గా ఉంచుతుంది. అదనపు నూనెల ఉత్పత్తిని అడ్డుకుని చర్మాన్ని జిడ్డు లేకుండా సమతుల్యం చేస్తుంది.

❖ రసాయనాలు, ఆల్కహాల్, పరిమళాలతో కూడిన సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇవి చర్మాన్ని పొడిగా చేసి చికాకు పెడుతుంటాయి. ఉత్పత్తులను ఎంచుకునే ముందు బిపిఎ, థాలేట్స్, పారాబెన్‌లు, సువాసనలు లేని, గాఢతకునతక్కువ ఉండే సౌందర్య ఉత్పత్తులను ఎంచుకుంటే చర్మంపై వచ్చే మంట, ఎర్రబడటం తగ్గి ముఖానికి నిగారింపునిస్తాయి.

# తరగతిలో తక్కువ మంది ఉంటే..



చాలా స్కూళ్లు మేం తరగతి గదుల్లో ఎక్కువ మంది పిల్లల్ని కూర్చోబెట్టం. మా బోధనే ప్రత్యేకం అంటూ ఢంకా బజాయిస్తూ చెబుతుంటాయి. అయితే వాస్తవానికి తరగతి గదుల్లో తక్కువమంది విద్యార్థులకే బోధించినా, ఆర్థికంగా వెనకబడిన పిల్లల మార్కుల్లో ఎటువంటి పురోగతీ లేదని థైజు యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైంది. అంతేకాదు పైగా ఇది పిల్లలు విజయం సాధించే అవకాశాల్నీ తగ్గిస్తుందట. మొత్తం 2700 మంది హైస్కూల్ విద్యార్థులపై ఈ అధ్యయనం చేశారు. వారందరూ ప్రోగ్రామ్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ అసెస్‌మెంట్ అనే సర్వేలో పాల్గొన్నారు. అందులో రీడింగ్, గణితం, సైన్సులలో వారికున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే సామర్థ్యం ఎలా ఉందో అంచనా వేశారు. దాంతోపాటు క్లాస్ రూమ్ పరిస్థితులు, స్కూల్ రిసోర్సులు, సంస్కృతీ వంటి భిన్న అంశాలను పరిగణనలోకి తీసుకున్నారట. మరో ముఖ్య విషయం ఏంటంటే.. పిల్లల సంఖ్యకూ, వాళ్ల మార్కులకీ సంబంధం లేదట. అందుకే క్లాస్ రూముల్లో పిల్లల సంఖ్యను తగ్గించే విధానం కంటే నైపుణ్యాలున్న టీచర్లను నియమించుకోవడం వల్ల మంచి ఫలితాలు అందుకోవచ్చని స్కూలు యాజమాన్యాలకు సూచిస్తున్నారు పరిశోధకులు. అప్పుడే పిల్లల్లోనూ స్థిత ప్రజ్ఞత పెరుగుతుందని చెబుతున్నారు.

# వెండికి టెంపుల్ డిజైన్

నగలంటే మక్కువ లేని మగువ ఉంటుందా? ఎప్పటికప్పుడు వచ్చే ట్రెండ్‌లను ఒడిసి పట్టుకుని మేనుపై మెరిపించనిదే మనసు ఊరుకుంటుందా?అయితే, ఆధునిక వస్త్రధారణ మీదకు ఆదిరే లుక్ కావలంటే.. అనినన సార్లూ పసిడి నగలే అక్కర్లేదు. వెండి మెరుపులా సరిపోతాయంటోంది ఈ తరం, అందుకే వారి ఆలోచనల్ని పసిగట్టిన తయారీ దారులు.. టెంపుల్ స్టైల్ డిజైన్‌లతో, పచ్చలూ, కెంపులూ, ముత్యాలు వంటి మేలు జాతి రత్నాలతో పొదిగిన వెండి నెక్లెస్‌లను తీసుకొచ్చారు. ఇప్పుడు అవి అందరి మనసై దోచుకుంటున్నాయి. వాటిపై ఓ లుక్కేయండి.















# వీగన్ గుడ్డు !

ప్రతి ఏడాదీ కొన్ని ఫుడ్ ట్రెండ్స్ మనల్ని పలకరిస్తుంటాయి కదా! అలా ఈ సంవత్సరం వచ్చిన వాటిల్లో వీగన్ గుడ్డు ఒకటి. వంటకాల్లో గుడ్డుకు ప్రత్యామ్నాయంగా ఈ వీగన్ వాటిని వాడుతున్నారు. పోషకాలు కూడా అదే స్థాయిలో అందుతాయి. సాధారణ గుడ్లు తినడానికి ఇష్టపడని వారికి



రెస్టరంట్లలో ఈ వీగన్ గుడ్లని ఇప్పటికే ప్రత్యామ్నాయంగాం వాడుతున్నారు. కోళ్లతో గుడ్డు పెట్టించేందుకు హార్మోన్లని వాడటం, యాంటీబయాటిక్‌లు ఉపయోగించడం, ఈకొలి బ్యాక్టీరియా విస్తరించడం, పర్యావరణానికి చేటు వంటి కారణాలతో చాటామంది సాధారణ గుడ్లకి దూరమవుతున్న వేళ ఈ వీగన్ గుడ్లకి ప్రాధాన్యం పెరుగుతోంది. జస్ట్ ఎగ్, జీరోఎగ్, వీగన్ ఎగ్ వంటి సంస్థలు ఈ ఉత్పత్తులని అందిస్తు న్నాయి. టోఫు, అవిసె గింజలు వంటివాటితో వీటిని చేస్తున్నారు వినియోగించుకోవడమూ తేలిక.

# తప్పులు క్షమింపుము..

**భక్తికి కొలతలు లేవు.** భక్తుడు దైనిందిన జీవనంలో గాని, ప్రత్యేక సమయంలోగాని తన కోసంగాని, ఇతరుల కోసంగాని, దైవ సహాయం అర్థిస్తాడు జరుగుతుంది. ఆ దైవము కారణము ఏదైనా సరే, భక్తుని కోరికనుగాని, అభీష్టమునుగాని, సంకల్పమునుగాని నెరవేర్చుటకు సిద్ధపడతాడు. ఆహారము లభించక, శిష్యులతోపాటు పస్తులుండిన వ్యాసునకు ఆగ్రహము కలుగుట కూడ తగదన్నవి మన పురాణములు, ఇక ప్రత్యేక్ష దైవమైన సాయి విషయము అందులకు భిన్నముగా ఉండునా? ఉండదా?భాస్కర మగధి, ఆయన భార్య ఇరువురు సాయి భక్తులే. ప్రతి గురువారం ఒక పూలమాలను బాబాకు అర్పించి మరునాడు భార్యాభర్తలు ఇరువురు ఆ పూలమాలను చౌపాతి వద్ద గల సముద్రములో కలిపే వారు. ఆ రోజు మే 7, 1986, భార్యా భర్తలిరువురు మామూలుగా మాట్లాడుకొనుచుండగా ఆ మాటలు భక్తి వైపు మళ్లినవి. ఇక నుండి మీరు సాయిబాబా పూజ మానివేయండి. ఆయన మనకు ఏమి చేసినాడు? మనము ధనికులముగాము అని ఆయన భార్య అన్నది. ఇంకను ఆమెకు కోపము హెచ్చినది. సాయి పటము, ఆరతుల, స్థవనమంజరి పుస్తకములను, పూలమాలను సంచిలో పెట్టుకొని భర్తతో కలిసి చౌపాతి దగ్గరున్న సముద్రములో పారవేసినది. ఇంకను సంచిలో పుస్తకములు, పూవులు ఉన్నవేమోన్న అనుమానముతో సంచిని బోర్లించినది సముద్రములోనికి. ఇక ఆ భార్యాభర్తలు ఇంటికి చేరారు. భాస్కర మగధి మనసులోనే సాయిని ప్రార్థించుకున్నాడు.




ఆధ్యాత్మికం



తరువాత శుక్రవారము నాడు భాస్కర మగధి ఆ సంచీని ఒకసారి తెమ్మన్నాడు. భార్య తెస్తున్నాను అని జవాబిచ్చింది. వెంటనే ఆమె కెవ్వున కేక వేసింది. ఆమె వద్దకు భర్తపోగా, ఆమె ఆ సంచిని చూపినది. ఆ సంచిలో సముద్రములో పారవేసిన సాయి పటము. ఆరతుల, స్థవనమంజరి పుస్తకములు, పూలమాల మొదలైనవి ఉన్నాయి. ఆమెకు సాయి మహత్తు తెలిసినది. క్షమింపుమని భర్తని కోరినది. క్షమించు వాడు సాయియే అనినాడు భార్యతో. ఆ భార్యాభర్తలు సాయిని క్షమింపుమని కోరిన, ఆ సిద్ధ పురుషుడు అందుకు సిద్ధమే !

**- యం.పి.సాయినాథ్**

# మోహం హింసకు దారితీయవచ్చు..




**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నేను ఒక పేరున్న స్వచ్ఛంధ సంస్థలో కుటుంబ సలహా కేంద్రం బాధ్యతలు చూస్తున్నాను. సోషల్‌వర్క్‌లో పిజి పిహెచ్ చేశాను. ఎక్కువగా ప్రేమ సమస్యలు, కుటుంబ కలహాలు చిన్న చిన్న మానసిక సమస్యలకు సలహాలు ఇస్తుంటాను. అయితే మంచి ఎంత చెప్పినా మారడం లేదు. ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలు, వివాహేతరబంధాలు ఉన్న వారిని మార్చడం కష్టంగా ఉంది. ఐదారు దఫాలు కౌన్సెలింగ్ చేసినా మారడం లేదు. ఈ మధ్య కాలంలో ఇలాంటి వ్యవహారాలు హత్యలకు దారితీస్తున్న సందర్భాలను చూస్తున్నాము. అన్నమయ్య జిల్లాలోని ఒక గ్రామంలో వారం క్రితం కన్న కూతురు తన ప్రియునితో కలిసి తండ్రిని హత్య చేసింది. మొదట ఎవరోకానివారు ఈ దారుణానికి పాల్పట్టారని భావించారు. అయితే పోలీసుల దర్యాప్తులో కూతురు, ఆమె ప్రియునితో కలిపి హత్య చేశారని వెల్లడయింది. ఇద్దరిని అరెస్టు చేశారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలకు చెందిన 19 ఏళ్ళ ఇంజినీరింగ్ విద్యార్థిని హత్య సంచనంగా మారింది. ఆమెను తల్లికొట్టి చంపినట్లు ఆమె సోదరుడు ఫిర్యాదు చేశారు. అయితే ఆమెకు పెళ్ళి నిర్ణయించడంతో ప్రియుడు హత్య చేశారని ఆమె తండ్రి ఆరోపిస్తున్నారు. రెండు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనికి కారణం మాత్రం ప్రేమ వ్యవహారమే అన్నది గమనించాలి. ఇది పరువు కోసం తల్లి చేసిన హత్యా లేక ప్రియుడే యముడయ్యాడా అన్నది తేలాల్సి ఉంది. ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు పలుఅనుమానాలు సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రేమ మోహం వివాహేతర బంధం కోసం కొందరు కిరాతకులుగా ఎందుకు మారుతున్నారో అర్థం కావడం లేదు. తండ్రిని కూతురు, కూతుర్ని తల్లి లేదా కుటుంబ సభ్యులు ఒకరిని ఒకరు చంపుకోవడానికి ప్రధాన కారణాలు ఏవి? అన్నది అంతు పట్టడం లేదు. ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్తగా కర్తవ్యం బోధపడటం లేదు. కాబట్టి వ్యామోహం తగ్గంచి, వివేకం పెంచే మార్గాలు చూచించండి. **- ఒక సోదరి, ఆంధ్రప్రదేశ్.**



**జవాబు :** అమ్మా మీ సందేహాలు సహేతుకంగా ఉన్నాయి. ప్రతి వ్యక్తిలో సానుకూల, ప్రతికూల ఉద్వేగాలు ఉంటాయి. అధిక శాతం మంది ఉద్వేగాలను నియంత్రించుకుంటుంటారు. వ్యక్తిత్వం కుటుంబ నేపథ్యం, పరిసరాలు ఇతర అంశాలు ఉద్వేగాల నియంత్రణకు దోహద పడుతుంటాయి. కొందరు ఉద్వేగాల నిర్వహణ తెలిసి ప్రవర్తిస్తుంటారు. ఇలాంటి వారిని ఉద్వేగ ప్రజ్ఞావంతులు అంటాము. అలాంటి వారి స్థిత ప్రజ్ఞలు అని కూడ అనవచ్చు. అవి తక్కువ మంది తమలోని ఉద్వేగాలకు బానిసలుగా మారుతుంటారు. వ్యవన పరుల ప్రవర్తన వీరి ప్రవర్తన ఒకలాగే ఉంటుంది. కొద్దిమందిలో ప్రేమ వ్యామోహం తపన, తాపం తీవ్ర రూపం దాలుస్తాయి. కోపం, ఆవేశం, పగ, ప్రతీకారంతో చెలరేగుతుంటారు. ఇలాంటి వారిలో ప్రవర్తనా లోపాలు ఉద్వేగ లోపాలు, హార్మోన్ల అసమతల్యత ఉంటుంది. అతి కొద్దిమందిలో మానసిక రుగ్మతలు కూడ ఉంటాయి. కాబట్టి కేవలం అందరిని హితోపదేశాలు చెప్పి మార్చడం సాధ్యం కాదు. కౌన్సెలింగ్ అంటే కేవలం మంచి మాటలు చెప్పడమే కాదు. వారిలోని లోపాలను వారే గుర్తించి వారంతకు వారు బయట పడటానికి తోడ్పాటు అందించడం అన్నది గమనించాలి. ఒక మోస్తరు ప్రవర్తనా లోపాలు లేదా దృక్పథంలో లోపాలను కౌన్సెలింగ్‌తో తగించవచ్చు. అయితే తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు మూలాలు తెలుసుకుని తగిన చికిత్సా పద్ధతులు ఆచరించాలి. అవసరం అయితే మందులు కూడా వాడాలి. కాబట్టి కొంత జటిలమైన వ్యక్తులను సైకాలజిస్టు లేదా సైకియాంనరటిస్టుల వద్దకు పంపండి.

వ్యధ




## ఐపిఎల్ 17 సీజనులో

# స్మార్ట్ రీప్లేస్ సిస్టమ్

### హాక్ ఐ గ్రాఫిక్స్‌తో స్పష్టమైన పిక్చర్లు

### నిర్ణయాల్లో కచ్చితత్వం, వేగాన్ని పెంచేలా సరికొత్త టెక్నాలజి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులకు పండుగ లాంటిది. ఇదే సమయంలో ఈ మ్యాచ్‌లు నరాలు తెగే ఉత్కంఠను సైతం అందిస్తాయి. ఈ నెల 22 నుండి ప్రారంభం కాబోతున్న ఐపీఎల్-2024కు సంబంధించి 17 సీజన్ కోసం అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తూ టెన్షన్ తట్టుకోలేకపోతున్నారు. అటువంటి క్రికెట్‌లో ఒక్క పరుగు, ఒక్క వికెట్, ఒక్క క్యాచ్ కూడా మొత్తం మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తాయి. ఇలాంటి క్రికెట్ లీగ్‌లో అంపైర్ నిర్ణయం అత్యంత కీలకమవుతుంది. అంపైర్ తీసుకునే ఒక తప్పుడు నిర్ణయం మ్యాచ్‌నే కాదు టైటిల్‌ను కూడా దూరం చేయవచ్చు. ?లాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు ఐపీఎల్ 17వ సీజనులో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిబిసి) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడుతోంది. అంపైర్‌లు వేగంగా, కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు స్మార్ట్ రీప్లే సిస్టమ్ (ఎస్ఆర్ఎస్)ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఎనిమిది హాక్ హై స్పీడ్ కెమెరాలు గ్రౌండ్ చుట్టూ ఉంటాయి. ఈ కెమెరాలను పెయిర్స్‌గా ఉంచుతారు. గ్రౌండ్ రెండు వైపులా, స్ట్రెయిట్ బౌండరీల వద్ద రెండు, స్క్వేర్ లెగ్ పొజిషన్ రెండు వైపులా ఉంటాయి. హాక్ ఐ అనేది ప్రధానంగా క్రికెట్, టెన్నిస్ వంటి స్పోర్ట్స్‌లో అబ్జెక్ట్స్‌ను ట్రాక్ చేయడానికి ఉపయోగించే కంప్యూటర్ సిస్టమ్. వాస్తవానికి క్రికెట్ కోసం ఈ సిస్టమ్‌ను డెవలపన చేశారు. హాక్ ఐ, బాల్ మూవ్‌మెంట్స్‌ను క్యాప్చర్ చేయడానికి గ్రౌండ్ చుట్టూ ఉంచిన హై స్పీడ్ కెమెరాలను ఉపయోగిస్తుంది. క్రికెట్‌లో హాక్ ఐ ప్రధానంగా రెండు అవసరాలకు ఉపయోగిస్తారు. మొదటిది డెసిషన్ రివ్యూ సిస్టమ్ (డిఆర్ఎస్) ఉంటుంది. డిఆర్ఎస్‌లో హాక్ ఐ చాలా కీలకంగా వ్యవహరిస్తుంది. ఎల్‌బీడబ్ల్యూ రివ్యూ సమయంలో బాల్ వికెట్స్ తాకిందా, ప్యాడ్‌లు మిస్ అయిందా వంటివి అంచనా వేయడంలో సహాయపడుతుంది. అలానే బ్రాడ్‌కాస్ట్ అనాలసిస్ కోసం ఉపయోగిస్తారు. వ్యూయర్స్‌కి బాల్ స్వింగ్, స్పిన్ మూవ్‌మెంటన్స్‌ను చూపిస్తుంది. బ్రాడ్‌కాస్టర్‌లు తరచుగా డెలివరీలను అనలైజ్ చేయడానికి హాక్ ఐ గ్రాఫిక్స్ ఉపయోగిస్తారు. కాగా కొత్త సిస్టమ్‌లో టివీ అంపైర్ ఇద్దరు హాక్ ఐ ఆపరేటర్లు ఒకే గతిలో కలిసి పని చేస్తారు. ఇద్దరు ఆపరేటర్లు, గ్రౌండ్‌లోని ఎనిమిది హాక్ ఐ హై స్పీడ్ కెమెరాల ద్వారా క్యాప్చర్ చేసిన ఇమేజ్‌లను టివీ అంపైకి అందచేస్తారు. గతంలో హాక్ ఐ ఆపరేటర్లు, థర్డ్ అంపైర్ మధ్య మధ్యవర్తిగా వ్యవహరించిన టివీ బ్రాడ్‌కాస్ట్ డైరెక్టర్ రోల్ కొత్త సిస్థమ్‌లో అవసరం లేదు. అలాగే అంపైర్‌కి మరిన్ని ఆప్షన్లు ఉంటాయి. టివీ అంపైర్ ఇప్పుడు మునుపటి కంటే స్ప్లిట్ స్క్రీన్ ఇమేజ్‌లు సహా మరిన్నొ విజువల్స్‌కు యాక్సెస్ పొందుతాడు. బౌండరీ రోప్‌పై ఉన్న ఫిల్డర్ మిడ్ ఎయిర్‌లో ఓవర్ హెడ్ క్యాచ్ అందుకోవడం వంటి విజువల్స్ గతంలో పొందడం కష్టంగా ఉండేది. అయితే క్యాచ్ సమయంలో ఫిల్డర్ పాదాలు, చేతుల స్ప్లిట్ స్క్రీన్ వ్యూస్, సింక్రనైజ్డ్ వీడియో పుటేజ్‌తో, బౌండరీ క్యాచ్‌లకు సంబంధించిన నిర్ణయాలు మరింత కచ్చితమైనవిగా, వేగంగా మారనున్నాయి. అదేవిధంగా ఓవర్ త్రో ద్వారా ఫోర్ వచ్చినప్పుడు త్రో సమయంలో బ్యాటర్‌లు క్రాస్ అవుతున్నారో లేదో స్ప్లిట్ స్క్రీన్ డిస్‌ప్లే చేస్తుంది. ఆ నిర్దిష్ట సమయంలో మూమెంట్‌లో క్యాప్చర్ చేసిన సింక్రనైజ్డ్ వీడియో, ఇమేజ్‌లతో హాక్ ఐ ఆపరేటర్లు టివీ అంపైర్‌కు స్పష్టమైన చిత్రాలను అందించగలరు. గత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల్లో ఇటువంటి అవకాశం ఉండేది కాదు. ?ఇండియన్ ప్రీమియర్ లీగ్-2023 వరకు, హాక్ ఐ కెమెరాలు బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ కోసం మాత్రమే ఉపయోగించారు. ఇటీవల ఎంపిక చేసిన అంపైర్లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు రెండు రోఉల వర్క్‌షాప్‌ను నిర్వహించింది. వారిలో దాదాపు 15 మంది భారత్, విదేశీ అంపైర్లు ఐపీఎల్-2024లో స్మార్ట్ రీప్లే సిస్టమ్‌తో పని చేస్తారు. ది హండ్రెడ్ కాంపిటేషన్‌లో ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డ్ ఇదే విధమన రిఫరల్ సిస్టమ్‌ని టెస్ట్ చేసింది.

## కొత్త యాంథమ్‌ను విడుదల చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్


### ఐపిఎల్‌లో వివిధ జట్లతో నాలుగు సార్లు ఢీ

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి మరి కొద్ది గంటల ముందు మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) కొత్త ఆంథెమ్‌ను విడుదల చేసింది. 'సన్ రైజర్ మేము బ్రో..పక్కా ఇంకో రేంజ్ బ్రో..' అంటూ సాగే ఈ పాట మాస్ బీట్‌తో ఆరెంజ్ ఆర్మీ అభిమానులను అలరిస్తోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ బుధవారం దీన్ని విడుదల చేసింది. క్యాచీ లిరిక్స్‌తో పాటు, మాస్ బీట్స్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్నాయి. ఈ వీడియోలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సారధి పాట్




కమిన్స్, ఎయిడెన్ మార్క్రమ్, భువనేశ్వర్ కుమార్, ట్రావిస్ హెచ్, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ వర్మ, ఉమ్రాన్ మాలిక్, రాహుల్ త్రిపాఠిలతో పాటు, ఇతర క్రికెటర్లూ కనిపించారు. పాటల తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా హైదరాబాద్‌లోని చారిత్రాత్మక ప్రదేశాలైన చార్మినార్, మొజంజాహీ మార్కెట్, దుర్గం చెరువులను చూపించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17లో భాగంగా ఈ నెల 23న సన్ రైజర్స్ హైదరాబాద్ టైటిల్ వేట మొదలుపెట్టనుంది. ఫస్ట్ షెడ్యూల్ ఈ నెల 22 నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకూ జరగనుండగా, సన్ రైజర్స్ హైదరాబాద్ నాలుగు సార్లు వివిధ జట్లతో పోటీ పడనుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తొలి మ్యాచ్ ఈ నెల 23న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్ వేదికగా ఆడనుంది. ఆ తర్వాత ఈ నెల 27వ తేదీన సొంత గ్రౌండ్ ఉప్పల్‌లో ముంబై ఇండియన్స్‌తో రెండో మ్యాచ్ ఆడాల్సి ఉండగా, గుజరాత్ టైటాన్స్‌తో ఈ నెల 31వ తేదీన అహ్మదాబాద్‌లో మ్యాచ్ ఆడుతుంది. ఇక ఏప్రిల్ 5వ తేదీన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.

ఆట



# గ్రాండ్‌గా ఐపిఎల్ ఓపెనింగ్

### ఏర్పాట్లలో తలమునకలై ఉన్న ఐపిఎల్‌బి

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు (ఐపీఎల్) సంబంధించిన 17వ సీజను మరి కొన్ని గంటల వ్యవధిలో ప్రారంభం కానుండి. ఈ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు (ఐపీఎల్‌బి) సన్నాహాలు చేస్తోంది. ప్రతీ ఏడాది కంటే ఈ సీజన్‌ను మరింత ఘనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయడంలో తలమునకలై ఉంది. అందు కోసం సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహించనుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ వెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. ఇక వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ష్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ప్రోగ్రామ్‌లో సింగర్ సోనూ నిగమ్ ముందుగా ఆట పాటలతో ప్రేక్షలను అలరించనున్నారు. తదుపరి సింగర్ రెహమాన్ గ్రూప్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఉంటుంది. ఇక చివరి 30 నిముషాల్లో బాలీవుడ్ హీరోలు అక్షయ్, టైగర్ కలసి సూపర్ హిట్ పాటలకు డ్యాన్స్ వేయనున్నారు. చివర్లో రెహమాన్, సోనూ వీరితో కలిసి స్టేజీపై స్టెప్పులేయనున్నారు. కాగా అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. అందులో సోనూ నిగమ్, రెహమాన్, అక్షయ్ కుమార్, టైగర్ ఫెర్ఫార్మెన్స్ అంటే సీజన్‌కు ఈవెంట్‌కు ప్రత్యేకం కానుట్టే అవుతుంది. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు తొలుత 21 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే విడుదల చేసింది. రెండో విడత షెడ్యూల్ త్వరలోనే విడుదల చేయనుంది.

### ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై

## శ్రీలంక క్రికెటర్ హసరంగపై వేటు

**హైదరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:** టెస్టు క్రికెట్ మ్యాచ్‌లకు రిటైర్మెంట్ ప్రకటించి మళ్లీ దాన్ని వెనక్కి తీసుకున్న శ్రీలంక లెగ్ స్పిన్నర్, స్టార్ ఆల్ రౌండర్ వానిందు హసరంగపై వేటు పడింది. బంగ్లాదేశ్‌తో రాబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పాల్గొనకుండా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సస్పెండ్ చేసింది. ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గాను ఐసీసీ సీరియర్‌గా తీసుకుంది. రెండు రోజుల క్రితం బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై హసరంగ అసహనం వ్యక్తం చేశారు. అలాగే అంపైర్ చేతిలో ఉన్న తన క్యాప్‌ను బలంగా లాక్కొని వెళ్లిపోయాడు. దీనిపై జరిపిన విచారణలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నియమ, నిబంధనలను ఉల్లంఘించినట్లు ఐసీసీ నిర్ధారణ చేసిన తదుపరి అతన్ని రెండు మ్యాచ్‌ల్లో ఆడకుండా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా సుదీర్ఘ




ఫార్మాట్‌లో ఆతిధ్య బ్యాటర్‌లను ఇబ్బంది పెట్టడానికి అనుభవజ్ఞుడైన హసరంగ పై వేటు పడటం శ్రీలంక జట్టుకు ఇబ్బందిగా మారింది. కాగా ఇటీవల టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వనిందు హసరంగ తమ జట్టు సూచన మేరకు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. అనంతరం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పాల్గొన్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో అంపైర్ వివాదం చోటు చేసుకోవడంతో వేటుకు గురికావాల్సి వచ్చింది.

# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ ర్యాలీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** దాదాపు రెండువారాల్లో 10 గ్రాముల పసిడి ధరలు రూ.2వేల వరకు పెరిగాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 70వేల మార్క్ దిశగా పరిగెడుతోంది. బుధవారం బులియన్ మార్కెట్ తాజా ధరల ప్రకారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.65,795 వద్ద ఆల్ టైమ్ గరిష్టం వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. బంగారం కొత్త శిఖరాలను తాకడం ఇది నాలుగోసారి కావడం విశేషం. బుధవారం ఢిల్లీ, ముంబై, లక్నో, జైపూర్, కోల్‌కతా సహా అన్ని నగరాల్లో బంగారం సరికొత్త ఆల్-టైమ్ గరిష్టమైన రూ.66వేల మార్కుకు సమీపించింది. ఇదే క్రమంలో వెండి ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. కేజీ ధర దాదాపుగా రూ.80 వేల మార్కును అధిగమించడం కొనుగోలుదారులకు నిరాశకు గురిచేస్తోంది. బంగారం ధర పెరుగుదల వెనుక మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని కేడియా కమోడిటీస్ పేర్కొన్నారు. ఆయన అంచనాల ప్రకారం, ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఆర్థిక మాంద్యం గోల్డ్ రేట్ల పెరుగుదలకు అతిపెద్ద కారణంగా ఉంది. దీనికి తోడు పెళ్లిళ్ల సీజన్, షాపింగ్ సమయంలోనూ ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ పసిడి నిల్వలను పెంచుకోవడం డిమాండ్ పెరుగుదలకు తద్వారా రేట్ల పెంపుకు కారణంగా నిలిచినట్లు కేడియా అభిప్రాయ పడ్డారు. ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ ప్రకారం, బుధవారం కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకుంది. ఈ నెలలో బంగారం కొత్త శిఖరాన్ని తాకడం ఇది నాలుగో సారి. దీనికి ముందు మార్చి 11న కొత్త ఆల్‌టైమ్ గరిష్టస్థాయిని నమోదు చేసింది. అయితే అందరిచూపులు ప్రస్తుతం ఫెడ్‌వడ్డీరేట్ల ప్రకటనవైపు ఉన్నందున రేట్లు తగ్గే అవకాశాలు కూడా ఉన్నట్లు నిపుణులు అభిప్రాయం.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల నుంచి బుధవారం కోలుకున్నాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ స్వల్ప లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో ఏకంగా 700 పాయింట్ల మేర పెరిగింది. మరోవైపు వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనున్న క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఫెడ్ నిర్ణయాలు గురువారం మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉదయం 72,036.86 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 71,674.42-72,402.67 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి 89.64 పాయింట్లు లాభపడి 72,101.69 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు పెరిగి 21,839.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.17గా ఉంది. మారుతి సుజుకి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 86.79 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,156 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## తప్పుడు ధ్రువీకరణలున్న 21 లక్షల సిమ్‌కార్డులు రద్దు!

**ముంబై, మార్చి 20:** దేశ వ్యాప్తంగా తప్పుడు ప్రూఫ్‌ల ఆధారంగా సుమారు 21 లక్షల సిమ్ కార్డులు జారీ అయినట్లు తమ విశ్లేషణలో తేలిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తెలిపింది. ఈ మేరకు ఎయిర్‌టెల్, ఎంటిఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్, జియో, వొడాఫోన్ సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. కొన్ని అను మానాస్పద నంబర్ల జాబితాను విడుదల చేసి వాటి పత్రాలను తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు చెబుతోంది. ఒకవేళ అవి బోగస్ ప్రూఫ్‌లని తేలితే సిమ్‌లను రద్దు చేయాలని పేర్కొంది. సంచార్ సాతీ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డివొటికి చెందిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ విభాగం విశ్లేషించింది. వీటిల్లో 21 లక్షల సిమ్‌కార్డులను యాక్టివేట్ చేసుకోవడానికి తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించినట్లు గుర్తించింది. వీటిలో చాలా సిమ్ కార్డులను సైబర్‌నేరాలకు వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఇవి నిరూపితమైతే ఆ సిమ్‌కార్డును రద్దు చేయడంతో పాటు దానిని వినియోగించిన ఫోన్‌ను కూడా పనిచేయకుండా చేస్తామని ఏఐ అండ్ డిఐయూ డైరెక్టర్ జనరల్ ముఖేశ్ మంగళ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది తొమ్మిది సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకొన్నారు. వీరిలో చాలా మంది సర్వీసు ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నాయి. ప్రజలకు తెలియకుండా వారిపేరిట తీసుకొనే సిమ్‌కార్డులను గుర్తించి వాటిని రద్దు చేయించడానికి సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.


మార్చి లో



ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు డివొటి ఇప్పటికే సర్వీసు ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తిచేసే క్రమంలో భారీ సంఖ్యలో సిమ్‌కార్డులు డిస్‌కనెక్ట్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఈ మొత్తం ఆపరేషన్‌లో ఏఐ అండ్ డిఐయూ సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఇప్పటివరకు 1.8 లక్షల మొబైల్ హ్యాండ్‌సెట్లను పనిచేయకుండా చేశామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డిజిపి శంకర్ జివాల్ మాట్లాడుతూ 90శాతం సైబర్ నేరాలకు తప్పుడు సిమ్ కార్డులనే వాడుతున్నట్లు పేర్కొన్నారు.

## భారతీ హెక్సాకామ్ ఐపిఒ

**ముంబై, మార్చి 20:** భారతీ హెక్సాకామ్ కంపెనీ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ యూనిట్. ఐపిఒ ద్వారా నిధులను సేకరించేందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి తాజాగా అనుమతి పొందడంతో పెట్టుబడిదారుల్లో కోలాహలం నెలకొంది. ఐపిఒలో కొత్త ఈక్విటీ షేర్ల ఇష్యూ ఉండదు. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో కొనసాగనుంది. ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ కింద 10 కోట్ల షేర్లను టెలికం కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ విక్రయించనుంది. భారతీ హెక్సాకామ్ జనవరిలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకి ఐపిఒ కోసం పత్రాలను దాఖలు చేసింది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్‌లోని వినియోగదారులకు ఎయిర్‌టెల్ బ్రాండ్ కింద వినియోగదారు మొబైల్ సేవలు, ఫిక్స్‌డ్ లైన్ టెలిఫోన్ అండ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.549.2 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత యేడాదితో పోలిస్తే 67.2 శాతం తక్కువ. ఐపిఒకి ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, యాక్సిస్ కేపిటల్, బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




## అనిల్ అంబానీ రుణాల రీపేమెంట్ ..షేర్ల ర్యాలీ


**ముంబై, మార్చి 20:** అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీసిన అనిల్ అంబానీకి ప్రస్తుతం మంచి రోజులు వస్తున్నాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు తిరిగి పుంజుకున్నాయి. బుధవారం కంపెనీషేర్లు 5శాతం పెరిగి రూ.23.83 స్థాయికి చేరు కున్నాయి. గడచిన 5 రోజుల్లో కంపెనీ షేర్లు ఏకంగా 20శాతానికిపైగా పెరుగుదలను నమోదు చేశాయి. దీనికి కారణం రిలయన్స్ పవర్ గత వారం ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డిబిఎస్ బ్యాంక్‌లకు చెల్లించాల్సిన రుణాన్ని సెటిల్ చేశారు. ఇక కంపెనీ పుస్తకాల ప్రకారం ఇక చెల్లించాల్సింది కేవలం ఐడిబిఐ బ్యాంకు నుంచి తీసుకున్న వర్కింగ్ కేపిటల్ లోన్ మాత్రమేనని, ఈ యేడాది చివరి నాటికి కంపెనీ పూర్తిగా రుణ విముక్తిని పొందాలను కుంటున్నట్లు తెలుస్తోంది. పవర్ షేర్లు గత 4 యేళ్లలో విపరీతమైన పెరుగుదలను చూశాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లు దాదాపు 2000శాతం మేర పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు మార్చి 27, 2020న కేవలం 1.13 రేటు వద్ద ట్రేడయ్యాయి. అనిల్ అంబానీకి చెందిన కంపెనీ షేర్లు బుధవారం రూ.23.83కి చేరుకున్నాయి. గత యేడాది కాలంలో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 130శాతం పెరిగాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట స్థాయి ధర రూ.33.10 వద్ద ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.9.05గా ఉంది. రిలయన్స్ పవర్ మాతృసంస్థ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జెసి పవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన రూ.2,100 కోట్ల బకాయిలను చెల్లించేందుకు సిద్ధమవుతోంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు కూడా బుధవారం 2శాతం పెరిగి రూ.248.10కి చేరాయి. గత 4 యేళ్ల కాలంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు దాదాపు 2,550శాతం పెరిగాయి. మార్చి 27, 2020న కంపెనీ షేర్లు రూ.9.20 వద్ద ఉండగా, బుధ




వారం ఇంట్రాడేలో ఒక్కో షేరు ధర రూ.248.10 కి చేరుకుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు యేడాది గరిష్టస్థాయి 264 రూపాయల వద్ద ఉంది.

## జెఎస్‌డబ్ల్యూ-ఎంజి మోటార్స్ జాయింట్ వెంచర్ షురూ

**ముంబై, మార్చి 20:** జెఎస్‌డబ్ల్యూ గ్రూప్-ఎంజి మోటార్స్ మధ్య ఏర్పడినటువంటి జాయింట్ వెంచర్ 2030 నాటికి భారతదేశంలో 10 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుందని జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ బుధవారం తెలిపారు. ఈ వెంచర్ ప్రీమియం ప్యాసింజర్ వాహన విభాగంలోకి




ప్రవేశించాలని చూస్తుందని కంపెనీలు సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ప్రస్తుతం ఎంజి మోటార్స్ రెండు ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తుంది. అవి కామెంట్ ఈవీ, మరో ఎస్‌యువి మోడల్ జెడ్ఎస్ ఈవీ. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వారసుడు పార్త్ జిందాల్ మాట్లాడుతూ దశాబ్దం చివరి నాటికి కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో 33శాతం దృష్టి పెట్టిందని చెప్పారు. భారత్ చమురు దిగుమతి చేసుకునే దేశం, దీంతో అధిక కరెంట్ ఖాతాలోటు ఉంది. దేశం నిజమైన ఆత్మనిర్భర్‌గా మారడానికి ఎలక్ట్రిక్‌వాహనాలకు మారడం ఉత్తమమైన మార్గం అని అన్నారు. రాబోయే 10సంవత్సరాలలో ప్రభుత్వ మద్దతుతో భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా వృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త ఎలక్ట్రిక్ వాహనాల పాలసీకి ఆమోదం తెలపడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి దిగ్గజ ఎలక్ట్రిక్ వాహనాలు తమ పెట్టుబడులను భారత్‌లో పెట్టడానికి ముందుకు వస్తాయని పేర్కొన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.